VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

8 పేజీలు 13 నయాపైసలు రిజిస్టర్డు నెం 203 A

స్త్రీల అధునాతన అలంకారమునకు వలయు
• కంచి
• ధర్మవరం
• కోయంబత్తూరు, బెనారస్
బెంగుళూరు, పట్టు చీరలకు
అజంతా సిల్క్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ-2

విశాలాంధ్ర

సంపుటి 12 | విజయవాడ • 17 ఫిబ్రవరి 1963 • ఆదివారం | సంచిక 310

నమ్మకమైన
పాతదంపుడుబియ్యం
పాతమరబియ్యంనకు
శ్రీవిజయరైస్ కంపెనీ గవర్నరుపేట విజయవాడ-2

బొంబాయిలో వేయిమంది స్వర్ణకారుల నిరాహారదీక్ష, హర్తాళ్

బంగారు కంట్రోలు నిబంధనలవల్ల తమ వృత్తులు హరించి పోతున్నాయని ఆందోళన

పనివారిని తొలగించవద్దని నగలవ్యాపారస్థులకు విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్రవరి 15

బొంబాయిలో బంగారు నగల తయారీకి కేంద్రమైన జవేరి బజారు నేడు మూసివేయబడ్డది. బంగారు కంట్రోలు చట్టం ఫలితంగా నిరుద్యోగులైన వేయి మంది స్వర్ణకారులు నేడు ఒక రోజు నిరాహారదీక్ష జరిపారు. ఈ హర్తాళ్, నిరాహారదీక్షలు దేశవ్యాపితంగా జరుగుతాయని, స్వర్ణకారుల సంఘాధ్యక్షుడు శ్రీ జమ్నాదాస్ జాడియా ప్రకటించారు.

సాయంత్రం జరిగిన బహిరంగసభలో తమ వద్దనున్న పనివారలను ఉద్యోగాలనుండి తొలగించరాదని నగల వ్యాపారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం ఆమోదించబడ్డది.

బొంబాయి ప్రధాన బంగారునగల బజారైన "జవేరి" బజారు నేడు మూసివేయబడింది. బంగారం కంట్రోలు నిబంధనల వలన కష్టనష్టాలకు గురైన స్వర్ణకారుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చేందుకుగాను, స్వర్ణకారులూ, నగలవర్తకులూ, కిమీనాన్ వీకెంట్లూ, అవ్యాపారానికి సంబంధించిన ఇతరులూ నేడు హర్తాలు చేశారు.

శ్రీమాలీ లని పిలువబడే స్వర్ణకారులు చేయుమంది నేడు, వేయి సంవత్సరాలనుండి ఉన్న తమ వృత్తిపై ప్రభుత్వం పెట్టిన ఆంక్షలకు నిరసనగా ఒకరోజు నిరాహారదీక్షను కొనసాగించారు.

అఖిలభారతశ్రీమాలీసోనీమహామండలి తరఫున, ఈ హర్తాలు, నిరాహారదీక్ష కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. దేశవ్యాపితంగా ఈ హర్తాలు కార్యక్రమం ఏర్పాటుచేయబడిందనీ, ఈ స్వర్ణకారులు సుమారు 20 వేల మంది, తమ కుటుంబ సభ్యులతో సహా ఈ నిరాహారదీక్షను కొనసాగిస్తారని ఆశిస్తున్నట్లు ఈ మండలి అధ్యక్షులు జమ్నాదాస్ జాడియా చెప్పారు.

నిరుద్యోగులైన స్వర్ణకారులకు పాక్షికంగా, నగల వర్తకులూ, కిమీనను ఏకెంటూ హర్తాలు చేశారు.

14 కన్నెకన్నా మించిన కన్నె నగల అమ్మకంపై నిషేధం అమల్లోకి వచ్చిన ఫిబ్రవరి 9 నుండి జవేరీ (జవ్వారి) బజారులో వర్తకం ఇంచుమించు స్తంభించిపోయింది. అధికారయుతంగా నిర్ణయించిన 14 కన్నె బంగారపు నగల తయారీని వర్తకులు కొనసాగించక పోవడంవలన, పెద్దబగల వర్తకుల దుకాణాల్లో 14 కన్నె నగలులేవు.

బంగారం కంట్రోలు నిబంధనలు అమల్లోకి వచ్చినప్పటికండి, నగల వర్తకులు 14 కన్నె నగలను చేయించకపోవడం కారణంగా, స్వర్ణకారులు నిరుద్యోగులయ్యారని "పోనిమండలి" ప్రతినిధులు చెప్పారు. స్వర్ణకారులు తమకు కామగా ఈ 14 కన్నె నగలను చేయడానికి మార్కెట్టులో బంగారం లభించడంలేదు. బంగారం నిల్వలు లేవందువలన, లైసెన్సుపొందిన బంగారం వర్తకులకు సైతం పెద్ద వర్తకులవద్ద బంగారం లభించడంలేదు.

స్వర్ణకారులు సాయంత్రం బహిరంగ సభ జరిపారు. నిరుద్యోగులైన స్వర్ణకారులకు తలసరి వేయిరూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఈ బహిరంగసభ ఒక తీర్మానం చేసింది. పనివారల క్రమలవల కొరకు గడించిన నగల వ్యాపారులు, తమ పనివారలను ఉద్యోగాలనుండి మానివేయవలదని ఈ సభ విజ్ఞప్తి చేసింది. ఒక వెలగా ఇదివరకే తయారైవున్న బంగారం నగలను అమ్ముకుని వర్తకులు పెద్ద పెద్ద లాభాలు గడించారనీ, స్వర్ణకారులకు సహాయపడడానికి కాబుముంబుకు రావలసినదనీ ఈ సభ విజ్ఞప్తి చేసింది.

నగల ఎగుమతులపై ఒక విధానం

కంట్రోలు బోర్డు రూపొందించినట్లు వెల్లడి

బొంబాయి, ఫిబ్రవరి 15

నగల ఎగుమతులూ, వివిధ పారిశ్రామిక ప్రయోజనాలకు బంగారాన్ని ఉపయోగించటం, బంగారు కంట్రోలు నిబంధనల స్పష్టీకరణ - వీటిని గురించి బంగారం కంట్రోలుబోర్డు నిన్న ఢిల్లీలో ఒక అధికార విధానాన్ని అంతిమంగా రూపొందించినట్లు అధికారయుతంగా నేడిక్కడ తెలియవచ్చింది.

పూర్తిగా తయారుకాని నగలను ఏం చేయాలన్నది ముఖ్య సమస్య. కంట్రోలు నిబంధనలు అమల్లోకివచ్చిన జనవరి 8 వ తేదీనాటికి, తయారీలో వున్న నగలను పూర్తిగా తయారుచేయడానికి అనుమతించవలసిందిగా స్వర్ణకారులూ, వర్తకులూ ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నారు. అయినప్పటికీ, ఈ సమస్యపై కంట్రోలుబోర్డు ఇంకనూ ఎట్టి నిర్ణయం చేయలేదు. కాకట్టు వర్తకులద్దనీ, వడ్డీ వ్యాపారులద్దనూ ఉన్న బంగారం గురించి బోర్డు ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

స్వర్ణకారుల నిరుద్యోగ సమస్యపై వివరమైన చర్చలు జరిగినట్లు విశ్వసింపబడ్డాయి. ఈ చర్చల దృష్ట్యా, స్వర్ణకారులకు సహాయం కోసం అనేక చర్యలు

(మిగతా 3 వ పేజీలో)

సహకార ఉద్యమానికి సహాయనిరాకరణ

స్వార్థపరవర్గాలు, ఉద్యోగులు సహకార ఉద్యమానికి అడ్డుతగులుతున్నారని కేంద్ర కుంతి యస్, కె. డే. ఇటీవల అన్నారు (నేషనల్ హెరాల్డ్ సౌజన్యంతో)

"ఆకాశగొడుగు" పథకం చర్చేరాలేదు

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

చైనా వారు మన దేశంపై విమానదాడి చేసేపక్షంలో భారతీయ నగరాలకు వైమానిక రక్షణ కల్పించడానికి సంసిద్ధతను వెల్లడించుతూ ఏ ఒక్క విదేశమూ ముందుకు రాలేదని నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశానికి ప్రధాని నెహ్రూ తెలియజేసినట్లు తెలుస్తోంది.

భారత జేగానికి అమెరికా, కామన్ వెల్త్ దేశాల సంయుక్త ప్రతినిధివర్గం పంపిన ఇర్చలు జరిపిన సందర్భంలో ఈ సమస్య ఎప్పుడూ కలెత్తబడినదా అప్పుడు కెనడాది.

కాని యిప్పుడు రక్షణ అవసరాల దృష్ట్యా, ముఖ్యంగా హిమాలయ సరిహద్దులను రక్షించుకోవలసిన దృష్ట్యా భారత ప్రభుత్వం యింకా మనకు హెచ్చుగా హెలికాప్టర్లు అవసరమని తేలిన్నదానికి వచ్చింది. అందువలన సోవియట్ సహాయంతో కొండో హెలికాప్టర్ ఫ్యాక్టరీని స్థాపించడానికి ఇప్పుడు భారత ప్రభుత్వం నిర్ణయించింది. (పి. టి)

మీ వ్యక్తిగత క్రమశిక్షణ కార్యనిరతి కృతనిశ్చయం దేశరక్షణకు అవసరం

ఆంధ్రలో భూమి సెస్సు తగ్గింపు

రూపాయికి 31 న పైసలకు మారు 18 న పైసలచొప్పునవిధించాలనినిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 16

ఆంధ్రలో భూమిసెస్సును 31 న. పైసలనుండి 18 నయాపైసలకు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఇంతవరకు భూమి సెస్సు ప్రతి రూపాయికి 31 న. పైసల చొప్పున సెస్సు వసూలు చేస్తున్నారు.

ప్రభుత్వ ప్రతినిధులు శాసన సభ సమావేశంలో ఇచ్చిన వాగ్దానంప్రకారం సెస్సును తగ్గించటానికి ప్రభుత్వం కలసెట్టింది. ఈ ఉత్తర్వులు 62 జూలై నుండి అమలులోనికి రావాలని ప్రభుత్వం నిర్ణయించింది.

జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, పంచాయతీల మధ్య రు 6: 7 నిష్పత్తిలో భూమి సెస్సు విభజింపబడుతుంది.

జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులపట్టుకింద ఉన్న ప్రస్తుత నిబంధనప్రకారం జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, పంచాయతీల మధ్య భూమి శిస్తు 6:3:1 నిష్పత్తిలో సెస్సు

(మిగతా 3 వ పేజీలో)

కీ.శే జీవానందం శిలావిగ్రహం

మదురై మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయం

మదురై, ఫిబ్రవరి 16

ఇటీవలనే మరణించిన తమిళనాడ్ ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తమిళ కమ్యూనిస్టు దినపత్రిక 'జనశక్తి' సంపాదకుడూ అయిన శ్రీ వి జీవానందానికి తమిళనాడులోని 2 వ పెద్ద పట్టణమైన మదురైలో శిలావిగ్రహాన్ని నెలకొల్పాలని మదురై మున్సిపాలిటీ నిర్ణయించింది.

రష్యా సాయంతో హెలికాప్టర్ ఫ్యాక్టరీ

నిర్మాణానికి భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

భారతప్రభుత్వం ఇంతకుముందు తాను తీసుకొన్న వైఖరిని మార్చుకొని మనదేశంలో హెలికాప్టర్ ఫ్యాక్టరీని నెలకొల్పడానికి సోవియట్ యూనియన్ చేస్తానన్న సహాయాన్ని అంగీకరించడానికి నిర్ణయించింది.

రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన నిపుణుల ప్రతినిధివర్గం ఒకటి త్వరలో మాస్కోకు బయలుదేరి పోతున్నదని తెలుస్తోంది. భారతదేశంలో హెలికాప్టర్లను తయారుచేయడానికి అవసరమైన తుది సంప్రతింపులు సోవియట్ సంస్థ అయిన "ఏవియాఎక్స్పోర్ట్" తో ప్రతినిధివర్గం జరుపుతుంది.

హెలికాప్టర్ల ఫ్యాక్టరీ నిర్మాణానికి సహాయం చేస్తానని రైష్ట్రపతి దుర్గాప్రసాద్ మండే భారతదేశానికి రష్యా ప్రతిపాదించింది. ఆ సమయంలో భారత ప్రభుత్వం అంతగా ఉత్సాహాన్ని కనపరచలేదు. అంతకు ముందే ఒక ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రణాళికా సహాయాన్ని అంగీకరించి వుంది. రెండు ఫ్యాక్టరీలు తయారు చేయగలిగినన్ని హెలికాప్టర్లు మన కు అవసరమూ కి సందేహంతో ప్రభుత్వం అప్పుడు వెనకాడింది.

కాని యిప్పుడు రక్షణ అవసరాల దృష్ట్యా, ముఖ్యంగా హిమాలయ సరిహద్దులను రక్షించుకోవలసిన దృష్ట్యా భారత ప్రభుత్వం యింకా మనకు హెచ్చుగా హెలికాప్టర్లు అవసరమని తేలిన్నదానికి వచ్చింది. అందువలన సోవియట్ సహాయంతో కొండో హెలికాప్టర్ ఫ్యాక్టరీని స్థాపించడానికి ఇప్పుడు భారత ప్రభుత్వం నిర్ణయించింది. (పి. టి)

కమ్యూనిస్టు నాయకుల్ని విడుదలచేయండి:

ముఖ్యమంత్రికి గుంటూరు జిల్లా కమ్యూనిస్టునాయకుల విజ్ఞప్తి

చీరాల, ఫిబ్రవరి 15

త్వరలో పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాలు జరుగనున్న దృష్ట్యాను, భారతదేశంలో ఏర్పడిన ప్రశాంత వాతావరణం దృష్ట్యాను, నిర్బంధింపబడిన కమ్యూనిస్టు నాయకుల వందరిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ గుంటూరుజిల్లా కమ్యూనిస్టు నాయకులు చీరాలలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి కొత విజ్ఞప్తి పత్రం అందజేశారు.

ఈ విజ్ఞప్తిపత్రంపై జిల్లా కమ్యూనిస్టు సమితి తాత్కాలిక కార్యదర్శి శ్రీ పెడవల్లి శ్రీరాములు, పార్లమెంటు సభ్యులు శ్రీ మూడాల వారాయణస్వామి, శాసన సభ్యులు శ్రీ సరపాటి శెట్టి వెంకటస్వామి, సంతనూతలపాడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, గుంటూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ దోని మోషే, పర్చూరు బ్లాకు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మూసం రామారావు, కీటవాలెం బ్లాకు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. కనకయ్య, చీరాల మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ లూథర్, శ్రీ కేతోటి నాగయ్యగార్లు సంతకాలు చేశారు.

చీరాలలో ఏర్పాటయిన మూడవ సహకార నూలు మిల్లుకు ప్రారంభోత్సవం జరుపుటకుగాను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మొన్న చీరాలకు విచ్చేశారు.

విజ్ఞప్తిలో యిలా వుంది:

"భారత చైనా సరిహద్దు వివాదంపై కొలంబో ప్రతిపాదనలను ఆధారం చేసు

(మిగతా 4 వ పేజీలో)



మన రాజకీయాలు:

స్వార్థప్రయోజనాల సాధనకు అత్యవసరస్థితి దుర్వినియోగం

భారీ విద్యుత్పరిశ్రమల ఫ్యాక్టరీ కర్మాగారం ఒక తోటకు వస్తున్నట్టే ఎంత బాగుండు. కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హైదరాబాద్‌లో చేసిన ప్రసంగాల ద్వారా, ప్రతినిధిబర్గాలకు, పాత్రికేయులకు తెలియజేసిన సమాచారంద్వారా ఈ అభిప్రాయం ఏర్పడుతున్నది.

...ఈ ఫ్యాక్టరీలోని ఫోర్జింగ్ డివిజన్‌ను మరికొన్నిటిని ఇతరప్రాంతాలకుతరలించే యోచన లేదు. 60 మెగావాట్ల టర్బయిన్లనుండి, 100 మెగావాట్ల టర్బయిన్లకుత్పత్తిరకూ ఏర్పాట్లు చేయగలమని జెక్ నిపుణులు ఇచ్చిన హామీని కేంద్రప్రభుత్వం ఆమోదించింది. జెక్ నిపుణులకు తోలగింది కాంట్రాక్టును బ్రిటిష్ నిపుణుల కివ్వనున్నారన్న వార్తకూడా నిజం కాదు....

శ్రీ సుబ్రహ్మణ్యం ఈ విషయాలన్నీ తెలియచేశాడు. మంచిదే కాని ఒక ప్రశ్న, చాలా ముఖ్యమైన ప్రశ్న అడగక తప్పదు.

ప్రధానమంత్రి నెహ్రూ ఆంధ్ర ముఖ్యమంత్రి సంజీవరెడ్డికి లేఖ వ్రాస్తూ, ఫ్యాక్టరీ తరలింపు యోచనలేదు అని చెప్పవలసిపోతును రాష్ట్రంలోఅంతా నిశ్చయించారు. అధికార ప్రకటనగానే దానిని స్వీకరించాయి.

ఇది జరిగిన రెండు రోజులకే కేంద్ర మంత్రి సుబ్రహ్మణ్యం హైదరాబాద్ చేయకున్నారు.

తిరిగి ఈ ఫ్యాక్టరీ విషయంలో ఏదో కుతంత్రం జరుగుతున్నదనే వార్తలు వెలువడ్డాయి. జెక్ నిపుణులను తొలగించి, బ్రిటిష్ నిపుణులకు కాంట్రాక్టు ఇస్తారనీ, కడిందిన రూపంలో మాత్రమే ఈ ఫ్యాక్టరీ మనకు దక్కుతుందనీ అనుమానాలు వ్యక్తమైనాయి.

ఈ అనుమానాలు నిరాధారాలనీ, 'ముఖ్యమంత్రికి సమ్మతం కలిగినా పాత్రికేయులకు మాత్రం ఈ విషయంలో సమ్మతం కలగటంలేదు', శ్రీ సుబ్రహ్మణ్యం ఢిల్లీలో క్లిగా అనవద్యుగాక.

ఇది అంత తేలికగా తోసివేయవలసిన అంశం కాదు.

ప్రధానమంత్రి వద్దనుండి ఒక మాట వెలువడ్డ తర్వాత ఇక దానికి తిరుగుండదని ప్రజల అనుకోవటం సహజం కాని అ తర్వాత కూడా, మంత్రులు, నిపుణులు, పరిశీలకులు ఏదోరూపంలో ఆ నిర్ణయాన్ని తిరగదోడటానికి, మళ్ళించటానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారనటానికి కిది నిదర్శనం. అనుక్షణమూ ఆంధ్ర ప్రజలు, ప్రభుత్వం జాగరూకతతో ఉండబట్టే, ఇప్పుడు శ్రీ సుబ్రహ్మణ్యం ఈ ప్రకటన చేయవలసి వచ్చిందికప్పు మరొకటి కాదు.

అసమానాలు నిరాధారాలనటం కంటే, అసమానాలు నిజాలు కాకుండా ప్రజల జాగరూకత, కాపాడిందనటమే సరియైనది.

ఇంత జరిగిన తర్వాత ఇక రాయలసీమ వ్యవహారంలో ఏ విధమైన అవాంతరం రాదని ఆశించుదామా వద్దా జాగ్రత్త అవసరం. ప్రస్తుతం జోస్లావేకియా వెళ్ళిన భారత ప్రతినిధిబర్గం తిరిగి వచ్చిన తర్వాతనే జెక్ నిపుణులతో అధికార పూర్వక ఒప్పందం జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం అంటున్నారు. ప్రొటెస్టు స్థలంవద్ద పనిమాత్రం మరుగుగానే సాగుతున్నదని తెలుస్తున్నది.

ఈ ప్రొటెస్టు పూర్తయి, ఫలితాలు లభించేవరకూ - ఆతర్వాతకూడా ఆంధ్ర ప్రజలు అనుక్షణమూ ఈ వ్యవహారం ఒకకంట కనిపెడుతూనే ఉండాలను.

నిరంతర జాగరూకత, స్వాతంత్ర్యానికి ప్రజలు చెల్లించవలసిన మూల్యం అని ఒక సామెత ఉంది. ఇది ఆంధ్ర ప్రజలపట్ల అక్షరసః నిజం.

మద్రాసుకు మంచినీరు

కృష్ణా, గోదావరి నదీజలాల వివాదం ఆంధ్రులకు అత్యంత బాధాకరంగా తయారైన సమస్య. కేంద్ర మంత్రులు హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, అలగేశన్‌లు మద్రాసు మంత్రులతో ఈ చర్చలు జరిపారు.

ఆదివారంనాడు వెలువడినవార్తలు మరింత ఆందోళనకరంగా ఉన్నవి.

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల భవిష్యత్తేమిటి అని విశేషము లడిగిన నూటి ప్రశ్నకు కేంద్ర మంత్రులు హైదరాబాద్‌లో మౌనం పాటించారు. ఆ మౌనమే అనేక అనుమానాలకు తోడ తీస్తున్నది.

మద్రాసు మంత్రులతో జరిగిన చర్చల వివరాలు, కేంద్రమంత్రులు, మద్రాసుకు మంచినీటి సప్లయికోసం కృష్ణానదీ జలాలను తరలించాలనే నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

"మంచినీటి అవసరాలకు అన్నిటికంటె ప్రాధాన్యం ఇవ్వాలని అంగీకరించడమైంది" అని కేంద్రమంత్రి అలగేశన్ పత్రికలవారితో అన్నారు.

మద్రాసుకు మంచినీరు అనే సమస్య వైకి కనిపించేటంత తేలికైనది కాదు.

రోజుకు 15 వేల్లు ఏండ్లలో మద్రాసు జనాభా 50 లక్షలౌతుందని, వారికి రోజుకు 250 మిలియన్ గాలన్ల మంచినీరు కావాలని అంచనా. ఇదికాక సాగరంనుంచి పక్కల గల పరిశ్రమలకు, తదితర అవసరాలకూ కలిపి, రోజుకు 270 మిలియన్ గాలన్లు అవసరమట.

అయితే వారు అంతటితో ఆగటం లేదు. మంచిరోటికెనప్పటికీ, కృష్ణానది నుండి మద్రాసువరకు కాలవ తవ్వాలి గనుక, ఆ తవ్వకాన్ని మద్రాసులోని చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాటుజిల్లాలలో వ్యవసాయానికి కూడా ఉపయోగపడే విధంగా చేస్తే ఖర్చులు తగ్గుతాయని మరొక అడుగు పాగుకున్నారు. ఆ కాలవను కూడా సాగాన్నువసాగర్ నుండికాక, శ్రీశైలంనుండి తవ్వితే దారిలో రాయలసీమ అవసరాలుకూడా తీర్చుకుంటూ ఆ నీరు మద్రాసుకు ప్రవహిస్తుందని సలహా ఇస్తున్నారు. యీ కాలవ ఖర్చును మద్రాసు, ఆంధ్ర ప్రభుత్వాలు సమానంగా పంచుకోవచ్చునని ఒక ఉపాయం కూడా చెబుతున్నారు.

నూటి మొనంత పందిస్తే, దబ్బనమైనట్లు అనే మాట కు మద్రాసు మంత్రుల వైఖరి తారాస్థాయిగా ఉంది.

నదీ జలాల పంపకంపై మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఒకవైపున పేచీలు పెడుతూనే ఉన్నాయి. ఏదీ ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టుకు తా మంగీకరించబోమని మైసూరు మంత్రులు పదే పదే ప్రకటనలు చేస్తున్నారు. 1951 ఒప్పందం ప్రకారం ఆంధ్రకు రావలసిన వాటా చాలా హెచ్చుగా ఉన్నదని అందులో బాదాత్మ పగం మాత్రమే వ్యాయంగా ఆంధ్రకు లభిస్తుందని అడ్డంకులు కల్పిస్తున్నారు.

నదీ ప్రవాహం మొదట్లో మైసూరు అడ్డుకొనగా, ప్రవాహం చివరనుండి 'మాకు మంచినీళ్ళు ముందివ్వండి' అని మద్రాసు మంత్రులు అంటున్నారు. తల ఒకటి, తోక ఒకటి తీసుకుంటే, ఇక ఆంధ్రకు మిగిలేది మొండెం మాత్రమే గదా!

ఉభయులూ కలిసి ఆంధ్ర ప్రజలకు తీరని అన్యాయం తలపెడుతున్నారు.

గుల్జారీలాల్ నందా నియమించడంతో పాటు మద్రాసు రాష్ట్రాన్ని కూడా ఈ వివాదంలో భాగస్వాములుగా కేంద్రం చేర్చుకోవడం వల్లనే ఈ అనర్థమంతా ఏర్పడ్డది.

మద్రాసు పొరుగుకు మంచినీరు, పట్టణ ఎకరూ అనుకు. ఆంధ్రుల ప్రయోజనాలు పెరబేరిన పిమ్మట నదీ జలాలలో అడవంగా నీరు మిగిలితే వాటిని మద్రాసుకుతరలించడానికిఅభ్యంతరమూ ఉండవక్కర లేదు.

కాని మైసూరు, మహా రాష్ట్రాలు ఒకవైపున, ఆంధ్ర ప్రాజెక్టులకు విఘాతం తలపెడుతుండగా పరిగ్గా అదేసమయంలో 'మాకు మంచినీళ్ళు, మా పొలాలకు నీరూ'-అనే వివాదాన్ని మద్రాసు లేవదీయటమే అభ్యంతరకరం. "ఇప్పటికే వ్యవసాయానికి నిరు అనేమాటనువదలి, మంచి టిలో మీరు పరిపుష్టులోనుని కేంద్ర మంత్రులు మద్రాసుకు సలహా ఇచినట్లు తెలుస్తున్నది. గోదావరీ జలాలను కృష్ణలోకి మళ్ళించే పథకం అమలు జరిగినకాడు, చెంగల్పట్టు, ఆర్కాటుజిల్లాల వ్యవసాయం విషయం ఆలోచించవద్దువని హామీ ఇచ్చారట.

శ్రీశైలం, పోచంపాడు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తి స్వరూపం పూర్తి అయితేగాని ఇతర విషయాలను ఆలోచించే లేదని ఆంధ్ర ప్రజలు నిష్ఠం చేయవలసి ఉంటుంది. అటు మైసూరు, ఇటు మద్రాసు రెండూ కలిసి, మధ్య మనకుమన్నా దుష్టిప్రయత్నాన్ని తీవ్రంగా నిరోధించటం అవసరం.

ఐదేనా కేంద్రం చేయవలసిన పని?

అసలిదంతా చూస్తుంటే, అత్యవసర పరిస్థితిలో అన్నివివాదాలు సద్దుకోవాలని హితబోధలుచేసే కేంద్రప్రభుత్వం ఈవివాదాన్ని సద్దుకు ఎందుకు లేపనిందని ప్రశ్నించక తప్పదు.

అత్యవసర పరిస్థితి ఏర్పడిన మరుక్షణమే నదీజలాల వివాదం ఆంధ్రులకు అత్యంత బాధాకరంగా తయారైన మరొక సమస్య. కేంద్ర మంత్రులు హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, అలగేశన్‌లు మద్రాసు మంత్రులతో ఈ చర్చలు జరిపారు.

ఆదివారంనాడు వెలువడినవార్తలు మరింత ఆందోళనకరంగా ఉన్నవి.

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల భవిష్యత్తేమిటి అని విశేషము లడిగిన నూటి ప్రశ్నకు కేంద్ర మంత్రులు హైదరాబాద్‌లో మౌనం పాటించారు. ఆ మౌనమే అనేక అనుమానాలకు తోడ తీస్తున్నది.

మద్రాసు మంత్రులతో జరిగిన చర్చల వివరాలు, కేంద్రమంత్రులు, మద్రాసుకు మంచినీటి సప్లయికోసం కృష్ణానదీ జలాలను తరలించాలనే నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

"మంచినీటి అవసరాలకు అన్నిటికంటె ప్రాధాన్యం ఇవ్వాలని అంగీకరించడమైంది" అని కేంద్రమంత్రి అలగేశన్ పత్రికలవారితో అన్నారు.

మద్రాసుకు మంచినీరు అనే సమస్య వైకి కనిపించేటంత తేలికైనది కాదు.

రోజుకు 15 వేల్లు ఏండ్లలో మద్రాసు జనాభా 50 లక్షలౌతుందని, వారికి రోజుకు 250 మిలియన్ గాలన్ల మంచినీరు కావాలని అంచనా. ఇదికాక సాగరంనుంచి పక్కల గల పరిశ్రమలకు, తదితర అవసరాలకూ కలిపి, రోజుకు 270 మిలియన్ గాలన్లు అవసరమట.

అయితే వారు అంతటితో ఆగటం లేదు. మంచిరోటికెనప్పటికీ, కృష్ణానది నుండి మద్రాసువరకు కాలవ తవ్వాలి గనుక, ఆ తవ్వకాన్ని మద్రాసులోని చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాటుజిల్లాలలో వ్యవసాయానికి కూడా ఉపయోగపడే విధంగా చేస్తే ఖర్చులు తగ్గుతాయని మరొక అడుగు పాగుకున్నారు. ఆ కాలవను కూడా సాగాన్నువసాగర్ నుండికాక, శ్రీశైలంనుండి తవ్వితే దారిలో రాయలసీమ అవసరాలుకూడా తీర్చుకుంటూ ఆ నీరు మద్రాసుకు ప్రవహిస్తుందని సలహా ఇస్తున్నారు. యీ కాలవ ఖర్చును మద్రాసు, ఆంధ్ర ప్రభుత్వాలు సమానంగా పంచుకోవచ్చునని ఒక ఉపాయం కూడా చెబుతున్నారు.

నూటి మొనంత పందిస్తే, దబ్బనమైనట్లు అనే మాట కు మద్రాసు మంత్రుల వైఖరి తారాస్థాయిగా ఉంది.

నదీ జలాల పంపకంపై మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఒకవైపున పేచీలు పెడుతూనే ఉన్నాయి. ఏదీ ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టుకు తా మంగీకరించబోమని మైసూరు మంత్రులు పదే పదే ప్రకటనలు చేస్తున్నారు. 1951 ఒప్పందం ప్రకారం ఆంధ్రకు రావలసిన వాటా చాలా హెచ్చుగా ఉన్నదని అందులో బాదాత్మ పగం మాత్రమే వ్యాయంగా ఆంధ్రకు లభిస్తుందని అడ్డంకులు కల్పిస్తున్నారు.

ప్రజలలో దేశభక్తిని, దేశరక్షణదీక్షను కలిగించవలసిన, అయిన్నతమ, వ్యతిరేకతనుకొని తెచ్చుకుంటున్నారు. అత్యవసర పరిస్థితిపట్ల, పరిహస్తుల రక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న దర్యపట్ల ప్రజలలో వైముఖ్యం కలిగించటానికి ఇంతకంటె 'మంచి'మార్గంలేదు కాబోలు. కనుక దేశప్రయోజనాలకు తగినట్లు వివాదాన్ని ఎంతో హేతుబద్ధమైనదని నిర్మయించి ఆ విధంగా పరిష్కారం చేయవలసిన సందర్భాలు లేవని కాదు. ఉన్నాయి.

ఒకలక్ష రూపాయలు చెల్లించి, 'ఇక నాకు కక్షిలేదు' అని కపట నాటకమాడుతున్న సైజాంపై ఎందుకు నిర్బంధ ప్రయోగించరాదు?

స్వర్ణ కాయలకద్దా, ప్రజనీకంవద్దా గల రద్దిపాటి బంగారాన్ని, కంట్రోలు దట్టం పేరుతో రాబట్టటానికి ప్రయత్నిస్తున్న అధికారులు, సైజాంవద్ద మూలుగుతున్న అపారమైన సంపద్ర ఎందుకు మ్మ్రుగోసినా మ్మ్రుగోయరు?

గత మూడు నెలలుగా ఆంధ్రలో రైతాంగ పరిస్థితి చాలా ఒడుదుడుకులకు లోనైంది.

పశ్చిమబంగాలలో అత్యవసర పరిస్థితి దివిపడ్డ, దేశమంతా నైజా దురాగ్రహమను ఒక్కుమ్మడిగా ప్రతిఘటించటానికి ఉత్తేజితమైంది.

డిసెంబరులో ఆంధ్రలో పంటలు విపరీతంగా నష్టపడ్డాయి. ఎకరానికి 20 బస్తాలు పండే పొలాల్లో పదిబస్తాలు, కొన్ని సందర్భాలలో కేవలం అయిదు బస్తాలు మాత్రమే పండిన ఉదంతాలున్నాయి.

రైతాంగానికిచ్చే రుణాలపై ప్రభుత్వం ఆంక్షలు విధించటంతో, ధాన్యం అమ్ముకుందామన్న ముందుకు రాక కొనుగోలు నిలిచిపోయింది. బంగారు కంట్రోలు చట్టం ఫలితంగా అంతరకూ నగలను తాకట్టుపెట్టి అప్పులు తెచ్చుకొనే రైతాంగానికి ఆ వీలూ లేకుండా పోయింది.

బంగారం కంట్రోలు చట్టాన్ని ప్రభుత్వం ఆమలు జరుపుతున్న తీరు ఫలితంగా వేల సంఖ్యలో స్వర్ణకారులు నిరుద్యోగులవుతున్నారు. ఆత్మీయబాధ సహించలేక స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ఉదంతాలు వింటున్నాము.

మొత్తం దేశ స్వాతంత్ర్యమే ప్రమాదానికి గురైనప్పుడు ఇలాంటి ఇబ్బందులు తప్పవు అని మంత్రులు అనవచ్చు. అంటున్నారు కూడా!

కాని ప్రజలు అడిగే ప్రశ్న ఒకటి ఉంది.

అత్యవసర పరిస్థితి ఫలితంగా ఆర్థిక భారం ప్రజలపై పడకుండా జాగ్రత్త వహించవలసిన భాధ్యత ప్రభుత్వంపై లేదా అనేదే ప్రశ్న.

ఆప్రశ్నకు ఏసమాధానమూ రావటం లేదు. సమాధానం రాకపోగా తన సంవత్సరం, కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ ప్రజలపై పెట్టబడే బడ్జెట్‌లలో, పన్నుల భారం మరింతగా పెంచే యోచన లున్నట్లు వార్తలు వింటున్నాం.

ఆదాయం పన్నుకు, లాభాలపన్నుకు ప్రభుత్వం పెంచదచ్చునని, దాంతో పాటు, రైలుటిక్కెట్ల ఛార్జీలను కూడా పెంచదచ్చునని వింటున్నాం.

ధనికవర్గాలపై పన్నులు విధించవలసిందే. నిజానికి ఆ పన్నులను ఇంకా పెంచాలికూడా. ఏమంటే, ధనికవర్గాలు ఆర్జిస్తున్న లాభాలకు, ప్రభుత్వానికి కానుకు చెల్లిస్తున్న పన్నులకూ ఏ సంబంధమూ లేదు.

దాంతోపాటు సమానత్వం చేయటంతో, ప్రజలపై కూడా భారం పెంచేవిధంగా ప్రభుత్వం పన్నులు విధించడం మాత్రం సరికాదు.

పరిహస్తుల లో పోరాటం ఏకీభవగక, ఉద్రిక్త తిమాత్రం కొనసాగుతున్న కొద్దీ సహజంగానే, రాజకీయ పరమైనలంటి ఆర్థిక పరమైనలు ఎక్కువ ప్రాధాన్యం వహిస్తాయి ఈ పరిస్థితులను అరికట్టడం చేయటంద్వారానో, లేక బుగ్గకటికే పద్ధతులలో ప్రజలపైభారం పెంచుతూపోవటం ద్వారానో, ప్రభుత్వం, ప్రజలచే అత్యవసర పరిస్థితి తీవ్రతను గుర్తింపచేయలేదు.

కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఇటీవల ప్రకటించినట్లు, ప్రణాళికను, ప్రజలకు క్షేమకరమైనవిధంగా మరింత తీవ్రంగా అమలు జరుపుట ద్వారానే, ప్రజల ఇబ్బందులపట్ల సానుభూతి పూర్వక దృక్పథిని ప్రదర్శించుట ద్వారానే, అత్యవసరపరిస్థితిపట్ల నిజమైన గుర్తింపును ప్రభుత్వం కలిగించగలదు

కొలంబో సూచనలపట్ల చైనా అనిశ్చితవైఖరి

మనదేశంపైదాడిచేసి, ఈఅత్యవసర పరిస్థితి కలుగటానికి కారణమైన చైనా ప్రభుత్వం కొలంబో వైఖరిలో వాంఛనీయమైన మార్పు తీసుకొనటానికి రాకపోవటం విచారకరం

కొలంబో రాజ్యాలు మూడింటి ప్రతిపాదనలను విపరీతాలతో మరో భారత ప్రభుత్వం పూర్తిగా ఆమోదించింది.

చైనా ప్రభుత్వంమాత్రం అలాగాక, మితవాదులు పలు వ్యక్తంచేస్తున్నది ఈ ధోరణి విస్మయం కలిగించింది. కొలంబో ప్రతిపాదనలకు పూర్తిగా ఆమోదించలేనప్పటికీ, తటస్థ రాజ్యాల కానుకుని చైనాకు విజ్ఞప్తులు చేస్తున్నారు

ఆ కృషిలోనే, కొలంబో డియా అధినేత నేహ్రూకాన్ ప్రస్తుతం చైనా వాయుకులతో దర్పలు జరుపుతున్నారు.

చైనా అధ్యక్షుడు, లీషావ్ చీ, ప్రధానమంత్రి చౌ ఎన్ లైలు కొలంబో రాజ్యాలకృషినిప్రశంసిస్తూఇటీవల ప్రకటనలు చేశాయి. కొలంబో రాజ్యాల వారు తమ కృషిని కొనసాగిస్తూనే ఉండాలనే వాంఛను కూడా వ్యక్తం చేశారు.

కాని, కొలంబో రాజ్యాలవారు కోరుకున్నట్లు వారి ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదిస్తున్నట్లు మాత్రం చీనా ప్రకటించలేదు

చైనా వాయుకు లిట్టి గందరగోళం కలిగించే వైఖరిని ప్రదర్శించటంద్వారా భారత చైనా సరిహద్దు వివాదం రాజుకునే ఉంటుంది ఉద్రిక్తత కొనసాగుతునే ఉంటుంది మన దేశంలో అభివృద్ధి నిరోధక శక్తులు బలపడేందుకు బలాకలుగుతూనే ఉంటుంది తనపట్ల సద్భావం కలవారిని సైతం విస్మయించి, వారి ఓర్పును పరీక్షకు పెట్టటం వలన చైనాకు మాత్రం ఒగేదేముంది?

జాతీయ సమితి తీర్మానం

కనుకనే భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి ఇటీవల సమావేశై కొలంబో ప్రతిపాదనలను చైనా మొత్తంగా అంగీకరించదలచలేదనీ, అంటూనే ఎట్టి జాప్యమూ కూడదని తెలియజేసింది అతీ కాలంలోఇలాఉంటే:

"కొలంబో ప్రతిపాదనలపట్ల 'శ్రీలంక సుముఖతను' 'సాధారణ అంగీకారాన్ని' బహిరంగంగానే వ్యక్తంచేసిన చైనా ప్రభుత్వం, ఇప్పుడు కొన్ని మినహాయింపులు ఎందుకు వ్యక్తంచేస్తున్నదో బోధపడకుండా ఉంది. ఈ వైఖరి సహజంగానే ఆందోళనను, ఆశాభంగాన్ని కలిగిస్తున్నది ఈ వైఖరి వలన శాంతియుత చర్చలు వాయువా పడుతున్నాయి వివాదం సత్వరమే పరిష్కారం కాకుండా అవుతున్నది భారత చైనాలమధ్య వెంటనే చర్చలు ప్రారంభం కావటమే కాక, ఆ చర్చలు దీర్ఘంగా కొనసాగి సత్వర పరిష్కారం కనుగొనటం అవసరం. భారతదేశ గౌరవానికి, బాండుంగ్ సర్వ దృక్పథానికి అనుగుణంగా ఈ పరిష్కారం ఉండాలి"

జాతీయసమితి ఆమోదించిన తీర్మానం, గౌరవప్రదమైన రాజీపట్ల భారతదేశంలోని అభ్యుదయ శక్తుల ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నది.

చైనా వాయుకులు ఈ ఆకాంక్షను గుర్తించటంలేదు. గౌరవ ప్రదమైన రాజీకి ప్రధాని నెహ్రూవ్యక్తం చేస్తున్న సంసిద్ధతను గమనించడంలేదు. ఒక వేళ భారత చైనాలమధ్య యుద్ధం సంభవిస్తే ఈ వివాదాన్ని అంతర్జాతీయ వ్యాయస్థానానికిన్ని విచారించటానికి కూడా సంసిద్ధతను వ్యక్తపరచే చేసిన ప్రధాని నెహ్రూ వైఖరిలోగల సామరస్యతను అర్థం చేసుకోవటంలేదు

ప్రపంచ శాంతి, శాంతియుత సహజీవనం, తటస్థ రాజ్యాల పాత్ర ప్రధాని నెహ్రూ వాయుత్వాన భారత ప్రభుత్వం అవలంబిస్తున్న తటస్థ విధానం - ఈ లోక సమస్యలపై చైనా వాయుకుల హామాటు అవగాహనే, వారి దుందుడుకు వర్తనలకు కారణం. కొలంబో ప్రతిపాదనలపట్ల వారు ప్రదర్శిస్తున్న వాయుకు కొలమానపు పద్ధతులు సమసరించటానికి కూడా ఇదే కారణం

సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా ఇటీవల జరిపిన ప్రధాన వ్యాసంలో కొలంబో ప్రతిపాదనలు చైనా ప్రధాని చౌ ఎన్ లై పర్యటనకు ముందు ఈ విధంగా వ్యక్తమైనాయి. ఈ ప్రతిపాదనలు ఆసియా ఆఫ్రికా దేశాలు తమ ఉమ్మడి ప్రయత్నాలద్వారా సాధించిన విజయాలు అని ఇజ్వెస్తియా వ్యాఖ్యానించింది

సోషలిజానికి శాంతియుత పరివర్తన

జెకోస్లావేకియాలో 1948 ఫిబ్రవరి ఘటనల ప్రాముఖ్యం

పోలెండ్, జెకోస్లావేకియా, హంగరీ, బల్గేరియా, రుమేనియాల ప్రజలు తమఅభివృద్ధి క్రమంలో ఉన్నత పామాజిక నిర్మాణంగా సోషలిజాన్ని స్వీకరించారు. కాని, సోవియట్ యూనియనును ఒత్తిడియాలంగానూ, ఆ యా దేశాలలోని కమ్యూనిస్టు పార్టీల తుత్రల మూలంగానూ మాత్రమే అది జరిగినట్లు పెట్టుబడిదారీవిధానాన్ని సమర్థించే వారంతా ప్రచారం చేస్తుంటారు. అమెరికన్ రాజకీయవేత్త జార్జి కెన్నాన్ 1960 జనవరి నెల "ఫారిన్ ఎఫెయిర్స్" (విదేశీవ్యవహారాలు) సంచికలో వ్రాసింది అదే. 1961 నవంబరులో "ఇజ్వెస్తియా" పత్రికకు అధ్యక్షుడు క్రెన్నెడీ యిచ్చిన ఇంటర్వ్యూలోకూడ ఆయన అదే అన్నారు.

దీనికి ఉదాహరణగా 1948 లో జెకోస్లావేకియాలో జరిగిన ఘటనలను ఉదహరించడం పరిపాటి. ఏమంటే అక్కడ ఘటనలన్నీ చాలచిత్రంగా పరిణామం పొందాయి. దేశంలోని విప్లవ వ్యతిరేకులమీద ప్రజానీకం సాగించిన పోరాటం కొద్దిరోజులలోనే తేలిపోయి విజయవంతమయింది. పైన పేర్కొన్న పాశ్చాత్య ప్రముఖులు ఈ ఘటనలను 'కమ్యూనిస్టుల తిరుగుబాటు'గా పేర్కొంటూంటారు.

ఫిబ్రవరి ఘటనల అంతర్యం

ఫిబ్రవరి ఘటనల అంతర్యం గత 15 వేళ్ళలోనూ చాలా స్పష్టంగా బయటపడింది. ఫిబ్రవరి ఘటనల అనంతరం దేశం వదలి పారిపోయిన శాంతివీరులు ఎన్నో పుస్తకాలు వ్రాశారు. జ్ఞాపకాలను, అనుభవాలను ప్రకటించారు. కాని ప్రజాతంత్రశక్తులుగా పేర్కొనే అభివృద్ధి నిరోధకులు, మిత్రశక్తులమీద ఆదేశంలో కొనసాగుతున్న అంతస్సంఘర్షణను వెనుకకు నెట్టి, అధిక సంఖ్యాక ప్రజల అభీష్టానికి విరుద్ధంగా బూర్జువా స్వభావంగల ప్రభుత్వాన్ని నిర్మించదలచారని ఆ రాజీలనుబట్టి గ్రహించగలం. ఈ దాహరణకు మాజీ జెకోస్లావేకియా రాజకీయవేత్త జె. కోర్బెల్ 1959లో "జెకోస్లావేకియాలో కమ్యూనిస్టుల విద్రోహం" అని పుస్తకం వ్రాశాడు. గోట్వాల్డు ప్రభుత్వాన్ని కూలదోయాలనే పుద్దేశంతో 12 మంది మంత్రులు అకస్మాత్తుగా రాజీనామాల నిచ్చారనీ, ఆ విధంగా ఆ నాడు జరగవలసిన ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టిని బాగా దెబ్బతీసి పరదగలదనుకు కొన్నారనీ ఆ పుస్తకాన్ని బట్టి గ్రహించవచ్చును.

దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులు ఆనాటి జెకోస్లావేకియా అధ్యక్షుడు డాక్టర్ యి. బెనెస్ సహకారంతో అపద్ధర్మప్రభుత్వాన్ని ఏర్పరచాదలచేరనీ, అటు తర్వాత ఏర్పడగల ప్రభుత్వంలో దేశంలోకెల్లా బలీయమైన కమ్యూనిస్టు పార్టీని లేకుండా చెయ్యదలచారనీ జగ్విదితమైన విషయం.

యూరపులోఅమెరికా అనుసరిస్తున్న దురాక్రమణ నీతికి ఆ పథకం అనుగుణంగా వుండాలని వారి ఆశయం. అతఃపూర్వం ఇటలీ, బెల్జియం, ఫ్రాన్సులలోని ప్రభుత్వాలనుండి కమ్యూనిస్టులను తొలగించినట్లే ఇక్కడా చెయ్యాలనుకొన్నారు. గ్రీసు, టర్కీలలో అమెరికా కోళ్ళం పెట్టుకోవడానికీ, జర్మనీ విషయంలో కాలుగుదాళ్ళాలూ ఒకేవిధానాన్ని అనుసరించే పద్ధతికి వ్యక్తి కప్పడానికీ అనుకూలంగానే ఇదీ జరిగి వుండాలిసింది.

జెకోస్లావేకియాలోని ఈ 'విద్రోహ'కి ఎందుకు పూనుకొన్నారో చెప్పడం సులభమే. పాశ్చాత్య దుర్హేరాజ్యాలకాదు ఈ దేశాన్ని "ఎత్తుకు రాజ్యం"గానే భావించడం అనవాయితీ. అని గానే భావించడం అది పుట్టిన్నప్పటి నుండీ సోవియట్ మీద దాడికి అనువు కలిగించే ఒక మెట్టుగా వుపయోగపడుతుంది. విప్లవ వ్యతిరేక శక్తులు విజయమే పొందివుంటే తూర్పు యూరపులోని నూతన ప్రజాతంత్ర రాజ్యాలకు అది బ్రహ్మదండంగా తయారయి వుండేది.

1945 ఏప్రిల్ 80న జేకీన ట్రూమన్‌కు బర్నీట్ పంపించిన టెలిగ్రాం ఇక్కడగుర్తు చేసుకోవడం అవసరం. దానిలో ఆయన అమెరికన్ సేనలు ప్రాగ్‌నూ, జెకోస్లావేకియాలో హెచ్చుభాగాన్నీ ఆక్రమించుకోవలసిందిగా అభ్యర్థించాడు. ఆలాచేస్తే యుద్ధానంతరం జెకోస్లావేకియా పరిస్థితులలో పూర్తిమార్పు రాగలదనీ, దానితో పాటు ఇరుగు పొరుగు దేశాలమీద కూడా ఆప్రభావం వుండగలదనీ ఆయన అభిప్రాయం.

పోలిష్టు రాజ్యాంగాన్ని నిర్మించాలనే తన అభిప్రాయాన్ని కమ్యూనిస్టు పార్టీ దాచుకోలేదు. 1947 జనవరిలో జెకోస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ మీటింగులోస్టేట్‌మెంట్ గోట్వాల్డు ఇట్లా వుపన్యసించాడు: "సోషలిజం కోసం తీసుకుపోయే శాంతియుత ప్రజాతంత్రయుత పంథాను కనుగొనటం. ఈ మార్గం చాలా విలక్షణమైనది. ఒక విధంగా కష్టతరం కూడానూ (బలప్రయోగంతో సాధించే దానికన్న) కాని, అదే సరయిన పంథా. అక్రమములయిన జాతీయ ప్రయోజనాల కొరకై సాగించే దైనందిన పోరాటాలలో దేశజనాభాలో అత్యధికభాగాన్ని చేరుకోవడం ఒక ముఖ్యాతి ముఖ్యమైన దశ, సోషలిజం వేపు ప్రయాణంలో ఒక ప్రధాన ఘట్టమూను." 1948 ఎన్నికల సన్నిహితం అయాయి. 1946 మే నెలలో జరిగిన ఎన్నికలలో కన్న అభివృద్ధి నిరోధక శక్తులు గట్టి పరాభవం పొందేలా వుంది పరిస్థితి. ఆపరిస్థితులలో మార్పు తీసుకురావడానికి అదే సమయమని వారు భావించారు.

ఆ తిరుగుబాటు ఓడిపోవడానికి కారణం డాక్టరు బెనెస్ ప్రదర్శించిన తటపటాయింపేనని అభివృద్ధి నిరోధక కాంతి శక్తి రచయితలు చెప్తూంటారు. అది కేవలం భ్రమ. ఫిబ్రవరి ఘటనల అనంతరం అభివృద్ధి నిరోధక రాజకీయ వేత్తలయిన జెంకిల్, స్టామెక్, లెట్రిచ్, లాస్టెల్ లాగే తనను కూడా పెట్టి వేస్తారని డాక్టరు బెనెస్ ఫిబ్రవరి ఘటనల అనంతరం గ్రహించాడు. అందుచేత కమ్యూనిస్టు రాజీనామాలను ఆమోదించాడు. దేశంలోకెల్లా పెద్ద రాజకీయ పార్టీ అయిన కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధిగా నూతన ప్రభుత్వాన్ని నిర్మించే బాధ్యతను క్లెమెంట్ గోట్వాల్డుకు అప్పగించాడు.

ఈ నూతన ప్రభుత్వం జాతీయ సంఘటన ప్రభుత్వం కూడా ఒక్కటుపాగుండు ప్రేచ్ఛకుండా, ఎట్టి హింసాకాండా లేకుండా అభివృద్ధి నిరోధక శక్తుల పరాజయాన్ని జెక్ కార్మిక వర్గం సాధించగలిగాయి. ఈ ఐదురోజుల సంక్షోభంలో నిర్లక్ష్యత్మకమైన ఘటన ఫిబ్రవరి 22న జరిగిన కార్మిక ప్రతినిధి సంఘాల కాంగ్రెసు. ఆ నాడు ఒక గంట పేపు అనుమతిగా పార్టీ త్రిపక్షి జరపాలని దాదాపు ఏకగ్రీవంగా ఆ కాంగ్రెసు తీర్మానించింది.

కాంగ్రెస్ చేసిన ఈ నిర్ణయానికి, ఫ్యాక్టరీల రక్షణకై ఏర్పడిన సాయుధ ప్రజా సైన్యం కల్గి, దృఢ మనస్కులైన కార్మిక వర్గపు పూర్తి తోడ్పాటువుంది. ఎట్టి రక్తపాతం లేకుండా, క్రమమైన పద్ధతిలో పరిణామం ద్వారా, రాజకీయ జీవితం మండి

జెరోస్లావ్ డ్లాహా

అభివృద్ధి నిరోధకులను తొలగించారు (ఇతర యూరోపియన్ నూతన ప్రజాతంత్ర దేశాలలో కూడా ఇదే విధముగా జరిగింది. "రక్తపాత విప్లవాని బలియైనవాను" అనీ, "కమ్యూనిస్టుల హింసా కాండ" అనీ, "అంతర్యుద్ధం" అనీ బూచిని చూపే చెదరించే అవకాశం దీనితో లేకపోయింది. ఇక ఇప్పుడు కొన్ని పదాలు కొన్ని కొత్త పదాలు వల్లిస్తున్నారు. అవి: "మానవ వ్యక్తిత్వానికి సంకెళ్లు", "నైతిక ఆదర్శాలు కోల్పోవడం" వగైరా.

1948 ఫిబ్రవరిలో నిజంగా జెకోస్లావేకియా అనుభవాన్ని – అంటే, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22వ కాంగ్రెసులో కృశ్చేవ్ చెప్పినట్టు, విప్లవ ప్రజాతంత్రదశ సోషలిస్టుదశకు శాంతియుతంగా పరివర్తన చెందుతుందనే విషయాన్ని – ఈ ప్రచారమేమీ మార్చజాలదు.

కమ్యూనిజం వైపు పురోగతి

జెకోస్లావేకియాలోని ఫిబ్రవరి ఘటనల అనుభవానికి మరో ప్రాముఖ్యత కూడా వుంది. పారిశ్రామికంగా సాంస్కృతికంగా ఉన్నత ప్రమాణాలుగల దేశంలో, పశ్చిమ యూరప్, అభివృద్ధి చెందిన సమాజాంతర దేశాలతో పోలిన సామాజిక, పర్ద నిర్మాణంగల దేశంలో జెకోస్లావేకియాలో సోషలిజానికి ఈ పరివర్తన జరగడం ప్రముఖమైన విషయం.

1948 ఫిబ్రవరి తర్వాత ఈ పదిహేను ఏండ్లలోను, జెకోస్లావేకియా కమ్యూనిస్టు సమాజాభివృద్ధి పథంలో చాలా ముందుకు వెళ్ళింది.

శ్రామికవర్గ నియంతృత్వం యొక్క ఒక రూపమయిన నూతన ప్రజాతంత్రం (పీపుల్స్ డెమాక్రసీ) నుండి (బూర్జువా ప్రజాతంత్రాలంటే కూడా మరింత ఆకర్షణీయంగా) అది సర్వప్రజారాజ్యంగా రూపొందుతున్నది. ఈ సర్వ ప్రజా రాజ్యంలో ప్రజానీకంలోని విస్తృత భాగం ప్రభుత్వ నిర్వహణలోను, ప్రభుత్వ ఆర్థిక విధాన నిర్వాహణలోను పాల్గొంటున్నారు.

ఈ అభివృద్ధికి చిహ్నమే 1960 రాజ్యాంగం. ఈ రాజ్యాంగం కమ్యూనిజంవైపు మరింత అభివృద్ధిని సూచిస్తుంది. ఉదాహరణకు రాజ్యాధికార కర్తవ్యాలను చేతిలోకి తీసుకొంటున్న ప్రజా సంఘాలు విస్తృత విధులను క్రమంగా ఇది నొక్కి చెబుతోంది. సోషలిస్టు ప్రజాతంత్రాన్ని మరింత గాఢంగా అమలు పరచటం ద్వారాను, ఆయా వర్గాల, తరగతుల ప్రజల సన్నిహితంగా కాపాడటం ద్వారాను, ప్రజల నైతిక రాజకీయ విశ్వాసం చాలవరకు స్థిరపరచబడింది. అంతర్జాతీయ రాజకీయ సంబంధాలలో కూడా జెకోస్లావేకియా స్థితికూడా బలపడింది. దాని స్వాతంత్ర్యానికి భద్రత ఇదివర కన్నదూ కార్మిక మేనేజిమెంటును అభివృద్ధి పరచడంవల్ల, ప్రజల సరియైన చొరవను ఉపయోగించుకొనడం వల్ల ఈ కష్టాలను చాలా త్వరగా తొలగించుకోవచ్చు. 1961 లో సైతం ప్రభుత్వ ఆర్థిక అభివృద్ధి ఆగిపోలేదు. (పారిశ్రామిక ఉత్పత్తి 6 శాతం పెరిగింది.) అయితే కొన్ని శాఖలు, ముఖ్యంగా వ్యవసాయం చెడుకబడటంవల్ల ఈ అభివృద్ధి కుంటుపడుతున్నది.

ఆర్థిక విజయాలు, తమ జీవన సాంస్కృతిస్థాయిని పెరగడంవల్ల జేకాక, సోషలిస్టు విజయం తమ జాతీయ భద్రతకు, రాజ్యాంగ భద్రతకు దోహదం చేసిందని, ఫిబ్రవరి ఘటనల వార్షికోత్సవం చేసుకుంటున్న జెక్ ప్రజలు గుర్తించారు.

సోవియట్ యూనియన్, సోషలిస్టు దేశాల మైత్రి, ప్రధానంగా పశ్చిమ జర్మనీలోని పగసాధించాలనే వారినుండి జెకోస్లావేకియాను రక్షించుకుంది. పగసాధించాలనే వారి కోర్కెలను పశ్చిమ జర్మన్ ప్రభుత్వాధికారప్రతినిధులుకూడ తరచుగా వల్లించుకుస్తున్నారు. జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ (పశ్చిమ జర్మనీ)లోని పరిణామాలను గమనించినట్లయితే హిట్లర్ పరిపాలనా తత్వం మళ్ళీ మళ్ళీ వ్యక్తమౌతుంది.

స్పష్టమైన తేడా

తమ దేశంనుండి పశ్చిమదేశాల పెట్టుబడిదారుల పెట్టుబడులను తొలగించుకోగల్గిన జెక్ ప్రజలకు తెలుసు. జెకోస్లావేకియాలో బూర్జువా ప్రభుత్వమే గనక వుంటే, 1938 లో వలెనే నేడు ఎక్కువగ తన హక్కులను నిలబెట్టుకోలేదని మనకు తెలుసు.

కొన్ని పాశ్చాత్య రాజ్యాల పైనికి మందుడుకు వర్గాలు, యావత్ప్రపంచ ప్రజానీకాన్ని మరణహోమంలోనుంచి అణ్వస్త్ర యుద్ధం కొనసాగించాలని అంటున్నాయి. జెక్ ప్రజలలో ఇది తీవ్రమైన, నిస్సంబంధమైనదేనని రగుల్కొల్పింది. నేటి ప్రపంచంలో పరాజీవనమూ, పోటీ, అంతర్జాతీయ సమస్యలను శాంతి యతంగా పరిష్కరించాలనే సూత్రమూ, సార్వత్రిక నిరాయుధీకరణ ప్రాతిపదికపై యుద్ధ ప్రమాదాన్ని తొలగించడానికి వారితీసుకున్న పరిష్కారం – ఇవన్నీ కమ్యూనిస్టుపార్టీ అధికార రాజకీయ వైఖరి మాత్రమే గాదు; జెక్ ప్రజలందరూ చేతనస్థితిలో ప్రగాఢంగా విశ్వసించే విషయం కూడా.

1948 ఫిబ్రవరి ఈ విధంగా నిశ్శబ్ద ప్రాముఖ్యం కల్గివుంది. ఎందుకనగా సంస్థీ, ఆ ఫిబ్రవరి ఘటనలు జెకోస్లావేకియాను శాంతిపరంలో, యుద్ధానికి కత్తవుల పరంలో, ప్రపంచంలో అభివృద్ధి, శాంతి, న్యాయం కోసం కృషిచేసే వారి శిబిరంలో భద్రతంగా ఉంచాయి.

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ఆదరించకపోయినా, పురాణ గ్రంథాలలో చెప్పివున్న ధర్మాలు తెలిసి ఉండటం విజ్ఞతాలక్షణంగా ఉండేది. మత విశ్వాసాలూ, ఆచరణఅందని పోకడ పొందని ఆదర్శాలూ జనాన్ని భూతాల్లాగా ఆవహించి ఉండేవి. ఆంధ్రలో ఈ విశ్వాసాలను చించి వెంకాడినవారు పురుషుడు వీరేశలింగంగారే తెలుగులో శాస్త్ర గ్రంథ రచనోద్యమాన్ని కూడా ఆంకురార్పణ చేశాడు. కాని ఆ కంకుస్థాపన రాయి, ఈనాడు మరుమంత్రుడు వేస్తున్న రాళ్ళలాగానే, కాలప్రవాహంలో కొట్టుకుపోయింది.

శాస్త్ర విజ్ఞానం కావాలనే వాళ్ళను "ధర్మవాదులు" శత్రువులుగా చూస్తారు. కాని ఇది పొరపాటు. శాస్త్రవిజ్ఞానం తప్పని నిరూపించిన విశ్వాసాలు పట్టుకుని వేళ్ళాడకూడదు వారికి శాస్త్రం శత్రువే. ఎవడైనా తుమ్మితే ముక్కూ నుండి ఒక కొడుకు ఊడి పడతాడని గాని, ఎవరెకోయాసి ఎవరికో నీర్యస్థలనమైతే దాన్ని కుండలో పెడితేనో, ఒక చెప మింగితేనో తత్ఫలితంగా పిల్లలు ఏర్పడతారని గాని, ఒక పిండాన్ని నూరు ముక్కలు చేస్తే నూరుమంది పిల్లలు పుడతారని గాని ఎంతటి సనాతన వాది అయినా నమ్ముతాడా? ఇది ఆధునిక శాస్త్రానికి విరుద్ధం. పురాణాలలో అబద్ధాలుంటాయనీ అని యీ కట్టు కథలు నమ్మే అమాయకులు జీవితమంతా అసమర్థంగానే బతుకుతారు.

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

అటువంటివాళ్ళచేత అపరిగ్రహింపబడ్డాడు. ("మట్టి పంపిణీ మీదే తెల్లవాడు స్టీయుంత్రం వగైరా కనిపెట్టాడు.")

"ఏమీ శాస్త్రజ్ఞానం లేకుండానే మనం – డబ్బుంటే! – కార్లలోనూ, విమానాలలోనూ తిరగవచ్చునా, రేడియో హెచ్చించవచ్చునా" అన్న ధోరణి ఒకటి ఉన్నది. ఇది పూర్తిగా తప్పు ధోరణి.

శాస్త్రజ్ఞానమంటే రేడియో లూ, విమానాలూ గమనాలు చెయ్యటం మాత్రమే కాదు. ఒక్క ముక్కలో

(మిగతా 6వ పేజీలో)

ధ్వని మానవుని శత్రువు

"కలలా, తెలుళ్ళకు వ్యతిరేకంగా నిర్విరామంగా ఎలా పోరాడాలో అలాగే ధ్వనికి వ్యతిరేకంగాకూడా మానవుడు పోరాడవలసిరోజువస్తుంది." అని 1910 లో క్షయవ్యాధి క్రిమిని కనిపెట్టిన రాబర్ట్ కోచ్ ఒకసారి అన్నారు. ఈ జోస్యం నిజమైంది. ధ్వనివల్ల దైహికంగా, మానసికంగా జరిగే నష్టం నానాటా ఎక్కువవుతోంది.

డాక్టర్ జి. లెహ్మాన్ అనే ఆయన చెప్పేదానిప్రకారం, పెద్ద ధ్వనివల్ల, నరాల నిర్మాణంలో శాశ్వతమైన మార్పులు వస్తాయి.

నరాలు ధ్వనికి గురియైనప్పుడు, దేహ అవయవాలపై దాని ప్రభావం పడుతుంది. మామూలు పట్టణాల్లోని వీధుల్లో జరిగే రణగొణధ్వనివల్ల రక్త ప్రసారంలో గందరగోళం ఏర్పడుతుంది.

మంచి నిద్రలో ధ్వని విషయం తెలియక పోయినా, దానిప్రభావం తప్పదు. మాంసకండలకు రక్తం సప్లయి తగ్గిపోతుంది.

పెద్ద రణగొణ ధ్వని జరిగే పట్టణ ప్రాంతాల్లో నివసించే పిల్లల్లో పెరుగుదలకు ఆటంకం కన్పడుతూ వచ్చింది. విమానాశ్రయాలవద్ద, బాయిలర్లను చేసే పాత్రలవద్ద, రైల్వేస్టేషన్లవద్ద నివసించే వ్యాధిగ్రస్తులకు మానసికంగా చాల దెబ్బ తగుల్తున్నదని పరిశీలనవల్ల తేలింది.

చిత్ర జగత్తు

శాస్త్రజ్ఞానావశ్యకత

ప్రతివ్యక్తి ఈనాడు భౌతికవృత్తి, శాస్త్రజ్ఞానాలు ఉండి తీరాలి. ఈ ఆవశ్యకత ప్రతి దేశంలోనూ గుర్తించబడుతూనే ఉన్నది. కాని అనేక దేశాలలో సామాన్య ప్రజలూ, ప్రభుత్వాలుకూడా శాస్త్రీయ దృక్పథం లేకుండా ప్రవర్తించటంచూస్తున్నాం. ఈ విషయంలో మన దేశం చాలా వెనుకబడి ఉన్నది. దీన్నిగురించి తెలిసినంత అందోళనకలిగిపోవడం కోసమేనేమో. మనదేశంలో పాలక వర్గానికి శాస్త్రీయ దృక్పథం లేనందుకు ప్రొఫెసర్ హాల్డేన్ ఇటీవల విమర్శించాడు.

మనం నిన్న మొన్నటిదాకా ధార్మిక దృష్టితో బ్రతికినవాళ్ళం. అనిపించినా కాని ఇది పొరపాటు. శాస్త్రవిజ్ఞానం తప్పని నిరూపించిన విశ్వాసాలు పట్టుకుని వేళ్ళాడకూడదు వారికి శాస్త్రం శత్రువే. ఎవడైనా తుమ్మితే ముక్కూ నుండి ఒక కొడుకు ఊడి పడతాడని గాని, ఎవరెకోయాసి ఎవరికో నీర్యస్థలనమైతే దాన్ని కుండలో పెడితేనో, ఒక చెప మింగితేనో తత్ఫలితంగా పిల్లలు ఏర్పడతారని గాని, ఒక పిండాన్ని నూరు ముక్కలు చేస్తే నూరుమంది పిల్లలు పుడతారని గాని ఎంతటి సనాతన వాది అయినా నమ్ముతాడా? ఇది ఆధునిక శాస్త్రానికి విరుద్ధం. పురాణాలలో అబద్ధాలుంటాయనీ అని యీ కట్టు కథలు నమ్మే అమాయకులు జీవితమంతా అసమర్థంగానే బతుకుతారు.

"రెండు గుండెల కుక్క "గ్రిష్కా"

మామూలు గుండెగాక మరో గుండెను అతికించి పని చేయిస్తున్న సోవియట్ శాస్త్రజ్ఞుని అద్భుత పృషి

వెట్టి మీద మంచి మూడ్రెపు కత్తుల్ని పెట్టి నల్ల కుక్కను "ఇలారా, గ్రిష్కా" అంటూ డాక్టర్ డెమిఖావ్ ఆజ్ఞాపించాడు.

గ్రిష్కా వినయంగా వచ్చింది. తిరిగి గదిలో ప్రవేశించి మంచంపై పడుకొంది. డాక్టర్ డెమిఖావ్ కాకు వైద్యస్కోప్ ఇచ్చి దాని గుండె కొట్టుకోవడం గమనించమన్నాడు. తర్వాత మరో చోటకు స్టెతస్కోప్ మార్చి, గుండెకొట్టుకోవడం గమనించవలసిందిగా కోరాడు. నేనేమీ జవ్వర్యపడలేదు. గ్రిష్కాకు రెండు గుండెలున్నవనే విషయం నాకు అంతగా ఆశ్చర్యం కలిగించలేదు.

వ్లాడిమిర్ డెమిఖావ్ పశ్చిమపు గుండెకాయను ఒక నాలుగేండ్లకు మరో కాయంలోపెట్టి పరిశోధనల్ని కొనసాగించి చరుపురుకుంతగా పని సాగించాడు. వైద్య శాస్త్రంలో అతివరకు తెల్సినదూ తమ్ముడంటేనంటున్న ఇందుకు తగినంత కాలం కృషిచేయవలసివచ్చింది. మొదటి పరిశోధనలు చేసినప్పుడు ఒక కుక్క కూడా కొన్ని నిముషాలపాటైనా బ్రతకలేదు.

"శరీరశాస్త్ర పరిశోధనల్లో మూలకి బుద్ధిబలం అంతటినీ చివరిదాకా ఉపయోగించి, అనేక పరిశోధనలు చేయడం మొదటి నిబంధన" అన్నఇవాన్ పావ్‌లోవ్ వాక్యాలను ఆయన ఎన్నడూ మరచిపోలేదు.

డాక్టరు డెమిఖావ్ అధ్యక్షతన మాస్కోలోని స్క్లిఫోసోవ్స్కీ సంస్థ పరిశోధనాగారంలో శరీరభాగాలను అతికడంపై అనేకప్రముఖ పరిశోధనలు జరిగాయి. రెండు తలలకుక్క ఇక్కడే తయారయింది. పెద్దకుక్కకు మరో చిన్న కుక్క పిల్లతల అతికబడింది. రెండు తలలూ పనిచేయ సాగాయి. పెద్దకుక్క రక్తనాళాల్లోంచే ఈ రెండు తలలకు అవసరమైన ఆహారం, ప్రాణవాయువు లభించింది. ఈ రెండు తలలూ కూడా పాలుతాగని, మూసంతిలేని, పెంకిగేని

జి. కజర్నావస్కయా

అరవేవి. రెండు తలల కుక్క ఒకటి 29 రోజులు బ్రతికింది.

"రెండుతలల కుక్కవల్ల ప్రయోజనం ఏమీలేదు. కాని తత్పరిశోధనలశాస్త్రం దృష్ట్యా ముఖ్యమైనదే. మెదడులాంటి అతిసున్నితమైన అంగంకూడా, మరో కాయానికి అతికించిన తలలోపని చేయడం విశేషం" అని అన్నారు డెమిఖావ్.

మరో కాయంనుండి ఇంకో కాయానికి అతికించిన అంగంతో జంతువు బ్రతకడనే సిద్ధాంతాన్ని డెమిఖావ్ తప్పని రుజువు చేశారు. అయితే, ఆపరేషన్‌లో సరియైన పద్ధతిని పెంపొందించడమే కర్తవ్యం. రెండు గుండెల గ్రిష్కా ఇప్పటికీ శాలువు సెలతో పైగా బతికి వుంది. అయితే, గ్రిష్కా ఇదివరకు పరిశోధనలో చనిపోయినవాటిలాగా చనిపోదని చెప్పలేము. కాని ఆశ్చర్యం చేరడానికి శాస్త్రజ్ఞులు మరిన్ని పరిశోధనలు చేయాలి.

(మీరుమనుష్యులపైకూడా ఈప్రయోగాన్ని చేస్తారా?" అని నేను ప్రశ్నించాను.

"దానికి చాలా జాగ్రత్తగా సన్నాహం కావాలి" అని డాక్టర్ జవాబు చెప్పారు.

ప్రమాదాల్లో చనిపోయిన వారి గుండెలను, ఊపిరితిత్తులకు తిరిగి జీవంపోసే పరిశోధనలను ఇటీవల డెమిఖావ్ కొనసాగించుకున్నారు. అనేక దేశాల్లో ఇప్పుడు వాడుతున్న గుండె, ఊపిరితిత్తుల యంత్రాలకంటే వాటిని ఉపయోగించుకోవచ్చునని డెమిఖావ్ అభిప్రాయం. ఈ గుండెలను, ఊపిరితిత్తులను బయటికి కన్పించే గాజులాంటి ప్లాస్టిక్ పెట్టెలలోపెట్టి, వీటిని కాలి రక్తనాళంలాంటి పెద్ద రక్తనాళాలకు తగిలించవచ్చు. ఇప్పుడు వాడే యంత్రాలు కొన్నిగంటలే పనిచేస్తాయి. కాని ప్రమాదాల్లో చనిపోయిన వారి గుండెలను, ఊపిరితిత్తులను రోజులు, వారాలు, నెలలు ఉపయోగించవచ్చు. ఆపరేషన్ జరిగిన తర్వాత రోగి గుండె ఒత్తిడి తగ్గించడానికి కూడా ఇది ఉపయోగపడతాయి.

"తిరిగి జీవంతల్పించిన గుండెలను, ఊపిరితిత్తులను మామూలుగా పని చేయించగల్గినట్లయితే, అప్పుడు పూర్తిగా వాటిని మరో కాయంలో అతికించడం సాధ్యమే. అయితే అది సుదూర భవిష్యత్తులో జరిగేపని" అని డాక్టర్ డెమిఖావ్ అన్నారు.

(సోవియట్ యూనియన్ పత్రికనుండి)

డాక్టర్ వ్లాడిమిర్ డెమిఖావ్



గ్రిష్కా ఉల్లాసంగా గెంతుతున్నదృశ్యం

విశాలాంధ్ర

రష్యన్ కథ

అత్తగారు

చిన్న ఆకారం, అందమైనజుట్టుగల అమ్మాయి తనకు ముందుండేలా ప్రక్కకు తప్పుకొని అలెక్సీ, గది లోపలికి ప్రవేశించిన పద్దతే ఆతని తల్లికి వారి జీవితంలో పెద్దతనం రాబోతున్నదన్న విషయాన్ని చెప్పింది.

ఆమె చాలాకాలంగా ఈ సమయం కోసం పిద్దపడుతూ వచ్చిన మాటనిజం. అయినప్పటికీ తన జీవితంలో అలెక్సీతో బాటు సమాన స్థానాన్ని ఆక్రమించుకొనవున్న అమ్మాయిని ఎదురుగుండా చూసేసరికి ఆమె చకితురాలయ్యింది.

"ఆ అమ్మా! మేం వచ్చాం" అని ఆపిల్లను ముందుకు నెట్టి, లిడియంతో అలెక్సీ గొణిగాడు.

అతని తల్లికి కళ్ళద్దాలు సరిగా కనపడడంలేదు. అవి ఆకస్మాత్తుగా తుబ్బు వేసి పోయాయి. ఆమె కళ్ళద్దాలు తీసింది. తలకాయ వూపింది. కళ్ళద్దాలు తుడుచుకుందామనుకున్నది. కాని చేతి రుమాలు కనపడలేదు

"ఓహో! అదన్న మాట" అన్నది. ఆమె తన స్వరంధ్వనం గావుండేలా ప్రయత్నించింది.

చేతిలో కళ్ళద్దాలతో ఆమె అనిశ్చితంగా నిలబడ్డది. అమ్మాయిదగ్గర, అసంబద్ధమూ మాడకలనీ వస్తుందేమోనన్న భయంతో అన్నాలు ధరించడానికి కనుగొడాడింది తీసుకుపోవడానికి కూడా వీలుకుదరకపోయింది. ఆమె పొరపాటు పడ్డది. ఆ అమ్మాయి అల్యాన్న కాదు.

తేనె కళ్లు, లెదుకుతూ, తడబడుతూ వున్నాయి. దక్కగా, సొగసుగా దువ్వుకున్న అందమైన జుట్టు, సన్నని నడుముమీద బిగించిన తెలుపు నీలిచారలుగల నూలుగౌను, నీలి-తెలుపురంగు పరికిణీ ఫ్యాషను కాండిల్సు.

"బాగేకులాగానే, ఆమెకేమీ కూడా ఇరా"అన్నాడు అలెక్సీ. సగం ఒప్పుకున్నట్లు, సంతోషపడ్డట్లు.

"ఆ హాం" అన్నది ఇరినా మైకోలోవ్నా. ఏమనాలో, ఏం చెయ్యాలో అర్థంకాని తన నిస్సహాయ స్థితి గందరగోళపడి, ఇంకా మోహమాటంగానే వున్నదామె. చివరకు, కాసేపటికల్లా చదువుకున్న పుస్తకాన్ని యానీ, పుస్తకాన్నీ, కళ్ళద్దాలనూ టేబులుమీదపెట్టేసింది. ఆమె పనిచేసినా జాప్యంగా వున్నది. కాని ఎప్పుడూచేసే పని అలవాటు ఆమెను ఆదుకున్నది.

"మనం భోజనానికి రెడ్డాం" అన్నదామె.

"నేను నీకుసహాయంచేస్తా"నన్నాడు వెంటనే అలెక్సీ. అన్ని పక్రకుంగానే వున్నందుకు అతనికి సంతోషం వేసింది. తల్లి అతనిని వారించింది.

"కాదు. నా తో వచ్చిన మనిషితో నువు కూర్చో"

"ఆమె ఏదో వచ్చిన మనిషికాదు" అతను నవ్వాడు. 'ఇకనుండి ఆమె మన మనిషి అమ్మాయీ, నాకూ కాబోయే భార్య కూడా.

ఇరినా మైకోలోవ్నాకు అప్పటికే తెలిసింది ఏమి చెయ్యాలో. ముందు ఇరాను, తరవాత అలెక్సీ ఇద్దరినీ ముద్దుపెట్టుకున్నది. వెంటనే వెనక్కు తిరిగింది, కళ్లనీళ్ళు బలవంతంగా ఆపుకుంటూ, వంటింట్లోకి వెళ్ళిపోయింది.

"నాకూ, నీకు కావలిసింది... నాకూ నీకూ కావలిసింది..." ఈ మాటలు ఆమె మనస్సులో సమ్మెటలా కొట్టినట్లనిపించింది. "వంద్యార ఎక్కడున్నదో కనుపడలేదు. తోడిక, గందరగోళపడి, సామాన్లు సీసాలను తెరచి నిలబడ్డది.

"అమ్మా...ఏమయిందమ్మా?" అడిగాడు అలెక్సీ వంటింట్లోకి వస్తూ.

ఇరినా మైకోలోవ్నా ఏదో చెప్పి తప్పించుకుందామను కున్నది.

"నేను ఇక్కడ జ్ఞాపకం తెచ్చుకోవాలని చూస్తున్నాను. నువ్వెప్పుడు పెద్దవాడవయ్యావా అని చెప్పి?"

అలెక్సీ, ఆమె చెంపలపైన ముద్దులు పెట్టాడు.

"ఇప్పుడు నీపని తేలిపోతుందమ్మా! ఇంకా బాలమంచిది. జాలిగలది. అంతా సరిగానే!"

భోజనాలదగ్గర ఇరినామైకోలోవ్నా ఇరాపట్ల ఉత్సాహంగావుండ ప్రయత్నించింది. ఆ అమ్మాయి ఏమీ మాట్లాడలేదు. ఆమె చాల సామాన్యరాలుగా, అణకువగలదిగా కనపడ్డది. ఇరినా మైకోలోవ్నా శ్రద్ధగా, ఆందోళనతో చూసే చూపులకు సిగ్గుతో కూడిన చిరునవ్వులో ఏ మాధ్యమమిచ్చింది. తుధ్య తుధ్య అలెక్సీను విచారంగా చూసేది. అలెక్సీ మాత్రం మామూలుగా పనిచేస్తున్నట్లు కనిపించాడు.

తన కోడలిని గురించి ఇరినామైకోలోవ్నా కొంత అడిగి తెలుసుకోవాలనుకున్నది.

"మీరిద్దరు ఒకే చోట పనిచేస్తున్నారా?" ఆమె అడి

హిమాలయ ప్రాంతాల్లోని ఆదిమ జాతులు

వారి ఆచార వ్యవహారాలు: వేష భాషలు

నేపాలోని ఆదిమజాతులలో, నైసర్గిక దుర్గ్రహణవల్ల ఎక్కువగా కష్ట నష్టాలకు గురైంది మోన్పాలు.

తరతరాలుగా నివసిస్తున్న తమ యిళ్ళను, అస్తులను వదలిపెట్టి అస్సాంలోని మైదాన ప్రాంతాలకు తల దాచుకునే నిమిత్తం యీ మోన్పాలు పలాయనం చేయవలసి వచ్చింది. ఈ అవస్థలను సహజ సిద్ధమైన స్థైర్యంతో భరించి, జాతి యిప్పుడు తిరిగి తమ యిళ్ళను, జీవితాలను మెల్లమెల్లగా చేసుకుంటున్నారు.

బుద్ధుని అపార కరుణాజాలిని ఏ దేశ ప్రజలైనా ప్రభావితంచేసి వుంటే, అందులో మోన్పాలు ప్రథమ గణ్యులని చెప్పవచ్చును. మోన్పాలలో, కాఠిన్యం, భయ అనేకవిధాలుగా వ్యక్తమవుతుంది. వారికి పసిపాపలన్నా, నోరులేని మూగజీవాలన్నా అంతులేని ప్రేమ. వారు శిశువులు, పశువుల విషయంలో చూపే అనురాగం, శ్రద్ధా సాటిలేనిది.

కళాదృష్టి

మోన్పాల కళాదృష్టికి సౌందర్య పిపాసకూ, వారి దారిద్ర్యం కొంతవరకు ప్రతిబంధకంగా నిలిచినప్పటికీ వారికి సహజసిద్ధంగా వున్న యీ సౌందర్య దృష్టి ప్రజలవిషయంలో వారి జీవితక్రమాన్ని వ్యక్తపరుస్తూ వుంటుంది. మోన్పాల కళాదృష్టి ముఖ్యంగా వారు దేవాలయాలను, గృహాలను, తమ శరీరాలను పుష్పాలతో అలంకరించుకోవడంలో వ్యక్తమవుతుంది. వారి కళాప్రియత్వం రంగు రంగుల పడికట్లు, దట్టీలు, కోటేపట్టాలు, కసుల విందుగా రంగులతో అలంకరించిన వారి పింగాణీ, కొయ్య పాత్రలలో పరాకాష్ఠ నందుకుంది. ఈ ఆదిమజాతి వస్త్రచిత్రణలో వున్న నైపుణి వారి అరామాల అధ్యాలమీద పాంపక్కాలతో శేంద్రాలలోను కెళ్లి చిత్రికి కనిపిస్తుంది.

నేపాలోని కామెంగ్ డివిజన్ ఉత్తర ప్రాంతం యీ మోన్పాలకు నివాస భూమి. అక్కడి వాతావరణం అతిశీతలంగా, ఒక్కొక్కప్పుడు మిక్కిలి దుర్భరంగా ఉంటుంది.

వారి గ్రామాలు 5000 అడుగుల ఎత్తుదేలు 12000 అడుగుల దాకా కొనసాగుతూ వుంటాయి. ఈ డివిజన్ ప్రధాన కార్యస్థానమైన బోండిలా, ఇండియాలోని పరిపాలనా కేంద్రాలలో కెల్లా ఎక్కువ ఎత్తువుంది. ఇది సముద్ర మట్టానికి 9000 అడుగుల పైగా ఉంటుంది. అంతఎత్తులో, అలాంటివాతావరణంలో జీవితం గడపడం కష్టసాధ్యమైన విషయమే. అందువల్ల మోన్పాలు కొయ్యతోను, రాళ్ళతోను ఇళ్ళు పెట్టెలవలె కట్టి యిర్సు కట్టుకుంటారు. వాకిళ్ళకు, తలుపులకు రంగు రంగుల డిజైన్లతో చక్కగా అలంకరించుకొని వాటిని రీలైనంత రక్షణీయంగా రూపొందించుకుంటారు. ఇవి మోన్పాల దుస్తులుకూడా అక్కడి వాతావరణానికి అనుకూలమైనవిగానే వుంటాయి. పదికాలాలపాటు నిల్చేగట్టి దట్టపు దుస్తులను వారు ధరిస్తారు. ఈ దుస్తులు చెప్పగా వుండటమే కాకుండా పొందుగా కంటికి ఇంపుగొలుపుతూ వుంటాయి.

మోన్పాలకు సంగీత, నృత్య కళలలో కొప్ప అభినివేశం వుంది. వారు సహజసిద్ధమైన వారి నృత్యకళ ప్రాణం. దసరాలు మూకనాట లాంటి వారు వేస్తూవుంటారు. కళ్ళుచెదిరే రంగులతో నడుమగా వుండే దుస్తులు వేసుకొని సున్నితంగా చక్కని రంగురంగుల బుట్టబొమ్మలవేషాలుధరించి వీరు యీ నాటకాలు ఆడుతూంటారు. పద్దెలలు, బాకాలు, తాళాలు వాయిస్తూ వుంటే ఉద్వేగంగా జనం చేటిని చూస్తూ వుంటారు. మధ్యమధ్య హాస్యగాళ్లుకలిగి ప్రేక్షకుల్ని తమ చమత్కార నైపుణంతో అలరిస్తూ వుంటారు. ఏదోఒక నీతి లేదా కథ యీ నాటకాలకు ఆధారంగా వుంటుంది.

తవాంగ్ ఆరామం

తవాంగ్ వద్దవున్న ఆరామం యీ మోన్పాల జీవితానికి, సంస్కృతికి కేంద్రం వంటిది. పర్వతపార్శ్వాన కట్టిన యీ కొప్ప ఆశ్రమం మోన్పాలకి అభిమాన పాత్రమైంది. యిక్కడ మత గ్రంథాలు, నృత్య, నాటకాల నిమిత్తం శాలలనీ వేద భూములు నిలవచేయబడి వున్నాయి.

మోన్పాలు నివసించే ప్రాంతానికి దక్షిణంగా మర్డుక్ పెన్లు అనే మరోజాతి నివసిస్తోంది. వీరి సంఖ్య సుమారు 1300 వుంటుంది. వీరి ముఖ్యపట్టణం రూప. ఈ రూపకూడా ఇదివరలో పరిపాలనా కేంద్రంగా వుండేది.

మర్డుక్ పెన్లు చెట్-మంగోల జాతికి చెందినవారు. వీరుకూడా చాలా సాధు స్వభావులు. తెలుపురంగులో ఆకర్షణీయంగా వుండి రూపవతులు ఆకట్టుకొనేవారు. కృష్ణకాయులు. మధ్యస్థమైన ఎత్తులో వుంటారు.

మర్డుక్ పెన్లు కూడా మోన్పాలవలెనే శాంతస్వభావులే కాక ఎప్పుడూ ఆనందంతో, అనురాగంతో తొణికిసలాడుతూ వుంటారు. కుర్యాద, కున్నవలు తెలిసిన వారు. కొత్తవారికి యుండు యీ మర్డుక్ పెన్లు సంకోచంతో ఉంటున్నట్లు కనిపిస్తారు. సోయివిప్పి మాటాడరు. కాని ప్రథమ పరిచయం అయినాక ఎదుటివారితో మనసువిప్పి మాట్లాడడమే కాకుండా, తమ హృదయాలను కూడా అర్పిస్తారు. వీరు సర్వసాధారణంగా అతివిశ్వాసవంతులు. చిత్తశుద్ధి, ఋజుత్వం వీరిలో దూరి కట్టాయి. కాని మైదానాలలో నివసించే ప్రజలతో వీరికి కొంతవరకూ సంపర్కం వుండేటంవల్లకూడా యీ మర్డుక్ పెన్లకు వ్యాపార విషయాలలోను, లోకవ్యవహారాలలోను కొంత తెలివితేటలు అబ్బాయి.

వడ్రంగంలో వీరు చాలా నేర్పరులు. పెట్టెలు, మేజాలు, కుర్చీలు, జీనులు కొయ్యతో అతిసుందరంగా వీరుతయారు చేస్తారు. భోజనపాత్రలను, ఇతరపాత్రలను వీరువెదిలులెక్కా అందం ఉట్టిపడేటట్లు తీర్చి దిద్దుతారు. బోండిలాలోని కుటీర పరిశ్రమల శిక్షణ ఉత్పత్తి కేంద్రంలో యీ జాతికి చెందిన కుర్రవాళ్లు వడ్రంగం నేర్చుకుని, ఆధునిక పరికరాలతో వివిధ రకాల వస్తువులు తయారు చేస్తున్నారు. సంప్రదాయ సిద్ధమైన తమ వృత్తి పద్ధతులను మెరుగుపరిచి అభివృద్ధి చేసుకుంటున్నారు.

మర్డుక్ పెన్లు పాటించే కొన్ని ప్రథలను, ఉత్సవాలను ఇండియాలో అనుసరించే వాటికి చాలా దగ్గర పోలిక వుంది. క్రొత్తగా పుట్టిన శిశువుకు మూడోనాడు మర్డుక్ పెన్లు తల్లి దండ్రులు కాయకరణ మహోత్సవం జరుపుతారు. ఆ సందర్భంలో గ్రామపురోహితుని చేత శిశువుకు పేరుపెట్టిస్తారు. శిశువుకు ఒక యేడాది నిండగానే మేనమామ స్వయంగా బట్టు కత్తిరిస్తాడు. ఆ శిశువులకు సేకరించి భద్రపరచిన వస్త్రాలలో కొన్నిటిని జాగ్రత్తగా భద్రపరుస్తారు. ఈ క్రతువు ఇండియాలో మనం జరుపుకునే శిశోముండన క్రతువుకు తుల్యమైనదని చెప్పవచ్చు.

కామెంగ్ డివిజన్‌లోని మరో ముఖ్యమైన ఆదిమజాతి-ఆకాలు. నేపాల దేశరాజు" వంశీకులుని వీరు చెప్పుకుంటూ వుంటారు. తేజ్‌పూర్ వద్ద శ్రీకృష్ణునితో ఈ దేవరాజు కత్తియుద్ధం చేశారని ఇతిహాసం.

పడమట ప్రాంతంలో నివసించే ఈ సాధుస్వభావులైన సంస్కారంగల ఆదిమజాతులు, యీ డివిజనులో తూర్పు ప్రాంతంలో నివసించే అనాగరక జాతులు బంగ్నీ, దాఫ్లాలకుపాలిశేరేదు. బంగ్నీలు, దాఫ్లాలు మొదటినుంచి అల్లరి లక్షు, తిరుగుబాట్లకు పేరుపడ్డవారు. వీరి సంఖ్య సుమారుగా 80,000. ఈ ఆదిమజాతులు గ్రామాలు తూర్పుదిక్కున సుబాన్‌సిరిలో చాలాదూరం వ్యాపించి వున్నాయి వీరి ఇళ్ళు నిడివిగా పొడవాటి పుల్లాయి వీరి ఇళ్ళు నిడివిగా పొడవాటి పుల్లాయి వుంటాయి. టిలో వాసు, వారి బంధువులు,బంధువులకుటుంబాలు, వారి పశువులు, సేవకులు,అతిథులు నివసిస్తూవుంటారు పక్కన్క గ్రామంలోనూ యిలాంటి యిళ్లు అనేకం వున్నప్పటికీ వాయకలిసి కట్టుగా గ్రామజీవనం గడపడంవుండదు. పూర్వకాలంలో ఒకటోటికీ, ఇంకో ఇంటికీమధ్య పన గడ్డివేసి భద్రపరుస్తూంటారు కాలాలబట్టి రాజుకూ వుండేవి. తరచు యీ కలహాలతో యీ పనుపాయిగు కూడా కోల్పోయి వస్తున్నారు. ఈ ఆచారవ్యవహారాలతో పడక్కడ కొన్ని కుటుంబాలు ఇతరగ్రామాలకు తరలిపోతూ వుండేవి.

ఇతర జాతులకు బంగ్నీలకు, ఈ విషయంలో చాలా భేదావుంది. ఇతర ఆదిమ జాతులవారు తమ గ్రామాలలో శాశ్వతంగా అనేక తరాలపాటు ఒకే చోట పాతుకొని వుంటారు. కాని బంగ్నీలు మాత్రం తమ నివాసాలను అడపాదడపా మారుస్తూనే వుంటారు.

కామెంగ్, సుబాన్ సిరిలలో నివసించే బంగ్నీలు, దాఫ్లాలు ఇతర జాతులతో పోలిస్తే కొంత అనాగరికులని చెప్పబడుతున్నారు. వారికి, కట్టలకు సరిమొక్క. వృత్తులలో వైపుణ్యం శూన్యం. చెట్టు చేదులనుంచి తీసినపార దారాలతో కొంత అల్లిక పని చేయగలిగినా, వారిలో చాలామందికి వేరుపని కూడా తెలియదు. కొద్దిగా కమ్మరం, తుమ్మరం వారికి తెలుసు. కాని, ఎక్కువగా వారు పేము పనిలో నిష్ణాతులు. సుగంధాలు పడుమాకు పైకుంటి కిందదారా అనేక దట్టిలు కట్టుకొని కటిదండాలాగ ధరిస్తారు.

ఇతరులను ఎప్పుడూ అనుమానంతో చూస్తూ, కటుకుగా, దురుసుగా ప్రవర్తిస్తూ తిరతరాలుగా వారు తమలో తాము కలహించుకుంటూ వస్తున్నారు. ఆనవంశికంగా వస్తున్న యీ కలహాలలో తరచూ రక్తపాతాలు జరుగుతూ ఉంటాయి. అనేకమంది యీ కలహాలకు బలి అయ్యారు. పశుగ్రహణం, దొంగతనం వీరిలో పర్వసామాన్యం. అయితే యిప్పుడిప్పుడే వీరిలో కూడా కొన్ని మార్పులు వస్తున్నాయి. వీరు బాగా సంస్కార వంతులైతే వీరి బలాఢ్యత, ధైర్యస్థైర్యాలు వీరికి గొప్ప పేరు తెచ్చి, ఆదర్శప్రాయులైన పౌరులుగా రూపొందుతారనడంలో సందేహం లేదు.

మూపున తనబిడ్డతో మోన్పా స్త్రీ

పిల్లలకు ఎరుపు, ఊదా రంగులు ఇష్టం

రంగుల విషయంలో పిల్లల అభిరుచి తెలుసుకోడానికి పరిశోధనాకేంద్రం

రంగులు కళ్ళకి విందుగా ఉంటే మనుష్యుల రంజింపచేయడమే గాక ఫ్యాక్టరీలలో ఉత్పత్తిని కూడ పెంపొందిస్తాయి. ఇటీవల జరిపించిన ఒకపరిశీలనలో ఊదా, ఎరుపు, నారింజ, నీలం, పసుపు రంగులు అంటే పిల్లలు ఎగబడతారని తేలింది. ఈ విధంగా ఫలితాలు ఉత్పత్తి రంగాన్ని పెంపొందించడానికే గాక పిల్లలకు పరిపడు ఆట వస్తువులు తయారు చేయడానికి కూడ ఉపయోగపడతాయి.

పశ్చిమజర్మనీలోని ఎస్సెన్ నగరంలో రంగులను గూర్చిన మానవ తత్త్వ పరిశోధనా కేంద్రం ఒకటి నెలకొల్పేరు. ఈ కేంద్రంలో జరిపిన పరిశోధనలను బట్టి పిల్లల్ని ఆకర్షించేరంగులు ఊదా, ఎరుపు, నారింజ, నీలం, పసుపు అని తేలింది. అయితే - వీడు సంవత్సరాల మధ్య వున్న మూడునందల మందిపిల్లలకు అనేక రంగులు ఉన్న బోర్డును చూపిస్తారు. ఆ పిల్లలు వారికి నచ్చిన రంగును ఎంచి చెప్పాలి. తెలుపు, బూడిదరంగు, బ్రౌన్, పసుపు అంటే పిల్లలకు ఏగిలింపు. పరిశోధనలో పాల్గొన్న పిల్లల్లో సూటికి ఏడుమంది ఆకుపచ్చ అంటే వారికి ఇష్టమని చెప్పేరు. ఆట వస్తువులను రూపొందించడంలో ఈ ఫలితాలు భాగా ఉపయోగపడతాయి. చిన్న పిల్లలు బడులలో రంగులు ఉపయోగించాలన్నాకూడా ఈ ఫలితాన్ని ఉపయోగించవచ్చును. జర్మనీలో ఒక చిన్న పిల్లల బడిలో ఒక వింత సంఘటన జరిగింది. పంతు మ్మ బ్రౌన్ రంగు దుస్తులు ధరించిన రోజు ఆమె దగ్గరకు పిల్లలెవరూ చేరేవారు కాదు. అంటే పిల్లలకు బ్రౌన్ అంటే తగిన ఏగిలింపు అన్న మాట. మళ్ళీ ఆ పంతులమ్మ జాగ్రత్తగా అందమైన రంగుబట్టలు వేసుకున్నప్పుడు పిల్లల అమెమట్టూ యాగాలు వాయి.

బయో వృద్ధుల్లో రంగులు మోజు మారుతుంది. వాళ్ళకు రంగులంటే పెద్దలు ఏగిలింపుకుంటారు. పైగా మనుషుల ఏగిలింపుకు తోడు పసుపు, ఉళ్ళినవాళ్ళు ఇష్టపడ్డం ఒక విడ్డూరంగా కనబడుతుంది. ఇంతకీ పెద్దవయస్సులో ఉన్నవారికి మందర రంగులు అంటే మహా ఇష్టం.

రంగుల్ని గుర్తించేది కళ్లే కాదు వాడీ మండలం కూడ పాలు పంచుకుంటుందని రంగుల తత్త్వ పరిశోధనా కేంద్రంవారు పరిశోధించి తేల్చి చెప్పేరు. ఇందుకుగాను అనేక రంగులు పూత పెట్టిన గదిలోనికి దృష్టిపూర్తిగా లోపించిన అంధుల్ని తీసుకు వెళ్ళితే వారికి ఏది ఇష్టమో, ఏది అయిష్టమో చెప్పేరు. వారు స్పర్శ జ్ఞానం వల్లనే గుర్తించి రంగుతేల్చి చెప్పగల్గేరట. మానవాళిపై రంగులకున్న ప్రబలమైన ప్రభావం ఇటీవలనే గుర్తింపబడినది. గృహ నిర్మాణంలో సంహారం సుఖప్రదంగా గడపటానికి అనుభవగాను, ఉత్పత్తి రంగంలో ఫ్యాక్టరీలను రూపొందించేటప్పుడు మనోరంజకమైన రంగులు వాడితే కార్మికులు వస్తూత్పత్తిని ఇతోధికంగా పెంపొందింపజేయడానికి రంగుల విషయంలో తేలిన ఫలితాన్ని వినియోగిస్తున్నారు. కార్ఖానాలలో పనిచేసే ప్రదేశానికి, యంత్ర పరికరాలకు కాకుండా రంగులు వేస్తే పనివారు మరింత పుత్సాహంతో పనిచేసి రక్షణ మాటికి ఇరవై శాతం తగ్గిపోతుందని తేలింది. పశ్చిమజర్మనీలో ఐదిట్లు ఉత్పత్తి చేసే ఒక ఫ్యాక్టరీ అక్కడలాగ ఈ ఫలితాన్ని పాటించి మూడు నెలల్లోనే ఆరు శాతం లాభం రూపొందుతారనడంలో సందేహం లేదు.

శ్రీ ప్రహరి

మృత్యువుపై విజయం

నోర్వేజియా నగరంలోని ఏడెర కేంద్ర చికిత్స వైద్యశాలకు చెందిన ప్రొఫెసర్ వాలెంటిన్ కుఖోవ్ కు అలెగ్జాండర్ బోర్కాలేవ్ అనే ఒకరోగి దక్కిపోయాడని తెలిసింది. అతడు పెద్దపేగులో పుండుతో బాధపడుతూ కన్నాడు. దక్కిపోయిన రోగిని వెంటనే ఆపరేషన్ థియేటరుకు తీసుకొని రక్తనిక్షేపణ కలుపడం ఆయనకుండే ఉచ్ఛాపనిశ్వాసక్రియలను ప్రేరేపించే యంత్రాలను ఉపయోగించి రోగికి తిరిగి ప్రాణం తెప్పించాడు.

క్లినికల్ మరణస్థితిలో వున్న వారిని మళ్ళీ బ్రతికించటంలో సోవియట్ వైద్య విజ్ఞాన శాస్త్రవేత్తలు మరి విజయాలు సాధించారు. ఇందుకు మాస్కో విజ్ఞాన శాస్త్రవేత్త విగోర్స్కీ రూపొందించినపద్ధతి ముఖ్యమైనదిగా నున్నది. క్లినికల్ మరణమే గాక, మరణస్థితి యింకా దూరం పోయినవానిని బ్రతికించటానికి కూడా సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్తలిప్పుడు కృషి చేస్తున్నారు.

అజ్ఞాత మేరకు భూకంపం

పంచభూతాలకు రాచరికాలు సయదు కాసిందాడని పురాణాల గాథ. కాని నేడు సోవియట్ శాస్త్రజ్ఞులు అనేక విషయాలలో ప్రకృతిని శాసిస్తున్నారు.

కాస్పియన్ సముద్రంలోగల్గిన కాలంలో, కృత్రిమంగా భూకంపం తెప్పించబోతున్నారు. ఈ భూకంపాలకు నిమంగా నిర్మించిన ఇళ్లు గురి అవుతాయి.

ఈ భూకంపాలు కల్గించడంలో ఉద్దేశం, భూకంపాలకు వివిధ రకాల ఇళ్లు ఎలాతట్టుకోగలవో పరీక్షించడమే.

మామూలు ఇటిక రాతితోకట్టే ఇళ్లు, ప్రిఫాబ్రికేటెడ్ (ముందుగా నిర్మించిన భాగాలను సమకూర్చుటతో కట్టే, ఇళ్లూకూడా, ఈ పరీక్షలకు గురి అవుతాయి.

జాగ్రత్తగా వేసుకొన్న పథకం ప్రకారం ఈ "భూకంపాలను" కలుగచేస్తాయి. 112 టన్నులనుండి 200 టన్నులదాకా పేలుడు పదార్థాలు ఉపయోగించి ఈ భూకంపాలు కల్గిస్తారు.

ఈ ప్రయోగాలన్నిటికి పూర్తిగా ఫిలిమీస్తారు.

భారతదేశంలో గుత్త పత్రికల ప్రభావం

జాతీయత, దేశభక్తిలో పుట్టిపెరిగిన పత్రికా పరిశ్రమ గొలుసుపత్రిక యజమానుల కైవసం

మన జాతీయ పత్రికారంగం గుత్తవ్యాపారి సంస్థల ధృతరాష్ట్ర కౌగిలికి క్రమంగా లోనౌతూ, జాతీయ ప్రయోజనాలకు, భిన్నమైన మార్గంలో యెలా పాగుతూవుందో ప్రముఖ పాత్రికేయులు శ్రీ హెచ్. డి. మాలవ్యా సోషలిస్టు కాంగ్రెస్‌మన్ అనే పత్రికలో వ్రాసిన ఒక వ్యాసాన్ని విశాలాంధ్ర పాఠకులకు సంక్షిప్తంగా అందిస్తున్నాం.

మన దేశంలోని గుత్త పెట్టుబడిదారీ పత్రికారంగం పెద్దగాలపడే, తనపంతు చిత్ర విచిత్రపూరిత నైజాన్ని యిటీవలి కాలంలో బాగా బట్టబయలుచేసుకుంది. స్వతంత్ర భారతావతరణకు, పోటీ మన ప్రధాని నెహ్రూ, ఇంకా అనేకమంది దేశభక్తులు, జాతీయ ప్రజల కాలంలోనూ, అటు తదుపరి దశలలోనూ పొందించిన జాతీయ సుసంస్కారాలూ లన్నింటినీ యిటీవలి కాలంలో యీ గుత్త వ్యాపారుల పత్రికలు సమాధి చేస్తున్నవి. మన జాతీయ జీవనాని కెదురవుతున్న యీ సవాలును రెండిందిగల్గి లేకే మనం స్వతంత్రులంగా, స్వేచ్ఛాప్రియ పౌరులంగా మనగలం

గత కొద్ది సంవత్సరాల్లోనూ మన ప్రజల్లో పత్రికల పట్ల ఆసక్తి చాలా పెరిగింది."

1947 కు పూర్వం మన దేశంలో పత్రికలు చాలా తక్కువగానే వుండేవి. అక్షరాస్యత, హెచ్చుభాగం, విదేశీ పాలకులకు, వారి విధానాలకు అడుగులకు మడుగులూ త్రేదిగానే వుంటూ వుండేవి. రాజకీయ రంగంలో చురుకుగా పనిచేసే కార్యకర్తలంతా జాతీయ అంతర్జాతీయ వార్తలన్నింటికోసం వాటి పైనే ఆధారపడక తప్పేదికాదు.

ఈ దుస్థితిని తొలగించేటందుకు, మన జాతీయోద్యమంపట్టు, మన ప్రయోజనాల పట్ల బద్ధవిరుద్ధంగా వున్న యీ పత్రికల ప్రచారాన్ని యెదిరించేటందుకు మన జాతీయ జీవనంలోని ప్రముఖులు తమ స్వంత పత్రికలు కొన్నింటిని ప్రారంభించారాయ. జాతీయవిత మహాత్మాగాంధీ ప్రారంభించిన యంగ్-ఇండియా, తీవ్ర జాతీయ వాదాన్ని ప్రచారం చేసిన తిలక్ మహాశయుని కేసరి, లాలాలజపత్ రాయ్ ఇండిపెండెంట్ యిండియా, పండిట్ మదన్ మోహన్ మాళవీయ ప్రారంభించిన హిందుస్థాన్ టైమ్స్ మొదలయిన పత్రికలన్నీ యీ కోవకు చెందినవే. ఈ ప్రముఖులకు తమ పత్రికల నిర్వహణాంశాలు మరియిన చిత్రకు లక్ష్యం జాతీయ ప్రయోజనాలపట్లఅదండలమైనవారిదీక్ష, ప్రజాస్వామ్య ప్రభోగమనం లాంటి మహోన్నత ఆశయాలే వీరికి పూర్తిగా వుండేవి. అంతకుమించి వారి పత్రికలకు మనలాంటి లాభాపేక్షగాని, పెద్ద పెట్టుబడుల బంధాలుగా వుండేవి కావు.

జాతీయ పత్రికారంగంలో ప్రముఖులుగా పేరొందిన అబ్బులా బ్రెల్వీ (బ్రాంబాయి క్రానికల్), స్వర్గీయ శ్రీ సదానంద్ (ఫ్రీప్రెస్ జర్నల్స్) లాంటి వారంతా యీ తరానికు చెందిన వారే!

ఈ దశలోనే శ్రీ కస్తూరి లాల్ నెహ్రూ ప్రోత్సాహంతో ప్రారంభించబడి, కోటంరాజు రామారావు, యం. చలపతిరావు గార్లవంటి ప్రముఖుల సంపాదకత్వాన నేషనల్ హెరాల్డ్ పత్రిక జాతీయోద్యమ ప్రచారాని కెంత గానో తోడ్పడింది.

దానిలో యేఒక్క పత్రికకూడా పెట్టుబడి దగ్గర ఆర్థిక భద్రతగానీ, అధికాదాయ ప్రాపుగాని లేకపోయినా, చక్కగానే అభివృద్ధి అయినవి. 1947-లో వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రి వర్గాలేర్పడిన దశనుండి రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైన 1939సంవత్సరం వరకు దశలో యీపత్రికలు కొంతవుంజుకున్నవి.

ఈ దశలోనుండే ప్రజల్లో అక్షరాస్యత పెరుగుదల, పట్టణ జనాభా పెరగడం, ఆదినుండి జాతీయోద్యమానికి పట్టుగొమ్మలుగా వున్న కులశాస్త్రాలు, బొంబాయిలవంటి పెద్దపెద్ద పట్టణాలు పెంపొందడం, అచుపనిలో అభివృద్ధి కరమైనపరిణామాలు కేంద్రరూపొందటం, యివన్నీ మన పత్రికా పరిశ్రమ అభివృద్ధి కంతగానో తోడ్పడ్డాయి. జాతీయ చైతన్యం పెరగడంతో మనదేశం అంతర్జాతీయ రాజకీయ రంగంలోనూ కొంత పేరు ప్రతిష్ఠులతో స్థానాన్ని సంపాదించుకోగల్గడంతో ఎప్పటికప్పుడు దేశ విదేశ వార్తల తెలుసుకోవాలనే మన ప్రజల జిజ్ఞాస, పెంపొంద జొచ్చింది. ఈ పరిణామాల్లో కూడా మన పత్రికల ప్రభోగమనానికి బాగా తోడ్పడినవి.

రెండవ ప్రపంచయుద్ధం సమాప్తి చెందే వరకు ఈ విషయం యెంతో స్పష్టంగా తెల్లడయింది. పాఠకుల సంఖ్య బాగా పెరిగింది. విశ్వవిద్యాలయ విద్యార్థులు మొదలు, రాజకీయ కార్యకర్తల మండి సాధారణ మధ్యతరగతి కుటుంబాల వరకూ పత్రిక నిత్య జీవితావసరంగా అంగ్ల దినపత్రికలు, మళయాళ మనోరమ (కేరళ), మాతృభూమి (కేరళ), కేసరి (మహారాష్ట్ర) చెందినవి.

1959 లో యీ తెగ పత్రికల సంఖ్య 38 నుండి 1960 లో 42 కు, ప్రతుల సంఖ్య 15 లక్షల నుండి పదిహేడున్నర లక్షలకు పెరిగింది.

పెద్ద పరిశ్రమాధిపతుల ఆధ్వర్యాన నడిచే పత్రికలబాదిని దొడిపింది కొంత వరకు నిలువరగల్గుతున్న ఈ పత్రికల స్వతంత్ర, పోషిత్వ భావాలకు కలిగిన పత్రికారంగానికి అంతగా వారికరంగా వ్యవహరించడంలేదని చెప్పవచ్చు.

గొలుసు పత్రికలు

మన జాతీయ పత్రికా పరిశ్రమకు ప్రమాదం దోస్తుదుతున్నది. ప్రధానంగా గొలుసు తరగతిపత్రికలనుండే వివిధభాషలలో, వివిధ కేంద్రాలనుండి ఒకే పాత్రికా ప్రచురణ సాగించడమంటే పెద్ద ఆర్థిక వనరులు, నిర్వాణమూ అవసరం. ఆ పనిచేయగల వారు పత్రికారంగాన్ని గుత్తగొన తలరుపుల్లో అందుకు కృషి చేసే పెద్ద పెద్ద పారిశ్రామికులు మాత్రమే.

ఆనుకుండి పత్రికారంగంలో పరిచయమున్న వివిధ ప్రముఖులు, సంస్థలు ఈ పరిణామం మన జాతీయ ప్రయోజనాల కెంత విఘాతంగా వుంటుందో కొన్ని చెబుకూ ఆందోళన చేస్తున్నా, యిది నిరాఘాటంగా సాగిపోతూనే వుండటం ఆందోళనకరం.

1956 - 1960 సంవత్సరాల మధ్య కేవలం అర్థ దశాబ్దం కాలంలోనే, మన దేశంలో గొలుసు పత్రికల నిర్వహించే సంస్థలు 9 నుండి 17 కు పెరిగినవి. ఇవి ప్రచురించే పత్రికలసంఖ్య 62 నుండి 103 కు, ప్రతులసంఖ్య పదమూడున్నర లక్షలకు కొంత పైగానూ పెరిగింది.

వాటి ప్రతుల సంఖ్యనుబట్టి చూస్తే, కేవలం 8 గొలుసుసంస్థలే మొత్తం 41 పత్రికలను అచ్చుపుస్తకానికి తెచ్చుకున్నట్లు 15.78 లక్షల ప్రతులను గుత్తగొన్నట్లు వున్నదనుతుంది.

ఈ తెగకు చెందిన 8 గొలుసు సంస్థల పత్రికలు, వాటి ప్రతులసంఖ్య యీ మూసులు దేశంపై మొత్తం పత్రికారంగాన్ని తమఆధీనం పంచిపీ చేసేసుకున్నాయి. ఆ యా ప్రాంతాలలో తమలోతాము పోటీ పడుతూ వాటి పాయాలు ఒప్పగూడినవి. ఉత్పత్తి ఖర్చులు తగ్గడం, హెచ్చు వ్యాపార ప్రకటనలను చౌకగా ప్రకటించగల్గడం వీరికి సాధ్యపడింది. బహుళ ప్రచురణలు గల పత్రికల గ్రూపులు, గొలుసుకట్టు పత్రికలు ఈ దశలోనే ఆవిర్భవించాయి.

ఈ విధంగా ఒకటో రెండో పత్రికలను, దేశ జాతీయాభిమానియో తన స్వంత బాధ్యతపైనో లేదా కొందరు అభిమానుల సహకారంతోనో నిర్వహించే దశను దాటి పత్రికా పరిశ్రమ అత్యంత వ్యాపారంగా రూపొందనారంభించింది. యుద్ధ కాలంలో కోట్లు లాభాలు ఆర్జించిన పరిశ్రమాధిపతులు, వ్యాపారులు ఈ పరిశ్రమ లాభదాయక పరిశ్రమవైపు ఆకర్షించబడ్డారు.

బహుళ ప్రచురణలు

ఒకే భాషలో వేర్వేరు ప్రాంతాల నుండి వెలువడే బహుళ ప్రచురణలు ప్రతుల సంఖ్య 1958 లో కేవలం 2 లక్షలుండగా 1960 కల్లా 12.85 లక్షల ప్రతులకు పెరిగింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, ఆంధ్రప్రభ, సండేస్టాండర్డ్, స్క్రీన్ మొదలయిన గోయంకా పత్రికలు, టైమ్స్ ఆఫ్ ఇండియా, నవభారత్ టైమ్స్ లాంటి దాల్మియా పత్రికలు, స్టేట్స్‌మన్ వంటివి యీ తరగతికి చెందినవే.

1960 సంవత్సరాని కల్లా, ఈ తెగకు చెందిన 8 బహుళ ప్రచురణలు దేశంలోని కేవలం మూడు పారిశ్రామిక కుటుంబాల పరమైనాయి. విడుదలయ్యే మొత్తం ప్రతుల సంఖ్యలోనూ 10 లక్షలకు పైగా అంటే యీ తరగతి పత్రికల ప్రతులలో 73 శాతం వారికి దత్తమయినవి. మిగిలిన 25 శాతం మాత్రం 15 మాత్రం బహుళ ప్రచురణా సంస్థలకు మిగిలింది. పెద్ద పరిశ్రమదాయల కాగలిగి చిక్కకుండా దూరంగా వుండి పోయిన వారిలో విశ్వమిత్ర (హిందీదైనిక) తంతి (తమిళం) 'మాతృ' లాంటి జాతీయ పత్రికలకు వీరి పోటీ చాలా తీవ్రమైంది.

గ్రూపు పత్రికలు

ఒకే ఒక వ్యక్తిగాని, సంస్థగాని యాజమాన్యం వహిస్తున్న, ఒకటికిమించిన పత్రికలన్న యీ తెగకు హిందూ (మద్రాసు), ఫ్రీప్రెస్ (బొంబాయి) వంటి స్వతంత్ర అభిప్రాయాలు గల్గిన పత్రికల పెరుగుదల నిల్చిపోయినట్లు భావించరాదు. వాస్తవానికి హెచ్చు పత్రికలను తమ చేతిలో పెట్టుకోగల్గినది కూడా యీ సంస్థలేనని దుర్గాదాసు పేర్కొన్నారు.

దేశంలోని కొన్ని ప్రముఖ దినపత్రికలపై ఆధిపత్యం వహిస్తున్న టైమ్స్ ఆఫ్ ఇండియా కంపెనీ 1957-60 మధ్యలో 62 శాతం ప్రతులను హెచ్చించుకున్నది.

ఇక మూడవ తెగకు చెందిన దేశపు ఆర్థిక రంగంలోని గుత్తవ్యాపార సంస్థలు, బిర్లాలవన్నారకి విషయం జగద్విదితం.

ఈ పెద్ద గొలుసు పత్రికల యజమానులు దేశంపై మొత్తం పత్రికారంగాన్ని తమఆధీనం పంచిపీ చేసేసుకున్నారు. ఆ యా ప్రాంతాలలో తమలోతాము పోటీ పడకుండా కట్టుపరిస్థితిని మరింత వివరించగలము.

పత్రికల పేరు	ప్రారంభించిన సంవత్సరం	1939 ప్రతుల సంఖ్య	1960 ప్రతుల సంఖ్య
ఇంగ్లీషు:			
టైమ్స్ ఆఫ్ ఇండియా	1838	51,481	1,58,954
స్టేట్స్‌మన్	1875	51,443	1,09749
హిందూ	1878	85,496	1,20,866
భాషా పత్రికలు:			
ఆంధ్రపత్రిక	1914	8,635	47,072
స్వదేశ మిత్రన్	1880	18,700	44,503
హిందుస్థాన్	1936	8,144	60,899

1956-60 సంవత్సరాల మధ్య ఇంగ్లీషు, యితర భాషా పత్రికల సంఖ్య 8,050 నుండి 4,671 కి పాటి మొత్తం ప్రతులసంఖ్య 10 952 లక్షల నుండి 14,993 లక్షలకు పెరిగింది.

అభివృద్ధిపొందిన పాశ్చాత్యదేశాలలో పోల్చినట్టికి ప్రతి శాతం జనాభాకు పత్రికల ప్రతులసంఖ్య చాలా స్వల్పంగా కన్పించినా, యీ దశలో యింగ్లీషు పత్రికల ప్రతుల సంఖ్య కట్టిపడియింది. ఇతర భాషా పత్రికల ప్రతుల సంఖ్య కూడా గణనీయంగానే పెరిగింది.

యుద్ధకాలంలో న్యూస్ ప్రింటు కొరత లాంటి ఆటంకాలవల్ల క

కథానిక

అంతరం

'కరుణ'

"లేయ్ రిక్షా"

"అయ్యా...వత్తున్నానండి"

రిక్షా అక్కడివరకూ లాక్కొస్తేనే పత్తిగాడు. ఉదయంనుంచీ కడుపులో ఏం పడలేదు. ఆకలిగావుంది వాడికి.

"పొద్దుట్నుంచీ గౌంజిలేదు"

"త్వరగా రారా..."

"దీస్టల్లి సిగ్గోరి ... యింకా యీబాబ్నాప్పి అట్టాగే వుండది ...అయ్యా... అయ్యా...ఎక్కండిబాబూ"

"కోర్టుదగ్గర కేం కావాలి?"

'తమకి తెలియన్దేనుంది బాబయ్యా!'

'అర్నీ కుదరన్. కరక్టుగా ఓమాట కిప్పు!'

'పన్నెండన్నా లిప్పించండి.'

'పూర్నీ ?!'

'అవునండీ...మార్కెట్ కాడ్నుంచి కూప్పొవలా యివ్వకపోతే ఎట్టాగండీ?'

'ఇక్కడ్నుంచీ ... కోర్టు కూ పన్నెండన్నాలివ్వాలా!' నిర్లక్ష్యంగా అన్నాడా పెద్దమనిషి.

"పర్రండిబాబూ...పూకోండి,పదన్నా లిప్పించండి."

"ఉహుఁ...మూణ్ణాలిస్తాను. ఇష్టమైతేరా. లేకపోతే మా ఇష్టం!" అదయినా నీకుగనుక యిస్తున్నాను అన్నధోరణిలో అన్నాడా వ్యక్తి ప్రక్కనున్న మనిషి వైపు చూస్తూ.

'అంతే....యింకేం రా నీకూ! కూడ్నాలు చాలదూ!" అన్నాడు ప్రక్కనున్న పొగరోటుపల్లెటూరి మనిషి కొండట చేరూదిన ఆయన్ని పమర్థిస్తో.

'రాకేం బాబూ'

'సల్లే కుబ్బున్నా...మరొక్క నిమిషంలో పిటీబస్సొస్తూంది వుండు. అందులోకే పోదాం.' పొగరోటు పల్లెటూరు మనిషిని సముదాయించి, పత్తిగాడికి ఓ నిర్లక్ష్యపు చూపు విసిరేడాక్కడ్కి.

పత్తిగాడు గుండె చివుక్కుమంది.

దీస్టల్లి సిగ్గోరి...తమ చిటీబస్సులోటి. కంపేత్తన్నయి...

యీ చేరంకూడా పోతే ఎట్టా! అనుకుని రాత్రియన్నంలో పడ్డాడు.

పిటీబస్ ఎక్కడానికున్న పెద్దమనిషికి తెలుసు. పిటీబస్ ఇంకెంతసేపటికి వచ్చేదీ, వచ్చినా అందులో ఎంత స్థలం వుంటేదీను.

'పరే... ఆకరిమాట... అర్నాలిప్పించండి...' యివ్వకపోతే వెళిపోతాన్నన్న ధోరణి కనబరుస్తూ, రిక్షా వెనక్కి తిప్పుకూ అడిగేడు పత్తిగాడు-గతిలేక.

'అయిదణాలిస్తానబ్బీ..' యింకా చేర కూడుకున్నాడు. కిస్సుకున్నాడు పత్తిగాడు-సహనాన్ని చచ్చి కడుపులు కాల్చేపే ఆకలి, వాడి ఆడదానికి జ్వరం అన్న జ్ఞాపకం, కాలునొప్పి, వాడి సహనాన్ని కంపేశాయి.

'పల్లండీ అచిటీ బస్కొక్కద్దురూ..'

రిక్షా పూర్తిగా వెనక్కి తిప్పేడు.

చేరకూడిన పెద్దమనిషి రిక్షావాళ్ళం కర్నీ కలిపి మనసులో తిట్టుకున్నాడు. పత్తిగాడు వెళిపోతున్నాడు.

"అరేయ్ ఆగరా...ఆగు...ఈ చెధ పూల్నోళిక్షావాళ్ళతో మాట్లాడలేం ... తిప్పు తిప్పు..."

యిద్దరూ రిక్షా యెక్కి-పల్లెటూరి పొగరోటు మనిషికి దిగులుగా వుంది. 'యెంత డబ్బా, కోర్టులకీ, ప్లీడర్లకీ, ఎగ్జామినర్కీ ప్లీడర్లకీ చాలడంలేదు. ఇంకా ప్లీడరు గుమాస్తాల అల్లుళ్ళకూడ ఎక్కడ మేపేది...యీ కాస్తదూరం నడవలేదూ? చెధ పోయీకాలం. యిక్కడ్నుంచి యిక్కడికి రిక్షా...రిక్షా కావాలి..." అనుకుంటున్నాడు. అతడికి మంటగా వుంది.

పత్తిగాడికి కోపంగా వుంది.

ఒళ్ళుడికి పోతోంది.

కడుపు కాలిపోతోంది.

పొద్దుట్నుంచీ గౌంజలేదు.

నిన్నట్నుంచీ చేరంలేదు.

'పేగంతా పోసేరా బాయిగా కోట్టుకు పేకుబుపోతోంది.

'ఆఁ...అర్నాలిత్తాయ - అరిజెంట్ గా యెల్లాలి.' గొణుక్కున్నాడు పత్తిగాడు కొప్పెడుతున్న కాలిని లెక్కచేయకుండా వుండాలని ప్రయత్నిస్తూ.

రిక్షా తాపీగానే పోతోంది.

'ఓరి తండ్రీ నిన్నేగ్రా బాబూ. కాస్తంత త్వరగా పద. సమయానికి హాజరుపోతే కొంపలంటుకుంటాయ్.' లబోదిబో మన్నాడు పల్లెటూరి పొగరోటు మనిషి.

ఓ రిక్షా పత్తిగాడి రిక్షా ప్రక్కనుండి రయ్యని దూసుకుపోయింది. 'అలా పోనివ్వరా' మొదట చేరూదిన పెద్దమనిషి జ్ఞాపించాడు.

పెత్తిమీద ఎండ చుర్రుమనిపిస్తోంది.

'ఆఁ' నిర్లక్ష్యంగా అన్నాడు పత్తిగాడు.

కాలు నొప్పి.

"యేదో బాస్పత్రి. కూసీవ్రంగు నీల్లేసి దిగేత్తారంతే ... ఘూత్తి ..." గొణుక్కున్నాడు పత్తిగాడు.

కాల్లెక్కు పెట్రోలు బంకుదగ్గరకు చింది రిక్షా.

రిక్షా తొక్కటం ఆపి దిగేడు పత్తిగాడు.

"ఊఁ...యేంకవ్వింది?" పొగరోటు పల్లెటూరిమనిషి అడిగేడు.

"యిదంతా అప్పండీ ... లాగాల" సనుకున్నాడు. "ఇదో ఆలస్యం" విసుక్కున్నాడు పల్లెటూరు పొగరోటు మనిషి.

'ఆఁ...అర్నాలిత్తా నగానీ...' గట్టిగా అని అర్థోక్తిలో ఆపేశాడు - పత్తిగాడు.

'యింకెత్తిస్తారా నీకు!' ధాష్టీకంగా అన్నాడు రెండో పెద్దమనిషి.

మామూలు పొటుకు వాండీ ప్రస్తావన చేసేదుపత్తిగా దు 'ఇంకో బేడ్డబ్బులన్నా యిప్పించండీ'

'ఆఁ...?'విరుచుకుపడ్డాడు. ఇంచాటి పత్తిగాడి గమనానికు చివుక్కుమన్న పొగరోటు మనిషి. అతడికి ప్రపంచమంతా అలగలయుంగా కనిపిస్తోంది. అడుగేస్తే డబ్బు. తీస్తే డబ్బు. కానీ గ్లారాఫీసు లేడితే బంగ్రోతులకు మామూళ్ళు. పెట్రోల్బంకుపీసు కాలే గుమస్తాల క్యాంటీన్. అర్డినెన్సు గారిదగ్గర కాళ్ళే అరటిపళ్ళ గెలలు...వీటిన్నింటిని కొనిలించుకోవడానికని ఏకంగా కోర్టుక్కే యమలాళ్ళలాంటి లాయర్లు, కింకర్లుల్లాంటి గుమస్తాలూ... మాటిమాటికీ లాయరుగారికి సిగరెట్లు, గుమస్తాగారికి దొక్కుటూలూ, సిగరెట్లు. (ఆయన మామూలుగా బీడీలే కాలుస్తాడు. కాని పార్టీల ఎదుటగా సిగర్ సిగరెట్లుతప్ప యింకోటి ముట్టడు-కాల్చడు) వీటన్నింటితోనూ భరించలేక పోతున్నాడాయన. పత్తిగాడి అభ్యర్థనతో మరి పళ్ళు నుండిందాయనకు.

'ఖర...యింకో బేడబ్బు లివ్వాలంట. డబ్బులు లేరగా పండుకున్నాయిరా...' అక్కసు తీర్చుకుంటున్నట్లు అనేశాడు.

'అలాగంటే ఎలాగండీ?' యాచనకు మరికాస్త దుయిఖతనం మిళాయించి అర్థించేడు పత్తిగాడు-చెవుటలు కక్కుకుంటూ కోర్టుకు వచ్చేవారికి పూర్తిగా అలుపిపోయేడం.

యిద్దరూ దిగేరు.

ఎండిపోయిన కరంలా వున్న పర్సు తీసి ఆరణాలు రెండు సాట్లు లెక్కపెట్టేడు పొగరోటు పల్లెటూరి పెద్దమనిషి - పత్తిగాడి కివ్వడానికి సంకిస్తూ దౌరూ.

యుద్ధపన్నద్ధుడౌతున్నాడు, డొక్కలో పంగామం జరుగుతున్న పత్తిగాడు.

'ఊఁ...తీసుకో' డబ్బులు యివ్వబోయాడు.

'అదేమిటండీ?' అన్నాడు పత్తిగాడు గిరగా.

'ఏమిటేమిటి? డబ్బులు రా' అన్నాడు యిలాంటి వాటిల్లో అనుభవం గల పల్లెటూరి పెద్దమనిషి.

దాహం, ఆకలి, కాలునొప్పి, అర్నీ మరిచిపోయాడు పత్తిగాడు.

'రండి బాబూ' సంతోషంగా ఆహ్వానించేడు.

రాజుబాబు రిక్షా ఎక్కేడు.

పత్తిగాడికి తెలుసు - పెద్దవారికి, అంటే డబ్బులున్నవారికి ఎక్కడికీ అని అడక్కూడదని.

రిక్షాహలుపాయగా లొక్కుతున్నాడు కాలు నొప్పెడుతోంది.

ఈలవేయడానికి ప్రయత్నిస్తున్నాడు.

రిక్షా సర్రున జారుతూ పెట్రోలు బంక్ దగ్గరకు వచ్చింది. రాజుబాబు యివ్వబోయే డబ్బుల్ని గురించి యోచిస్తున్నాడు పత్తిగాడు.

'నిన్నేరా...'

'బాబు...'

'ఇటు. కా. జి. హెచ్. కి పోనీ'

చెక్ పడింది - రిక్షా, పత్తిగాడి ఆలోచనలకీను - రిక్షా ఎడమవైపుకు తిప్పేడు పత్తిగాడు.

ఎదురుగా గుండె కారత్రించే అప్.

పత్తిగాడిలాంటి కాళ్ళ బ్రతుకుల్లో రేప్పు లాంటి అప్.

'ఆరి దీస్టల్లి పిరదరగా ... యకడకు కట్టేద్రా ఈ రోడ్డు?' మనసులో తిట్టుకున్నాడు పత్తిగాడు అమాయకంగా.

నీటు మీదనుంచి దిగేడు.

లాగడం ప్రారంభించాడు రిక్షాని.

తూలిపోయాడు ఆకల్తో. ఆపుకుని రెండుచేతుల్లో బలాన్ని పుంజుకుని లాగడం ప్రారంభించేడు.

కళ్ళు చీకట్లుకమ్ముకున్నాయి.

కళ్ళు విపరీతంగా చేడెక్కిపోయింది.

ఆవిర్లు చిమ్ముతోంది.

లాగుతున్నాడు.

విశ్వేశ్వరా కాఫీబర్క్స్ దగ్గరకు వచ్చేడు.

చెవుట కళ్ళల్లోకి దిగి మండుతున్నాయి.

ఆరిన చెదవులకు ఉప్పుగా తగుల్తోంది చెవుట.

ఎదురుగా నోరు తెరిచిన భూతం లాంటి నల్లని తారోడ్డు.

కరిగిన తారలోపడే కాళ్ళు పూడిరావడంలేదు.

మంట...

మంట...

ఆకలి మంట.

ఎదురుగా కాళ్లు వస్తున్నాయి.

అందులోంచి నమస్కారాలు వస్తున్నాయి.

రాజుబాబు అందుకుంటున్నాడు వాటిని ఒంటి చేత్తో.

కొడగట్టుక పోతున్న జీవాన్ని అరిచేతుల్లోకి లాక్కొని రిక్షా లాగుతున్నాడు పత్తిగాడు.

'ఊఁ...తీసుకో' డబ్బులు యివ్వబోయాడు.

అంతబాధలోనూ వాడికి గర్వంగా వుంది.

'రాజుబాబు లాంటోడు నా బండెక్కేడు' అదీ వాడి గర్వకారణం!

తుప్పున పుమ్మేశాడు పెదవుల్లోకి జారుతున్న చెవుటని.

రెండోవ్యక్తి ఏదో అన్నంటు పనున్నట్లు వెనక్కి తిరగకుండా లోనికి పోయాడు గబగబా.

"మరెంత యివ్వాలి? అపలెంతకు మాట్లాడుకున్నాం?

"మాటాడు కున్నాంలెండి...ఎంత కష్టమో, ఎంత దూరమో చూశాకగా."

పత్తిగాడికేసి చూడేసరికి ఎందుకో జాలివేసిందాయనకు. ఇంకో అణాకలిపి, ఏణ్ణాయా రిక్షాసీటు మీదపెట్టి 'తీసుకో' అనేసి ఆయన లోనికి నడవడం ప్రారంభించాడు.

ఆ డబ్బులు తీసుకుని ఒక్కసారి నిట్టూర్చేడు పత్తిగాడు. వెనక్కితిప్పేడు రిక్షా.

కళ్ళు తిరుగుతున్నాయి.

టీ త్రాగాలనుకున్నాడు.

ఏడు అణాలు...

టీ తాగేస్తే...ఇంకా ఆరణాలే మిగిలేది...

ఆలోచిస్తున్నాడు టీ త్రాగాలా వద్దా అని.

'ఒరేయ్' ఎవరో పిలుస్తున్నారు.

ప్రక్కకి తిరిగేడు.

రాజుబాబు!

'నక్కతోక తొక్కేవ్ రా పత్తిగా' తనని తానే అభినందించుకున్నాడు పత్తిగాడు.

వాడికి బలే గర్వంగా వుంది. అవును మరి...ఎప్పుడూ తగలబడేలాడే కాళ్లలో తిరిగే రాజుబాబు యీపొద్దు పత్తిగాడి రిక్షా ఎక్కబోతున్నాడు.

పత్తిగాడు ఇదంలో పడ్డాడు.

చేతిలోని డబ్బులకేసి చూచేడు.

ఎన్నో పూవాల్తో...

ఎన్నెన్నో ఆశల్తో...

మూడు అయిదు నయాపైసల కాసులని!

మరికొత్తవి!!.....

బావినుండి

—శ్రీ కడాన్ల వేమయ్య

ఎటుపోతున్నాడు మనిషి

—"కౌముది"

ద్రోంగరాళ్ళతో బ్రతుకులు
తూస్తున్నది నాగరికత!
ఇత్తడినే పుత్తడిగా, చూ
పిస్తున్నది సభ్యత!
మ్రింగ మెతుకులేక కృంగి
కృశిస్తుంది సౌజన్యం!
మతమదాంధ్య కులుముకున్న
మనోగహ్వరాలలోన
పట్టుపగలు తిరుగుతుంది
పక్షపాత హర్యక్షం!
మాటకు జీవం పోసిన
మహాకవికి విలువలేదు
ఉన్నత సాహిత్య శిఖ
రాధిష్ఠాత! అగస్త్యభ్రాత!
మాటలు కాకట్టుపట్టి
తప్పించుకు తిరగడం
రెప్పలతో దీపమార్చి
తెలియనట్లు నటించడం
రెండే! ఉన్నత విద్యలు!
ఉన్నతి కాంక్షించువాడు
అనుసరింపదగు రథ్యలు!
పూతమెరుగులేని నాతి
రాతియుగం నాటి కోతి
భయంగ్రీలు లేనినేత
భత్యఖర్చు లేని 'పేజ'
దొంగరాళ్ళతో బ్రతుకులు, తూ
స్తుంది నాగరికత!
ఇత్తడినే పుత్తడిగా, చూ
పిస్తుంది సభ్యత!

గ్రంథసమీక్ష:

వాస్తవాలు - ఆదర్శాలు

యూరోపులో తాత్విక చింతకు గ్రీసు కేంద్రం. గ్రీకు తాత్వికులలో ప్లేటో ప్రముఖుడు.

ప్లేటో సోక్రటీసు శిష్యుడు. ప్లేటో భావాలేవో, సోక్రటీస్ భావాలేవో విడదీయటంకూడా కష్టం.

సోక్రటీసు వ్రాసిన గ్రంథాలేవీ లేవు. ప్లేటో గ్రంథాలన్నిటా సోక్రటీస్ మనకు కనిపిస్తాడు.

జ్ఞానులువారు గీతను శ్రీకృష్ణుని పరంగా చెప్పినట్లు, ప్లేటో తన గ్రంథాలన్నింటి, ముఖ్యంగా ఆదర్శరాజ్యాన్ని సోక్రటీసు పరంగా రచించాడు.

గ్రీకుల దృష్టిలో రాజ్యమే మానవ సర్వస్వం. వ్యక్తిజీవితం, వివాహం, కుటుంబవ్యవస్థ సాంఘిక, ఆర్థిక రాజకీయ సైనిక విషయాలు; కళలు, కవిత్వం, తత్వశాస్త్రం, మతం మొదలైనవన్నీ ఈ గ్రంథంలో చర్చించబడినాయి. ఈ అంశాలన్నీ సర్వసమగ్రంగా, ఆదర్శంగా ఉండే ఆదర్శరాజ్యాన్ని గురించిన గ్రీకు భావనకు ప్లేటో ఊపులకు ఈ గ్రంథం ప్రత్యక్ష తార్కాణం.

ప్లేటో క్రీ. పూ 427-347 వాటివాడు. తన గురువైన సోక్రటీసు, పాలకవర్గ నిరంకుశత్వ ఫలితంగా విషపానం జేసి చనిపోయిన దుర్ఘటనకు ప్రత్యక్ష సాక్షి. అలాంటి గ్రీకు దేశంలో ఉండ నిష్టంలేక పిసిలీ పారిపోయి, అక్కడి రాజుకు ఆదర్శరాజ్య సిద్ధాంతాలు బోధించి, అవమానాలపాలై, బానిసగా విక్రయించబడి, చివరకు అతికష్టంమీద స్వదేశం చేరుకున్న తాత్వికుడు. తనజీవితంలో ఎలాగూ ఆదర్శరాజ్యాన్ని చూడలేనని నిర్ణయించుకుని, తనసిద్ధాంతాలను వ్యాప్తి చేయటానికే జీవితమంతా వెచ్చించినగురువు.

ప్లేటోది ఒకరకమైన సమిష్టి దృక్పథం. ఈ సమిష్టి సమాజంపై పెత్తనం మాత్రం ఆదర్శవంతులైన వ్యక్తులది. వారే తత్వవేత్తలు.

బాలబాలికలను కనటమే తలిదండ్రుల విధి. వెన్నెంటి వారి పోషణ బాధ్యతంతా ప్రభుత్వమేవహించాలి. 30 వ ఏట ఒకసారి, 35వ ఏట, 40వ ఏట మరొకసారి వారివారి శక్తిసామర్థ్యాలను పరిశీలించి ప్రజలందరినీ గ్రామికులుగా సైనికులుగా, తాత్వికులుగా విభజించాలి. ఆ పురుషులను, రూప, గుణ, సంపదలో సములైన స్త్రీలతో కలపాలి. ఆ వ్యక్తుల ఇష్టా ఇష్టాలకు ఇందులో ప్రమేయం లేదు. అలా కలిసిన సంతానాన్ని తిరిగి ప్రభుత్వమే పరంచేసుకుని తర్ఫీదు ఇవ్వాలి.

ఆదర్శ రాజ్యంలో కుటుంబవ్యవస్థకు, స్వంత ఆస్తికి స్థానం లేదు. వ్యక్తిపై సర్వాధికారాలు సమూహానివి.

వీరిలో తాత్వికులు ఉన్నతశ్రేణికి చెందినవారు. రాజ్యాధికారం వారిది.

"తత్వవేత్తలు పరిపాలకులైనా లేనో, లేక పరిపాలకులు తత్వశాస్త్రం అధ్యయనంచేస్తే నోతప్ప మానవులకష్టాలు గట్టెక్కవు" అని ప్లేటో సిద్ధాంతం.

వ్యాయామం, సంగీతం అందరూ అనివార్యంగా నేర్చుకోవాలి. శరీరదార్ఢ్యానికి వ్యాయామం, మానసిక వికాసానికి సంగీతం అవసరం.

శిశువులను శిక్షించరాదు. బాలి తలచిన వారి స్వభావాన్ని మార్చాలి.

వ్యాపారస్తులు-నిజాయితీ ఈ రెండూ పరస్పరం పొసగని విషయాలు.

సౌందర్యం, న్యాయం, ప్రేమ ఈ మూడూ అవిభాజ్యాలు.

కవిత్వాన్ని గురించి, సాహిత్యాన్ని గురించిప్లేటోభావాలుతురింతవిచిత్రంగా ఉంటాయి.

మానవులలోని మంచిని మాత్రమే సాహిత్యం చిత్రించాలి. చెడును ప్రదర్శించ కూడదు. దుర్మార్గులు సుఖపడుతున్నట్లు, సజ్జనులు కష్టాలుపడుతున్నట్లు వ్రాయరాదు. అలా వ్రాసిన హోమర్ వంటి ప్రాచీన కవుల గ్రంథాలలో అవాంఛనీయాలన్నిటి తొలగించాలి.

ప్రకృతిలోని ప్రతివస్తువును దేవునిగా ఆరాధించే మతం హీనమైంది. అలాంటి మతాన్ని బోధించే గ్రంథాలను నిషేధించాలి. ఏకేశ్వరోపాసనను ఆశ్రయించి నిత్యత్వాన్ని బోధించే గ్రంథాలనే రచించాలి.

ఇలా సాగిపోతాయి ప్లేటో ఊహలు.

ఈ ఊహలలో ఏ ఒక్క భావాన్ని ఆధునికులు ఆమోదించలేరు.

ఆదర్శ వ్యక్తుల పెత్తనం క్రింద సమిష్టి సమాజం అనే దృక్పథం నిరంకుశ శక్తుల పరిపాలనకు తాత్విక సమర్థన మాత్రమే. వ్యష్టి-సమిష్టి ప్రయోజనాల సమన్వయాని కిదిమార్గం కాదు.

కుటుంబ వ్యవస్థకు ఎట్టి ప్రాముఖ్యమివ్వని ప్లేటో దృక్పథానికి పురాణులు నాటి గ్రీకు సమాజంలోనే ఉన్నవని పిస్తుంది.

ప్రతిఒక్క గ్రీకు పౌరునికి పదిమంది బానిసల చొప్పున ఉన్న సమాజంలో ప్లేటో నివసించాడు. బానిస వ్యవస్థపై ప్లేటో భావాలు తెలియవు. కాని అతని శిష్యుడైన అరిస్టాటిల్ ఆ వ్యవస్థను సమర్థించాడు. ప్లేటో ఆదర్శరాజ్యంతా స్వతంత్రులైన గ్రీకు పౌరులకే తప్ప బానిసలకు కాదు.

గ్రీకులలో ప్రతి పౌరుడూ అనాడు సైనికుడే. ఏండ్ల తరబడి ఆయుధాలు చేత ధరించి దూరప్రాంతాలలో యుద్ధాలలో గడిపేవాడే.

సమాజంగా నాటి కుటుంబ వ్యవస్థలో స్త్రీ పాత్ర సైనికులను కనటం. అదేవారి పవిత్ర కర్తవ్యం.

ఈ వాస్తవంలో నుంచి ప్లేటో ఒక ఆదర్శాన్ని ఊహించాడు. తాత్వికులకు సైనికులకంటే ఉన్నత స్థానమివ్వడం, కుటుంబ వ్యవస్థనేకూడదనటం ఆ ఆదర్శం.

ఇదిఎంతో విడ్డూరంగానే ఉంటుంది. అందుకు మనం ప్లేటోను నిందించ నక్కరలేదు. నాటి సమాజ స్థితిగతులే అలాంటివి.

సౌందర్యం, ప్రేమ, న్యాయం అవి భాగ్యాలని ప్లేటోభావన.

సుందరమైన వస్తువును ప్రతివాడూ ప్రేమిస్తాడు. అందులో అన్యాయంలేదు. అది న్యాయమే.

ప్రేమ కేవలం శారీరకం కాదు. మానసికం కూడా. మానసిక ప్రేమ శారీరక ప్రేమ కంటే ఉన్నతమైంది. శరీర సంబంధం లేకుండానే మానసిక ప్రేమ ఏర్పడవచ్చు. ఈ భావమే 'ప్లేటానిక్ లవ్' పేరుతో వ్యాప్తి చెందింది.

సాహిత్యాన్ని సూర్యుడిచుట్టూ భూగోళం అయిన మూల సిద్ధాంతానికి అనుగుణమైనదే. బలహీనతలను కలిగించే ఏ భావమూ, మానవుని చెవిలో దూరరాదు. అతడు వినరాదు, కనరాదు.

తలుపులు కిటికీలు మూసిన వాతావరణంలో వ్యక్తుల ఆదర్శపురుషులు కాలేరు. యంత్రాలుగా మాత్రమే మారతారు. మానసిక భావాలు శక్తులన్నిటికీ పరిపూర్ణ స్వేచ్ఛావికాసాలు కలిగించేసమాజంలో మనిషులు ఔన్నత్య శిఖరాలందుకోగలరు. ఇది నేటి భావన. కాని ప్లేటో భావాలు వేరు.

ఇలా పరిశీలిస్తూ పోతే ప్లేటో భావాలలో చాలా కొద్ది మాత్రమే నిలుస్తాయి. ప్లేటో ఆదర్శాలు నేటికీ ఆదర్శాలుకావని చెప్పెందుకే ఈ సమీక్షలన.

ఒకటి నిజం. ప్రాచీన తాత్వికులు చేసిన పునాదులపై నేటి తత్వశాస్త్రం రూపొందింది. పునాదులు లేనిది సౌధంలేదు. అటి పునాదులలో అతి ప్రధానమైనది ప్లేటో తత్వశాస్త్రం.

ఈ గ్రంథం ఒక ప్రాచీన గ్రీకు విజ్ఞాన సర్వస్వం. చదువుతుంటే కావ్యంవలె, నాటకంవలె, తాత్విక గ్రంథంవలె, చరిత్రవలె ఒక్కొక్క పట్టున ఒక్కొక్క విధంగా కదుస్తుంది.

ఇట్టి ఉత్తమ గ్రంథాన్ని సరళమైన తెనుగులో అనువదించి రచయిత మన భావనకు గొప్ప సేవ చేశాడు.

—బలరామమూర్తి.

పిల్లల కథ:

ప్రగల్భాలు

ఎన్. నోసఫ్

ఒక చిన్న పొట్టి పెంచీ మీద కూచుని మిషూత్కా, స్తాసిక్ మాట్లాడుకుంటున్నారు. వాళ్ళు కేవలం మాట్లాడుకోవటంలేదు. ఒకరితో ఒకరు సరదాగా కట్టుకథలు చెప్పుకుంటున్నారు; ప్రగల్భాలలో ఒకరినొకరు మించాలని యత్నిస్తున్నారు.

"నీ వయసెంతరా?"అని మిషూత్కా అడిగాడు.

"తొంబై అయిదు. నీకో?"

"నాకు నూటనలభైతే. పెద్దట్లా నేను చాలా చాలా పెద్దవాణ్ణి తెలుసా? బోర్యామామలాగ. తరవాత చిన్నవాణ్ణయాను అన్నాడు మిషూత్కా.

"మరి నేను మొదట చిన్నవాణ్ణే, పెద్దగా పెరిగిపెరిగి, మళ్ళీ చిన్నవాణ్ణయిపోయాను. మళ్ళీ పెరుగుతాలే," అన్నాడు స్తాసిక్.

"మరి నేను పెద్దవాణ్ణిగా ఉన్నప్పుడు నడుంనీళ్ళ తడిపారకేనేవాణ్ణి," అన్నాడు మిషూత్కా.

"నేను సముద్రమే తడిసేవాణ్ణి!"

"ఇంతేనా? — సముద్రంట! నేను మహాసముద్రమే తడిసేవాణ్ణి!"

"నాకు ముందు ఎగరటం కూడా వాతనవు."

"ఏదీ? ఎగరు!"

"ఇప్పుడు కాదు మరిచిపోయాను."

"నేనే ఒకసారి సముద్రంలో ప్రాణం చేస్తుంటే సొరచేప పట్టేసింది. పిడికిలి పెట్టి దాన్ని ఒకగుద్దు గుద్దాను. అది కాస్తా నాతలకాయపట్టేసి కొరేసింది!" అన్నాడు మిషూత్కా.

"అబద్ధం!"

"కాదు, నిజం!"

"అయితే నువెందుకు చావలేదుమరి?"

"నేనెందుకు చావటం? ఒడ్డుకు తీసి ఇంటికొచ్చేశాను."

"తలకాయ లేకుండానా?"

"తప్పకుండా, తలకాయ లేకుండానే. నాకు తలకాయెందుకూ?"

"తలకాయ లేకుండా ఎట్లా నడిచావేం?"

"అట్లాగే నడిచాను! తలకాయ లేకుండా ఎందుకు నడవకూడదూ?"

"మళ్ళీ నీకు తలకాయెట్లా వచ్చిందీ?"

"ఇంకోటి మొలిచిందీ!

"భలేకోర!" అని స్తాసిక్ అనూయపడ్డాడు. మిషూత్కాన్ను పెద్ద కోతకొయ్యాలని వాడికి అనిపించింది.

"ఒకసారి నేను ఆఫ్రికాలో ఉండగా నన్ను మొసలి మింగేసింది.

"భలేకోర!" అన్నాడు మిషూత్కా.

"ఏమీ కాదు."

"మరి నువ్వు మళ్ళీ ఎట్లాబతికావు?"

"అది మళ్ళీ నన్ను కక్కేసింది."

మిషూత్కా ఆలోచనలో పడ్డాడు. ఎట్లాగైనా స్తాసిక్‌ను మించిన కల్పన చెయ్యాలి. ఆలోచించి, ఆలోచించి చివరకు వాడు, "ఒకసారి నేను వీధిలో నడుస్తున్నాను. ఎటుచూసినా ట్రాము లూ, కార్లు, లారీలూనూ అన్నాడు.

"తెలుసు, తెలుసు. ట్రాము నీమీద గా పోయిందంటావు. ఈ అబద్ధం యితరులకే చెప్పావు."

"అదంతా ఏంకాదు. నేనీకథ చెప్పలేదు."

"అయితే కానీ, కొనియ్యి!"

"అలావెళుతున్నాను, ఏదీ తగల్లేదు. అంతలోనే ఎదురుగా బస్సు. నేను దాన్ని గమనించక, దానిమీద కాలు వేసి పగలగొట్టేశాను.

"హా-హా-హా! ఏం కోతరా!"

"ఇది కోత కాదేకాదు."

"బస్సును ఎట్లా పగలగొట్టగలిగావురా!"

"అది చాలా బుల్లిది. బొమ్మబస్సు. దాన్ని ఎవరో బుల్లాడు దారంకట్టి ఈడ్చుకుపోతున్నాడు."

కాళ్ళపొదుగున ఉంచే ఇగోర్ అక్కడికి వచ్చి చెంచిమీద కాళ్ళు పక్కన కూచున్నాడు. మిషూత్కా, స్తాసిక్ చెప్పుకునే కబుర్లు విని, విని, "ఏమిటా దిక్కుమాలిన కోతలు! మీకు పిర్రలేదూ?" అన్నాడు.

"మేమెవర్నీ మోసపుచ్చటం లేదే

(మిగతా 6వ పేజీలో)



దురభ్యాసాలకులోనై, ధాతుపుష్టంచెంది దాంపత్య సౌఖ్యము అనుభవించలేక, శుక్రనష్టము, అత్యుష్ణము, ధాతుదౌర్బల్యము, నరములు బలహీనత, శరీర కృశత్వము, గలిగి అంగనరములు బలహీనతచెంది సన్నగిల్లినచో

అశ్వగంధాది తైలం

వాడండి: వీర్యవృద్ధి కలిగించు రసాయనం. సీసా రు 5/- పోను తపాలా రు 1-25 అదనం

వరకాశ్రమంపార్మసీ(ఫోన్: 2248)
గిడీపీడి - సత్యనారాయణపురం
విజయవాడ-3.

నాకాస్

నేటినుండి ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈ వ్యాధి నిర్మూలనకుగాను 30 సంవ త్సరాల పరిశోధనా ఫలితంగా లభ్యపరచుకొనబడి, పరమ హంస క్రియలను మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం. ఎంత పెంటిపట్టిన వ్యాధిగానూ తక్షణమే బాధ నివారింతకేయుటయేగాక కొంతకాలము వేసిన తిరిగి దూపెట్టదు.

కిలో రు. 8-75, పోస్టేజి ప్రత్యేకం

ఇండియన్ మెడిసిన్ హౌస్,
విజయవాడ-3.

జర్మన్ కథలు

అనువాదం:
డాక్టరు. వి. ఎస్. శర్మ

ప్రకాశకులు:
కెంచం పురుషోత్తమరావు,
కార్యదర్శి, భారత-జర్మనీ మిత్రమండలి.
14/41 ఆచారి వీధి, నెల్లూరు.

ప్రసిద్ధ జర్మన్ రచయితల ప్రాచీన కాలపు కథలను ప్రకటించి భారత-జర్మనీ మిత్రమండలివారు జర్మన్ కథా సాహిత్యాన్ని తెలుగు పాఠకులకు పరిచయం చేశారు.

ఇందులోని "బాలసేన," "క్లెన్జ్ బాలుడు," "జర్మన్ అబ్బాయి," అను కథలు ప్రపంచయుద్ధం జర్మన్ ప్రజా జీవితాన్ని, కుటుంబాలను ఎలావిచ్ఛిన్నం చేసిందో, తత్ఫలితంగా తలిదండ్రులను కోల్పోయిన దిక్కులేని అనాథబాలురు ఎన్ని అగచాట్లకు లోనయ్యారో చిత్రించుకొన్నారు. మూడో కథ అనాథ జర్మన్ బాలునికి రక్షణనిచ్చి, వాడి తుక్కుగుట్టలు నుండి కాపాడటానికి పారిస్ నగరవాసియైన ఫ్రెంచి తల్లిదండ్రుల ఆవేదనను, ఆపత్తిని, దీక్షను నిరూపించుతుంది. బాలురవ కథలో దివాలా తీసిన తుకూరును "రోజా" విదేశీయుల్లపడే బాధలను తెలుపుతుంది.

మొత్తంపై ఈ కథలన్నీ చిన్నపిల్లల జీవితంలో ఎదుర్కొన్న సంఘటనలను హృదయానికి హత్తుకునే విధంగా కళాత్మకంగా చిత్రించుకొన్నారు.

డాక్టర్ వి. ఎస్. శర్మగారి తెలుగు

(మిగతా 6వ పేజీలో)

ఆరోగ్యాభివృద్ధికై తీసుకోవలసిన తక్షణ కర్తవ్యము

పనిలో మీరు అలసిపోవటం...పనిచేయటానికి తగినశక్తిని పొందలేక పోవటం లేక జబుజబులతో బాధపడటం...లేక ఒకవేళ ఆహారంమీద ఇష్టంలేక పోవటం లేక మీరు తీసుకున్న ఆహారాన్ని సక్రమంగా జీర్ణంచేసుకోలేక పోవటం.

ఈపరిస్థితులలో మీరుగనుక రెండు చెంచాల మృతసంజీవనీలో నాలుగు చెంచాల మహాద్రాక్షారిష్ట (8 సంవత్సరాల నాటిది) తంపు వేసించిన మొదట మీ ఆరోగ్యం అతిత్వరితంగా అభివృద్ధి చెందును.

సాధనా ఔషధాలయ - ఢాకా
88, సాధనా ఔషధాలయ రోడ్
సాధనానగర్, కలకత్తా - 48

అధ్యక్ష డా॥ కోగేళ్ కుంద్రమోహన్
ఎమ్. ఎ ఆయుర్వేదశాస్త్ర.
ఎఫ్. సి. యస్. (లండన్)
ఎమ్. సి. యస్ (అమెరికా) బాగల్పూర్ కాలేజి మాజీ రసాయన శాస్త్రజ్ఞులు.

మృత సంజీవని
మహా ద్రాక్షారిష్ట
(8 సంవత్సరముల నాటిది)

కల

సినిమా లోకం



మార్చి మొదటివారంలో శ్రీ ఫిలింస్ విడుదలచేయనున్న ఎల్ వి ఫిలిమ్సు "అస్లీ - నక్లీ"లో దేవానంద్, సాధన

సినిమా పనివారి కనీస వేతనాలను ఖచ్చితంగా అమలుజరిపించాలి

ప్రభుత్వానికి ఆంధ్రరాష్ట్ర సినిమా ఉద్యోగుల సంఘ కార్యవర్గం విజ్ఞప్తి

సినిమా పనివారల కనీస వేతనాల చట్టాన్ని ప్రభుత్వం కట్టుదిట్టంగా అమలుజరుగునట్లు చూడాలని, దీని అమలుజరుపుటలో జరుగుతున్న లోటుపాటులను సవరించాలని కోరుతూ ఆంధ్రరాష్ట్ర సినీ ఎంప్లాయీస్ అసోసియేషన్ (విజయవాడ) ఒక తీర్మానం చేసింది.

తీర్మానంలో యిలా వుంది.

"ఏడో ఒక పాటలో సాధ్యమైనంత ఎక్కువకాలం యీ కనీస వేతనాల చట్టాన్ని అమలుజరుపకుండా తప్పించుకోవాలని కొంద యజమానులు ప్రయత్నిస్తున్నారు. 6-10-1948 నాడు జీవో ప్రకటన జరిగినప్పటినుండి యీ చట్టం అమలుకోసం పనివారు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. అధికారులు కూడా దీనిని అమలుజరిపించడానికి తగిన ప్రయత్నాలు చేయవలసివుంది. ఐనా కొందరు యజమానులు ఎప్పటినుండి, ఎలా అమలు జరపాలి అనే సందేహాలు కలిగిస్తున్నారు.

పనివారు ఉద్యోగ సదుపాయ విపరీతంగా ఉండటాన్ని అవకాశంగా తీసుకొని కొందరు యజమానులు పనివారిపట్ల కొత్త పద్ధతుల్లో ప్రవర్తించి, కొన్నిచోట్ల ఉద్యోగాలనుండి తీసివేసే సంఘటనలు కార్యవర్గం దృష్టికి తీసుకొని రాబడినవి.

తగిన విధమైన నిర్వచనాలు, ఒప్పందాలు, నివారింపబడాలంటే యజమానులు పనివారికి ఇవ్వవలసిన జీతాలు మరియూ దీని ద్వారా సంక్షేమ ప్రభుత్వం చేయుంచాల్సిన ఉంది. మరి యీర్దరు ఖచ్చితంగా పనివారికి ధరిస్తాయి.

ప్రభుత్వం వారు పనివారి శ్రేయస్సు కోసం తగు చర్యలు తీసుకున్నట్టుగా అమలుజరుపుటకు ఈ చట్టం, కట్టుదిట్టంగా అమలు జరుపుటకు, పనివారు పూర్తిలాభం పొందేట్టు చేయడానికి గల అడ్డంకులను తొలగించడానికి మీయూ మూలపడతోడ్పడగలదని భావిస్తున్నాం."

ఈ సందర్భంలో సినిమాహాళులలో ప్రస్తుతం అమలు జరుపబడుతున్న పనివంటల విధానాన్ని గురించి కూడా కార్యవర్గం పూర్తిగా పరిశీలించింది. దీనిపై క్రింది తీర్మానం చేశారు.

"సినిమాహాళులలో (టూరింగ్ సినిమా హాళులు మినహా) ప్రతి రోజూ మూడు ఆటలు ప్రదర్శించబడుతున్నాయి అయితప్పటికీ పనివారికి చట్టం ప్రకారం అదనపు పనివంటలకు వేతనం లభించడం లేదు. పనివారి కళ్ళెదుటే తమ కండ్లకు ఇంతవరకు మ్యూటినీ, ఉపద్రవం ఆటలకు 25 నుండి 2 మైళ్ల నుండి 1 రూపాయి వరకు పనివారలలోగల తరగతులనుబట్టి అల్పమొత్తంగా ఇస్తున్నారు.

సినిమా పనివారల కనీసవేతనాల చట్టంలో "అన్ని అలవెన్సులతో కూడిన జీతములు" అనేమాటను సాకుగా తీసుకొని, యజమానులు పూర్వం ఇస్తున్న ఆ వాడుకూత్రపు అలవెన్సులనుకూడా నిలిపివేశారు.

ఈ విధంగా చట్టాన్ని యజమానులు తమ ఇష్టంచొచ్చినట్లు వ్యాఖ్యానించుకోవడాన్ని గురించి కార్యవర్గం ఆందోళన తెలియచేస్తున్నది.

రోజుకు రెండు ఆటలు అన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని యీ కనీస వేతనాల నిర్ణయింపు జరిగినదని పరిశ్రమలోని వారికి తెలియని విషయమేమీ కాదు. మామూలుగా ప్రదర్శించే రెండు ఆటలకంటే అదనంగా ప్రదర్శించే ప్రదర్శనములకు మామూలు వేతనంపై రెట్టింపు ఇవ్వవలసి వుంటుంది అన్న పరిస్థితి ప్రతివారికి తెలిసినదే.

ఈ విషయంలో ప్రభుత్వం వారు శ్రద్ధవహించి రోజుకు రెండు ఆటలకంటేఎక్కువగా ప్రదర్శించబడినప్పుడు, అదనపు పనిగంటల చట్టంప్రకారం పనివారికి జీతాలు చెల్లించాలని కోరుతూ మామూలుకు తెలియజేయవలసినదిగా కార్యవర్గం కోరుతున్నది.

రోజుకు రెండు ఆటలు అనే సంప్రదాయం సినిమా పరిశ్రమలో అందరూ అంగీకరించినప్పటికీ, అదనపు పనివంటల ధృవీకరణ ఎలా చేయవలసివస్తే యజమానులు త్వరలో ఎన్నుకుంటారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి అధ్యక్షతను మద్రాసు కళాకారుల సభ

ఆంధ్రప్రదేశ్ కళాకారుల దేశరక్షణ నిధి సంఘం యాజమాన్యాన చెన్నపురిలో, శ్రీ యం. యస్. అప్పారావు గారి భవనంలో ఫిబ్రవరి 15న జరిగిన కళాకారుల సభకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశంపంతులుగారు అధ్యక్షత వహించారు.

ఇటీవలి దేశంలో ఏర్పడిన విపత్కర పరిస్థితులు తొలగించాలంటే, రాజకీయ పక్షాలకన్నా, ప్రజల హృదయాలలో బహుమన్నన హితత్వం కలిగిన, సినీ కళాకారుల తరహా వారు ముందంజవేసి, ప్రజానీకాన్ని ఉత్సాహపరచవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని ముఖ్యమంత్రి వాక్రుచ్చారు.

పత్రికా హోదరులు ముఖ్యులలో శ్రీయుతులు ఎస్.వి.రంగారావు, ఎన్.టి. రామారావు, లింగమూర్తి, నాగయ్య, జగ్గయ్య, వి. పుల్లయ్య, పేకేటి, శ్రీ మతులు కన్నాంబ, రాజసులోచన, పుష్పవల్లి, గారలున్నారు. వారు తమతమ అభిప్రాయాలను తెలియచ్చారు కూడా.

తగిన కార్యాచరణకు పూనుకొనుటకు ఇంకా వివిధమైన పథకాలు అవసరమని, అది త్వరలో ఏర్పాటు చేయుటానికి శ్రీ వి పుల్లయ్యగారి కన్వీనరుగా ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ పంగీత నాటక ఎకాడమీ కార్యదర్శి శ్రీ పసల సూర్యనారాయణరావుగారి నాయకత్వంలో పథకం రూపొందించారు.

కొత్త వార్తాచిత్రాలు

ఫిబ్రవరి 13న దేశవ్యాప్తంగా విడుదలవుతున్న వార్తాచిత్రంలో ఢిల్లీలో రాజఘాట్ వద్ద జరిగిన మృతవీరుల సంస్కరణోత్సవాన్ని చూడవచ్చును.

కాంబోడియా అధిపతి నారోదమ్ సిహనాక్ రాజు, ప్రధాన మంత్రితో ఇండోనీషియా విదేశాంగ మంత్రి సమావేశం "కామన్వెల్త్ - అమెరికా" అని పేరుతో విశ్వవిద్యాలయ ఆవరణలో జరిగిన ప్రదర్శనం, వ్యవసాయ అభివృద్ధి నిమిత్తం గ్రామీణ స్వచ్ఛంద సైనికదళం పెంపుదల మొదలైనవాటి సంబంధించిన దృశ్యాలను కూడా యిందులో చూడవచ్చును.

♦ ♦ ♦

విద్యుత్తు వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ తీసిన ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని కూడా ఫిబ్రవరి 13న దేశవ్యాప్తంగా విడుదల జేశారు.

♦ ♦ ♦

"స్వాతంత్ర్యం మీద ముప్పు" అనే పేరుతో తీసిన ఒక చిత్రంలో మన సైనికుల నిస్వార్థ కృషి వివరించబడింది.

కనుగొనటాలు కలిగిన్నప్పుడు, పరదేశ దండయాత్రలు మన సైనికులు ప్రజానీకానికి తోడ్పడుతూ వుండడమే కాకుండా, యిప్పటికీ దేశసంరక్షణ నిమిత్తం పోరాటం సాగిస్తున్నారు.

పొలాలు నాట్టు, ఫ్యాక్టరీలలోను పనిచేయుచూ ఎక్కువగా పాటుపడి ఉత్పత్తిని పెంపొందించి తద్వారా సాయుధ సైన్యాలకు అండదండలను అందజేయాలని ఈ చిత్రం ఉద్బోధిస్తున్నది.

ఈ ఫిల్ము కూడా ఫిబ్రవరి 13న విడుదలయింది.

నాటక ప్రదర్శన సమీక్ష

ప్రజానాట్యమండలి (మద్రాసు) వారి జైభవాని

వ్యవసాయ కార్యకర్తలకు (శ్రీ మన్నవపల్లి హోలులో ఆదివారం రేపల్లె కు సంబంధించిన కార్యకర్తలు సమావేశం కావడం జరిగింది. ఆ సమావేశం "కామన్వెల్త్ - అమెరికా" అని పేరుతో విశ్వవిద్యాలయ ఆవరణలో జరిగిన ప్రదర్శనం, వ్యవసాయ అభివృద్ధి నిమిత్తం గ్రామీణ స్వచ్ఛంద సైనికదళం పెంపుదల మొదలైనవాటి సంబంధించిన దృశ్యాలను కూడా యిందులో చూడవచ్చును.

♦ ♦ ♦

విద్యుత్తు వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ తీసిన ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని కూడా ఫిబ్రవరి 13న దేశవ్యాప్తంగా విడుదల జేశారు.

♦ ♦ ♦

"స్వాతంత్ర్యం మీద ముప్పు" అనే పేరుతో తీసిన ఒక చిత్రంలో మన సైనికుల నిస్వార్థ కృషి వివరించబడింది.

కనుగొనటాలు కలిగిన్నప్పుడు, పరదేశ దండయాత్రలు మన సైనికులు ప్రజానీకానికి తోడ్పడుతూ వుండడమే కాకుండా, యిప్పటికీ దేశసంరక్షణ నిమిత్తం పోరాటం సాగిస్తున్నారు.

పొలాలు నాట్టు, ఫ్యాక్టరీలలోను పనిచేయుచూ ఎక్కువగా పాటుపడి ఉత్పత్తిని పెంపొందించి తద్వారా సాయుధ సైన్యాలకు అండదండలను అందజేయాలని ఈ చిత్రం ఉద్బోధిస్తున్నది.

ఈ ఫిల్ము కూడా ఫిబ్రవరి 13న విడుదలయింది.

చిత్ర జగత్తు

(3వ పేజీ తరువాయి)

చెప్పాలంటే శాస్త్రజ్ఞానంయొక్క పరమార్థం నిజానికి అబద్ధానికి తేడా కనిపెట్టటం అందుకు శాస్త్రీయ దృక్పథం కావాలి. శాస్త్రజ్ఞానం లేదనే శాస్త్రీయ దృక్పథం అలవడదు. ఎదు కనిందంటే మూడవ కళ్ళుకున్నవాడికి ఒక్క శాస్త్రీయ దృక్పథమే కాదు, శాస్త్రజ్ఞానం కూడా లోపించింది.

ఆ శాస్త్రీయ దృక్పథాన్ని బలపరిచే వాళ్లు, "చిన్నప్పుడూ! చిక్కుముందా! ఎవరూ చెప్పలేదు!" అన్న ధోరణి అవలంబిస్తారు. "పాషాణం" అంటే ఏమిటి అన్న ప్రశ్నకు కూడా శాస్త్రీయ కోణాలు పరిశీలించి ఆలోచిస్తున్నారు. శాస్త్రజ్ఞానంలవాడికి చెప్పుమందా, చిక్కుముందా అన్న ప్రశ్న రాకూడదు.

శాస్త్రీయ దృక్పథం అనేది జీవితం తాలూకు అన్నిరంగాలలోను అవసరమైనది. భారతీయ శాస్త్రం ఉంది. దరిద్రగడ్డ శాస్త్రం ఉంది సాంఘిక పరిణామ శాస్త్రం ఉంది గానశాస్త్రం, నాట్యశాస్త్రం మా ఉన్నాయి (సంగీత శాస్త్రం) (పరిశోధనాలను అన్వేషిస్తుంది భారతీయ శాస్త్రం తెలియచెప్పేట్లు (సాంఘిక రామనుఎంతో కాలంనుండి వెనుకబడి తెలుగు సాహిత్యాన్ని చిదుపెట్టటానికి శాస్త్రకళలు (ప్రయత్నించాయి. వీరి పాలిటికి పనికొచ్చాయిదల్లే గిడుసుపాలు అవతరించక పోతే మనం కళాత్మక భావంలో ఓలలాడుతూ ఉండుమేమో!

ఆర్థిక సాంఘిక రాజకీయ సూత్రాలను గురించి శాస్త్రజ్ఞానమూ ఉంది, మూఢనిర్వాసాలూ ఉన్నాయి. ఈ దేశంలో గడిచిపోయింది మూఢనిర్వాసాలు చలామణీ అయినంతగా శాస్త్రజ్ఞానం చలామణీ కాకపోవటం లేదు.

కాగా కొత్తగా పెంచే పర్యాలు కొన్ని ఉన్నాయనీ, అవసరమైన శాస్త్రజ్ఞానాన్ని అవి పెంపొందిస్తాయనీ చాలామంది ప్రచారం ఉన్నది. సామ్రాజ్యవాదులు ఉన్నారు. సామ్రాజ్యం ఏలిన దేశాలు చిన్న దేశాలలో కొంత విజ్ఞానాన్ని ప్రవేశపెట్టిన మాట నిజమే కాని ఈ దేశాలను కాపు పెట్టి పెట్టి వాటికి గడ్డిపెట్టి కుక్కలు చించిన విస్తరి చందంగా ఉన్నది.

పారిశ్రామికులూ, పెట్టుబడిదారులూ తమ స్వార్థం తీరినంత కాలమూ శాస్త్రజ్ఞానాన్ని ఉపయోగపడుతుంటారు. తమకు నష్టం కలిగే పరిస్థితిలో శాస్త్రజ్ఞానాభివృద్ధికి రాహుత్తులే అడ్డుతగిలుతాయి. కాబట్టి ప్రజలందరు పెంపుదలకు పరిశ్రమలు నడుపుకోవడం ఎంతో ధర్మం, కాగా శాస్త్రజ్ఞానం పెన అభిమానం ఉంటుందనుకోవడమూ అంత ధర్మమే. పారిశ్రామికంగా అన్ని దేశాలమధ్యనూ అమెరికాలో అగ్రగణ్యులు కేవుల్లే అనుకోవడమూ ప్రస్తావిస్తాం.

కాబట్టి కనుగా కూడా అంటే కాబట్టి వ్యవస్థలు కాలాన్నానికి చాలా వక్రంగా ఉండేవాళ్ళు దయా ధర్మం విడిచిపెట్టి ప్రతిమనిషిలోనూ, అమెరికాలోనూ ప్రజలచేత ఎన్నుకోబడ్డ కాబట్టి "మాకు ప్రజాస్వామ్యంలో నమ్మకం పోయింది" అనేస్తే ఏం జరగాలో అది జరుగుతుంది కాని అట్లు ప్రజలకు రాజకీయ శాస్త్ర పరిజ్ఞానం లేకపోవడం అసామాన్యమని ఎక్కువగ్గా దేశాలలో పాతుకుపోయి, ప్రజలకు తెలియకుండా పరిస్థితి లేకుండా ప్రజాస్వామ్యసూత్రాలను క్రమక్రమంగా గాటకలిపెయ్యగలరు. అమెరికా కొరకు రాజకీయ శాస్త్ర విజ్ఞానమే ఉంటే వారు అణుబాంబులను కన్నా ఎయ్యాని సమ్మతమైనదాన్ని ఎక్కువగా పరిశీలించరు. అమెరికా ప్రభుత్వం కమ్యూనిస్టు ప్రమాదం పేరిట అసలు ప్రజాస్వామ్యతత్వాలను అణచివేసింది, దానితో పాటు అణ్వస్త్ర ప్రయోగాలకు అంతరాయం కూడా కలిగించి, యుద్ధ భయం అంతకంతకూ పెరుగుతూ వస్తున్నారు.

మనదేశంలో మూఢత్వం తురంతరిద్రులపిడి గా సంచారం చేస్తున్నది. కులతత్వం అశాస్త్రీయం. కులము నేది రక్షాగనీ, పారంపర్యానికి చెందినదైనప్పటికీ కులాలు ఏనాడో కలిసిపోయాయి. "స్త్రీయు దుష్టాను జాయతే వర్ణసంకరః" అని గీత చెప్పింది. కులాలు ఏర్పడటం మీ సాంకర్యంలో ఏర్పడ్డాయి. కులాలు ఏర్పడ్డ మీదట సాంకర్యం ఆగలేదు. స్త్రీలు దుష్టులు కాకుండా చెయ్యటం ఎలాగో ఆధ్యాత్మికులు చెప్పాలి కాని. కులాలు ఏర్పడ్డ మీదట సాంకర్యం ఆగలేదు. ఆర్. రాధ, ఇది ఒక పుత్రకు నాటక ప్రదర్శనమని, తనమనవు త్రేతాయుగాన్ని దేవీంచదని పరమాత్మ నిర్వాహకుల్ని అభినందించాయి. చిత్రపరిశ్రమలోని అశేషమంది దరకులు నటీనటులు, రచయితలు, సాంకేతికనిపుణులు, ఆనాటి ప్రదర్శనాన్ని ప్రశంసించారు ప్రజానాట్యమండలి చేసు నిలబెట్టారని ప్రదర్శకులైన రాజారావుగారినీ తన నాటకాన్ని ప్రదర్శించిన వి. శా. ఆర్. జయంతిగారిని పలువురు ప్రశంసించారు.

శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

కాలంలో పరదేశీయుల దురాక్రమణ నుండి స్వదేశాన్ని రక్షించడానికి తన ప్రాణాన్ని పణంగాపెట్టిన ఒక సామ్యవాదిగా హీరోగా శ్రీ ఖాన్, అతనిని పుత్రేష్టుడుగా తన జీవితాన్ని కూడా త్యాగంచేసిన అతని భార్య గజరాయుల్ల అతుర పరిణామ ఇది.

జీవితానుభవాలు కలిగిన సంపన్నుడు (శ్రీ మన్నవపల్లి హోలులో ఆదివారం రేపల్లె కు సంబంధించిన కార్యకర్తలు సమావేశం కావడం జరిగింది. ఆ సమావేశం "కామన్వెల్త్ - అమెరికా" అని పేరుతో విశ్వవిద్యాలయ ఆవరణలో జరిగిన ప్రదర్శనం, వ్యవసాయ అభివృద్ధి నిమిత్తం గ్రామీణ స్వచ్ఛంద సైనికదళం పెంపుదల మొదలైనవాటి సంబంధించిన దృశ్యాలను కూడా యిందులో చూడవచ్చును.

♦ ♦ ♦

విద్యుత్తు వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ తీసిన ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని కూడా ఫిబ్రవరి 13న దేశవ్యాప్తంగా విడుదల జేశారు.

♦ ♦ ♦

"స్వాతంత్ర్యం మీద ముప్పు" అనే పేరుతో తీసిన ఒక చిత్రంలో మన సైనికుల నిస్వార్థ కృషి వివరించబడింది.

కనుగొనటాలు కలిగిన్నప్పుడు, పరదేశ దండయాత్రలు మన సైనికులు ప్రజానీకానికి తోడ్పడుతూ వుండడమే కాకుండా, యిప్పటికీ దేశసంరక్షణ నిమిత్తం పోరాటం సాగిస్తున్నారు.

పొలాలు నాట్టు, ఫ్యాక్టరీలలోను పనిచేయుచూ ఎక్కువగా పాటుపడి ఉత్పత్తిని పెంపొందించి తద్వారా సాయుధ సైన్యాలకు అండదండలను అందజేయాలని ఈ చిత్రం ఉద్బోధిస్తున్నది.

ఈ ఫిల్ము కూడా ఫిబ్రవరి 13న విడుదలయింది.

"ఇంటిదీపం"

శ్రీనివాసా ఆర్ట్ పిక్చర్స్ వారు సంధూరి సమ్మాన్ఖార్ దర్శకత్వంలో "ఇంటిదీపం" అనే సాంఘిక చిత్రం తీయనున్నారు. ఇందులో కాంతారావు, రాజబాబు, పి. యస్. ఆర్, కె. బాలసుబ్బారావు, రాజబాబు, సుంకర సత్యం, జయంతి, మీనాకుమారి నటించనున్నారు. సంగీతం యం. యస్. రావు. కథ: మువిపల్లె రాజు, సంగీతం: సుబ్బేశ్వరరావు.

"ఇంటిదీపం"

శ్రీనివాసా ఆర్ట్ పిక్చర్స్ వారు సంధూరి సమ్మాన్ఖార్ దర్శకత్వంలో "ఇంటిదీపం" అనే సాంఘిక చిత్రం తీయనున్నారు. ఇందులో కాంతారావు, రాజబాబు, పి. యస్. ఆర్, కె. బాలసుబ్బారావు, రాజబాబు, సుంకర సత్యం, జయంతి, మీనాకుమారి నటించనున్నారు. సంగీతం యం. యస్. రావు. కథ: మువిపల్లె రాజు, సంగీతం: సుబ్బేశ్వరరావు.

గ్రంథ సమీక్ష

(5వ పేజీ తరువాయి)

అనువాదం చక్కగా, సరళంగా నడిచింది.

— చంద్రం

భ్రాంతి

రచన: శ్రీ పోతిన మల్లయ్యపాత్రుడు
వెల: రు. 6-లు
ప్రచురణకర్తలు:
శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో, విజయవాడ-1

"భ్రాంతి"ని చదువుతుంటే ఐరిష్ నవలయిలోనో ఒకవిధంగా జరగన్నిత్యా నవయాన్ని చోప్తున్నట్లు వుంటుంది కథ్యాణీ ఉత్తమురాలైన యిల్లాలు. ఇద్దరు పిల్లలతల్లి. భర్త పరపరుడు, ఆయన కుటుంబంలోట్టి నవవిధి చుకలు కల్గింది. ఆడపడుచు మంజులను కన్న బిడ్డవలె చూచుకొంటూ వుంటుంది కాని అక్క పర్వతు కు ఆమెపై నిష్కారణంగా ఒక విధమైన తప్పభావుంది. కళ్యాణి భర్త శేఖరాంకు తల్లి ప్రవర్తనపట్ల విముఖత్వం పుట్టి దాన్ని కలిగించి రేపట్టి వాడు అందుకల్ల ఆ కుటుంబం మధ్య గరళతలి చెంది, నూరు గుడ్డలకు లోపం లేదైనా ఇంట్లో ప్రశాంతతకు కొంత భంగం కలుగుతూ వే వుండేది

ఇదంతా "పతి పక్షపాతం" దరిద్రపు జాపకం తెప్పించినదిగదూ! అని నిజమే! కళ్యాణి నిజంగానే పక్షపాతురాలంటిది

మంజుల తమ్ముడు పిల్లే ఆమె ప్రవర్తనను కళ్యాణి కనిపెడుతూ కేవుంది శేఖరాం యింట్లో లేనప్పుడు ఒకనాటి రాత్రి ఒక విద్యార్థితో మంజులవుండగా కళ్యాణి కనుగొని వారిద్దరికీ చీవాట్లు పెడుతుంది. ఇంతలో అక్కడి కొచ్చిన పర్వతమ్మ ఆ జేగాన్ని కళ్యాణిపై పెహాపుతుంది నిజానికి మంజుల గతి ఏమవుతుందన్న విచారంతప్పు, కళ్యాణికి తన కాపురం ఏమవుతుందన్న మాటే తోచలేదు.

అభిమానవతి కళ్యాణి ఆరాత్రే విషం త్రుంచుకొని మరణించింది శేఖరాం నిజంగానే విచ్చిపడిపోయాడు. తా నుద్యోగం చేస్తున్న యజమానితో తీర్థయాత్రకు వెళ్తుతాడు. సర్వత్రులో పరివర్తనం కలిగింది అప్పటికే తల్లిపోతున్న మంజుల, ఆమాడు తనతో వున్న విద్యార్థి వివాహం ప్రతిపాదన చూచి నిలువునా గుండె ఆగి మరణిస్తుంది.

ఇదొక పతివ్రత పిపాసకథ. ఆచార సంప్రదాయబద్ధమైన మధ్యతరగతికుటుంబాలలో జరిగే విషయాలను రచయిత వివరించాయి. రచన శిల్పవ్యాకరణంలో సడలింది.

—బంకా చిన్నరామప్ప

సోవియట్ యూనియన్ లో అంటువ్యాధులను అదుపులోకి తెచ్చుట

రచన: జ్ఞానోవ్.
మాస్కో విదేశ భాషా ప్రచురణాలయం
వెల: 44 నయా పైసలు.
ప్రతులకు: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-4.

పైఫస్, పునరావర్తిజ్వరం, పైథాయిడ్, రక్తవిరేచనాలు, కంఠసర్పి, మలేరియా, కుష్టు, మశూచి, ప్లేగు, క్షయ మొదలైన సంక్రామిక వ్యాధులనుఅరికట్టడానికి సోవియట్ ప్రభుత్వంతీసుకొన్న చర్యలను పుస్తకంలో వివరించారు. అక్టోబర్ విప్లవానికి పూర్వం జార్ చక్రవర్తుల కాలంలో సోవియట్‌లో ప్రబలంగా వున్న అంటువ్యాధులు విప్లవానంతరం సోవియట్ సోషలిస్టు ప్రభుత్వం తీసుకొన్న కట్టుదిట్టమైన చర్యలవల్ల అవి దాదాపు అరికట్టబడ్డాయి ఈ గ్రంథం ద్వారా మనం తెలుసుకోగలుగుతాం.

అంటేగాక అసలీ వ్యాధులు ఎలా వ్యాప్తి చెందేది, ఈ వ్యాధులను అదుపులో పెట్టడానికి ఏయే దేశాల శాస్త్రజ్ఞులు ఏయే పద్ధతులు కనుగొన్నదీ కూడా మొదటి అధ్యాయంలో వివరించబడింది.

పుటలు తక్కువే అయినా, శాస్త్రవిజ్ఞాన విషయాలు విస్తరంగానూ, లేటు తెల్లంగానూ వివరించబడిన దక్కటి శాస్త్ర గ్రంథం. గిడుగురామమూర్తి వారి అనువాదం పరిశుభ్రమైనశైలిలో సాఫీగా సాగిపోయింది ప్రతి పాఠశాల గ్రంథాలయంలోనూ ఉండదగ్గ దక్కటి శాస్త్ర గ్రంథం. వెల నలభై పైసలుగల నయాపైసలు మాత్రమే.

—పి. వి. ఎస్.

జబ్బార్ హైదర్

ఉర్దూ కవితా సంకలనం

వ్యక్తిగత హైదర్ అలీఖాన్ (బిడి ఆకీడు గ్రామం. పం. గోదావరి జిల్లా) 1943-3 సంవత్సరాల మధ్య జాతీయ గేయాలూ, పద్యాలూ సంపుటీకరించి "జబ్బార్ హైదర్" పేరుతో ప్రచురించారు శ్రీ హైదర్ రచనలు పత్రికాధిపత్యాలలో ప్రచురించబడి బహుళ ఆదరణను పొందినవి

ఆయన ఆటం హైడ్రోజన్ బాంబులు మొదలు హిందూ ముస్లిం సఖ్యతవరకూ, అక్షర రూపకు విషయాలను తీసుకొనినవి తలుల్లారు. అయినా, ఆయన పాటన్నింటికీ మతం పరిపాకం, రాజకీయ ప్రతిపాదించారు ప్రత్యేకించి మతాన్ని బోధనలు లోకి పాటన్నింటికీ పరిస్థాంపున్నట్లు ఆయన భావించినట్లు కనిపిస్తుంది.

మూల్యం: రు. 6.00
ప్రతులకు: అబ్దుల్ గఫూర్ ఖాన్
ఆకీడు (పం. గో)
ఆంధ్రప్రదేశ్

— టి. యల్.

స్వీకారం

పృథ్వీగీతం (కావ్యం)

రచయిత: శ్రీ మాదిరాజు రంగారావు,
వెల: రూపాయి
ప్రతులకు:
జాగాస్టం బుక్ డిపో,
జాతీయ గ్రంథాలయం, హైదరాబాద్.

* * *

చైనాదురాక్రమణ (గొల్లకథ)

రచయిత: శ్రీ పి. హెచ్. రాజలింగం
వెల: 20 నయా పైసలు.
ప్రతులకు: రచయితచేత
సిరిసిల్ల, కరీంనగర్ జిల్లా, ప్రాంతాలు.

* * *

ధూర్తచైనా (కావ్యం)

రచయిత: శ్రీ యడ్లపల్లి వేంకటేశ్వరరావు
వెల: 75 నయా పైసలు
రచయితచేత, నిడుబ్రోలు, గుంటూరు జిల్లా అని వ్రాయాలి.

* * *

నవ్వితే నవ్వండి

సంకలన:
శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ
వెల: 1-65
ప్రతులకు:
నవోదయ పబ్లిషర్స్, విజయవాడ-2

* * *

అల్లూరి సీతారామరాజు (నాటిక)

రచయిత: శ్రీ రంగనాథ
వెల: రూపాయి
ప్రతులకు:
శ్రీ వేంకటేశ్వర పబ్లిషింగ్ కంపెనీ
తెనాలి.

♦ ♦ ♦

"మీ కోసం"

రాయచోటి యువజనుల త్రైమాసిక వార్త పత్రిక

కడపజిల్లా రాయచోటిలో యువజన సంఘ పత్రికలు కొంతకుంది శ్రీ యం. పి. రాజు సంపాదకుడుగా నిర్వహిస్తున్న తెలుగుసీ ప్రాంతి పత్రిక "మీ కోసం" రెండో సంచిక యీ కార్యాలయానికి అందింది. అల్లూరి సీతారామరాజు ముఖచిత్రం, రంగు పార్శ్వపు, డిజైన్లు, దక్కటి దస్తూరీ, వ్యాసాలు, కథలు, పాటలాగల ఈ వార్త పత్రిక చూడ ముచ్చటగానున్నది.

త్వరలో విడుదలకానున్న నవీన చిత్రావారి "పవతికొడుకు"లో రేలంగి గిరిజ

ప్రగల్భాలు

(5వ పేజీ తరువాయి)

కథలు చెప్పుకుంటున్నట్టుగా కల్పించు "ఇప్పుడు ... ఇప్పుడు ... తీ-తీ-జ... మని చెప్పుకుంటున్నాం," అన్నాడు ఇప్పుడు..." అన్నాడు.

స్టానిస్.

"కథలంటే! పని లేకపోతే కుర్రు," అన్నాడు ఇగోర్ తుచ్ఛకారంగా.

"మరి నువ్వు ఆలోచించి అలాగ్గా బుద్ధి చెయ్యి"

"అదొక లెక్కా!"

"అయితే ఏదన్నా కల్పించు"

"ఇప్పుడు...ఇదుగో చూడండి..." అన్నాడు ఇగోర్.

మిహాల్కా, స్టానిస్ ఆనందంగా ఆలకించటానికి తయారుగా వున్నారు.

"ఇప్పుడు...ఎ-ఎ-ఎ...గ్...ఫ్కి...ఎ-ఎ-ఎ"

"ఏమిటి తుపాకీ పనిలిస్తావు?"

"ఇదుగో! నా కథ ఆలోచించనివ్వండి!

"ఎక్కడ, ఆలోచించు, ఆలోచించు!"

ఇగోర్ ఆకాశంకేసి చూస్తూ

"ఏం కల్పించకపోకుండా ఉన్నాడు లేదిక అంటిపోవి!"

"ఇప్పుడు...ఇట్టుండి! ఒక పాత కుక్కకు రోమం తెప్పించాడు, అని నా కాలు కరిచింది. ఆ కుక్క ఇంకా ఉంది.

"అయితే నువ్వు దేనికి కల్పన ఇకేనా ఏమిటి?" అని స్టానిస్ అడిగాడు.

"అదంతా కాదు. జరిగిందేదో అదే చెప్పాను."

"ఈ భాగ్యానికి కథలల్లకా పంటాడేం?"

"నాకు చాతనవ్వు అయితే మీలాగ్గా దు మీరు చెప్పేవి పట్టి అబద్ధాలు, పనికిమాలినవి. నేను నిన్న ఒక అబద్ధం చూడాను. దానివల్ల నాకు లాభం కలిగింది."

"ఏమిటా లాభం?"

"నిన్న నా కుటుంబాలం అన్నా, నాన్న బయటి కెళ్ళాం. ఈరా, నేనూ ఇంటిదగ్గిరున్నాం. ఈరా పడుకొనివిడ్డ పోయింది నేను అలమారాలో ఉంటే 'జాస్' జాడీ అందుకుని అందులో పడ్డం తిన్నాను. ఎలాగూ నాకు మూడు కుందని ఆలోచించి, ఈరాలుగ్గలకి జాస్ నాదాను. అన్న తిరిగి వచ్చి 'జాస్ తిన్నావు కదు! అని అడిగింది. ఈరా అవ్వ నాలు దెప్పాను. అన్న వెళ్ళి చూస్తే దాని బుగ్గలంతా జాస్. ఇదాళ్ళ ఉదయం అన్న దానిపని పట్టించేసింది, కాకపోతుంటే జాస్ పెట్టింది. అదే లాభమంటే."

"అంటే, నీ మాటలంగా ఇతరులు నష్టపోతే నీకు పంతోషమన్నమాట!" అన్నాడు మిహాల్కా.

"అదంతా నీకెందుకు?"

"నీ కేమీ లేదు నువ్వుకుకు.....దాన్నేమంటారూ?"

...అబద్ధాలాడ్డం! అంటే!

—మీరే ఇంకా అబద్ధాలు చెప్పేస్తే!

—పద పద! కెంచిమోద నీకక్కడ కూర్చోవటం కూడా అవసరం.

—మీపక్కన కూర్చోవటం కాకుండా అంటే

ఇగోర్ కథలు చెప్పి పోయాడు. మిహాల్కా, స్టానిస్ కూడా ఇంటికి బయలుదేరారు. దారిలో వాళ్ళకి బస్ క్రీక్ కనాణం కనిపించింది. తక్కాళ్లు ఆగి కేలుకు తడుముకుని తమ దగ్గిర ఎంత డబ్బున్నదీ లెక్క పెట్టుకున్నారు. ఇద్దరి దగ్గిరనీ చేర్చి ఒక్క బస్ క్రీక్ ఖరీదానికి సరిపోయింది.

"ఒక్క ముక్కలాని ఇద్దరమూ కొరకం చేసుకొందాం. ఎం?" అన్నాడు స్టానిస్.

పొద్దులో ఉండే అదు కాకి బస్ క్రీక్ ఇచ్చింది.

"ఇంటికి పోదాం. పొద్దు తగ్గుదల కాకుండా వ్యాయామం కొరకు రెండు భాగాలు చేద్దాం" అన్నాడు మిహాల్కా.

"పద"

పెట్టుమీదబాళ్ళకి ఈరా ఎదురయింది దానికిస్తు వాచిపోయాయి.

"ఎందుకేడిచావ్?" అని మిహాల్కా అడిగాడు.

"అదుబయటి కెళ్ళనివ్వలేదు"

"ఏం?"

"జాస్ మూలంగా. నేనసలు తీపికే లేదు. ఆ ఇగోర్ నా మీదనెప్పుడూ ఒకటి తిని నా మీద పెట్టి ఉంటాడు."

"నిజమేనా. ఇగోర్ తిన్నాడు నా కొప్ప చెప్పుకున్నాడు."

"ఏడవకు. పోదాం, బస్ క్రీక్‌లో నీకు నా పరమిస్తాలే," అన్నాడు మిహాల్కా.

"నా భాగంకూడా నీకే యిస్తా. కొంచెం రుచిమాపు అంతా ఇచ

విల్సన్ ఎన్నికపట్ల అమెరికా పాలక వర్గాల అసంతృప్తి

వాషింగ్టన్, ఫిబ్రవరి 14

బ్రిటిష్ పార్లమెంటు లేబరు పార్టీ నాయకత్వ ఎన్నికలో, జార్జి బ్రౌన్ ఓడిపోయి, హెరాల్డ్ విల్సన్ గెలవడం, అమెరికా ప్రభుత్వానికి ఏమంత సంతృప్తికరంగా లేదని ఇక్కడి రాజకీయ పరిశీలకులు తెలుపుతున్నారు. అందులోనూ, పశ్చిమ యూరప్, అమెరికా భాగస్వామ్యానికి సంబంధించిన సమస్యపై అమెరికా పాలకవర్గం తలమునకలవుతున్న ప్రస్తుతపరిస్థితిలో విల్సన్ ఎన్నిక కావడం, అమెరికావారికి మరింత అసంతృప్తికరంగా ఉంది.

బ్రిటిష్ లేబరుపార్టీలో విల్సన్ కాదు పక్షానికి చెందినవాడని లెక్క. 1960లో అణ్వాయుధధారణపట్ల గైట్ స్కెల్ అవలంబించిన అనుకూలవైఖరిని తీయన వ్యతిరేకించి, ఆ సమస్యపై ఆయనతో పోటీచేసి ఓడిపోయారుకూడా. తీయన ఇంతవరకు పశ్చిమ యూరప్ కామన్ మార్కెట్టుకికూడా వ్యతిరేకి.

కెన్నెడీ సూచించిన "యూరప్ బిగ్యతా పథకానికి" విల్సన్ తన వ్యతిరేకతను ఇదివరకే వ్యక్తం చేశారు. ఇటువంటి తీయన బ్రిటిష్ పార్లమెంటులేబరు పార్టీ నాయకుడుగా ఎన్నిక కావడమూ, కమ్యూనిస్టులకు బద్ధ వ్యతిరేకిగా పేరు పొందిన జార్జి బ్రౌన్ ఓడిపోవడమూ, యూరప్‌లో అమెరికా పలుకుబడి బలపడడానికి ఎంతమాత్రమూ తోడ్పడదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు. అందులోనూ, ఈసారి ఎన్నికలలో లేబరుపార్టీ గెలవడంఖాయమనిసర్వత్రా అనుకుంటున్నారు.

విల్సన్ పత్రికా గోష్ఠి

పార్లమెంటు లేబరుపార్టీ నాయకుడుగా ఎన్నికయిన తరువాత హెరాల్డు విల్సన్ జరిపిన పత్రికా గోష్ఠిలో యూరప్ ఉమ్మడి మార్కెట్ చర్చలను గురించి విలేకరులు అడిగారని లండన్ వార్త.

బ్రస్సెల్ చర్చలలో ఏమి జరిగింది, అందుకు బాధ్యులు ఎవరు? అని ప్రధానంగా తనని, తిరిగి 'ఒక ప్రముఖ దేశంగా పునర్నిర్మాణం కావడానికి బ్రిటన్ ఏమి చేయదలచుకున్నది' అని దేనిపట్టి ప్రధాన సమస్య అని విల్సన్ జవాబు చెప్పారు.

"బ్రిటన్‌లో అపారమైన శక్తి ఉంది. కన్సర్వేటివ్ పార్టీ పాలన క్రింద ఇది వినియోగంలోకి రాలేదు" అని ఆయన అన్నారు.

బోనియట్ ప్రభుత్వంలోగడ గైట్ స్కెల్‌కి అందజేసిన ఆహ్వానాన్ని ఇప్పుడు తనకు అందజేసినట్లయితే, తాను మాస్కో వెళ్ళగలనని ఆయన మరొక ప్రశ్నకు జవాబు చెబుతూ అన్నారు.

హ్యూగైట్ స్కెల్ అస్సలుగింపోయిన పార్టీ వ్యక్తిత్వాన్ని కాపాడడం తన ప్రధాన కర్తవ్యమనీ, ఈ విధి కర్తవ్యం, పార్టీ విధానాలు కొనసాగితీరాలనీ, ఆయన తన పత్రికాగోష్ఠి ఆరంభంలో అన్నారు. పార్టీ అంతా ఏకంగా ఆమోదించే విధానాలు మారవన్నారు.

రాబోయే ఎన్నికల్లో లేబరుపార్టీ విజయం చేహార్చడం మరొక కర్తవ్యమన్నారు.

అట్లాంటిక్ కూటమికి తన పార్టీ గట్టిగా కట్టుబడి ఉంటుందని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో బ్రిటన్ ఈ కూటమికి తగినంత మేలు కలిగించడం లేదన్నారు.

గందరగోళంగా ఉన్న ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో తమపార్టీ కాదు న్యాయ్తు దేశాలతో అత్యంత సన్నిహిత సంబంధాలను కొనసాగించదలచుకున్నదన్నారు.

మధ్యధరా ప్రాంతంలో అమెరికా అణు జలాంతర్గాములు

ఏప్రియల్ 1 నుండి

వాషింగ్టన్, ఫిబ్రవరి 15

1963 ఏప్రియల్ 1 నుండి మధ్యధరా ప్రాంతంలో పోలారిస్ రాకెట్లు అమర్చిన అమెరికా అణుజలాంతర్గాములు మూడింటిని ఉంచబోతున్నట్టు అమెరికా రక్షణశాఖ ఉపమంత్రి గిల్‌పాట్రిక్ నేడిక్కడ తెలియచేశారు.

ఈ అణు జలాంతర్గాములు నాటో అధికారం కింద ఉంచబడతాయని కూడ ఆయన అన్నారు.

లావోస్ పరిస్థితిపై అమెరికా రష్యా సంభాషణలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 14

అమెరికాలోని సోవియట్ రాయబారి అనాటోలీ డోబ్రినిన్ మూడ్రోజుల్లో వాషింగ్టన్‌లో అమెరికా ప్రభుత్వ సహాయ కార్యదర్శి ఆవరల్ హారిమన్‌తో యీరోజుమధ్యాహ్నం సమావేశమయ్యారు. లావోస్ పరిస్థితిని యీ సందర్భంలో చర్చించారని, అమెరికన్ రాజ్యాంగశాఖ ప్రతినిధి ఒక ప్రకటన చేశారు.

విదేశ అనుబంధ రిపబ్లిక్ రాజధానిమంత్రి యుస్తాథా ఖలీల్ ఆదివారంనాడు భారత రాజధాని చేరుకుంటున్నారు.

కొలంబోలో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

కొలంబో, ఫిబ్రవరి 15

సింహళ దేశానికి ఇచ్చే సహాయాన్ని అమెరికా ఆపివేసినందుకు నిరసనగా కొలంబోలో రేపు ప్రదర్శన, బహిరంగ సభ జరుపుటకు పోలీసులు అనుమతి ఇచ్చారు.

ఈ ప్రదర్శనలను, బహిరంగ సభను మూడు వామపక్షాలు - ట్రాట్‌స్కీలంక సమసమాజ పార్టీ, కమ్యూనిస్టుపార్టీ, మహాజన ఏక్‌సాత్ పెరమునా - కలసి సంయుక్తంగా నిర్వహిస్తాయి.

అమెరికా సహాయం నిలిపివేయబడినందున ఆపివేయబడిన ప్రాజెక్టులపని కొనసాగించవలసిందిగా సింహళ ప్రభుత్వం ఆదేశించింది.

అమెరికా సహాయంస్థానే ఇతర దేశాలనుండి సహాయం పొందటానికి సింహళప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలుస్తోంది.

పూర్తిచేయవలసిన ప్రాజెక్టులలో కటువాయికి అంతర్జాతీయ విమానాశ్రయం ఒకటి.

అమెరికా సహాయం నిలిపివేయటం వల్ల ఏర్పడిన కొరతను తీర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పరచుటపై సింహళ ప్రభుత్వం ఆలోచిస్తోంది.

టీడీయూనియన్ ప్రజాసంస్థలు, వ్యక్తులు ఆర్థికసహాయం చేయుటకు ముందుకు వచ్చారని, తనకు విశ్వాసం చేశారని ఆర్థికమంత్రి కాలంగల్ల పత్రికల వారితో చెప్పారు.

ఇరాక్ జైళ్ళలో 2,500 మంది కమ్యూనిస్టులు

బాగ్దాద్, ఫిబ్రవరి 15

ఇరాక్ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు 7 వేల మందిలోను 2500 మంది జైళ్లలో ఉన్నారని అందజా చేయబడింది.

సైన్యం, వైమానిక దళానికి చెందిన అనేక పెద్ద స్థానాలలో చాలమంది కమ్యూనిస్టులు ఉన్నట్లు కూడ ఇక్కడ అనుకొంటున్నారు.

పెట్టుబడిదారీ విధానం స్వస్తికి రష్యా చైనాల మైత్రి

మాస్కోలో లావోస్‌రాజు గౌరవార్థం జరిగిన విందులో ప్రధాని కృశ్చేవ్

మాస్కో, ఫిబ్రవరి 15

"పెట్టుబడిదారీ విధానానికి అంత్యక్రియలు జరిపేటప్పుడు చైనాతో కలిసి ఆ పని నిర్వర్తిస్తాము" అని ప్రధాని కృశ్చేవ్ నేడిక్కడ లావోస్ రాజు గౌరవార్థం జరిగిన విందులో అన్నారు.

మాస్కోలోని చైనా రాయబారి పాన్-జాలీని ఈ విందులో ప్రధాని కృశ్చేవ్ ఆప్యాయంగా కౌగలించుకొని పత్రికా విలేకరులకేసి తిరిగి "ఈయన చైనా రాయబారి, ఆప్తమిత్రుడు" అన్నారు.

"అయితే, ఇది మైత్రికి ప్రారంభమన్నమాట" అని విలేకరులన్నారు.

దానికి కృశ్చేవ్ నవ్వుతూ "అవ్వే! ఇది మైత్రికి ప్రారంభం కాదు. అది ప్రారంభమై చాలా కాలమైంది. మా పార్టీలు సహకరించుకుంటూ వస్తున్నాయి. ఇకముందు కూడా సహకరించుకుంటాయి. పెట్టుబడిదారీ విధానానికి అంత్యక్రియలు జరిపేటప్పుడు చైనాతో కలిసే ఆ పని చేస్తాము" అని అన్నారు.

చైనా రాయబారిని సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికో, కృశ్చేవ్ వద్దకు తోడ్కొచ్చారు.

ప్రభుత్వ స్థాయిలో ఆసియా దేశాల చర్చలు

సిహనౌక్ సూచన

పెకింగ్, ఫిబ్రవరి 14

ఆసియా దేశాల ప్రభుత్వాధిపతులు గాని లేక ప్రభుత్వాలుగాని తమ సమస్యలను, అభిప్రాయాలను పరస్పరం చర్చించుకోవడానికి నిర్దిష్ట కాల వ్యవధిలో క్రమపద్ధతిలో సమావేశ మవ్వాలని కాంబోడియా రాజ్యాధిపతి సిహనౌక్ చేటిగాత్రి సూచించారు.

చైనా ప్రభుత్వ బాయుకులకు ఆయన విందు చేసిన సందర్భంలో ఈ సూచన చేశారు.

ఆసియా ఖండంలో సహకారాన్ని పెంచడానికీ, ఆర్థిక కూటమిగా ఏర్పడడానికీ, మార్గాలను అన్వేషించేందుకు ఈ విధమయిన ఆసియాదేశాల సమావేశం అవకాశం కలిగించగలదు.

మరొక బాండుంగ్ సమావేశం జరపాలన్న ఇండోనేషియా ప్రతిపాదనను కొన్ని దేశాల బలపరచి నప్పటికీ, దూర దృష్టిలేకుండా అవసరమయిన ఏకగ్రీవ భావం పొందలేదని ఆయన అన్నారు.

అయినప్పటికీకూడా, ఆసియా దేశాల నాయకులు తమ సమావేశాలు జరపడానికి తగిన మార్గం ఆలోచించాలని ఆయన అన్నారు.

ఆసియావాసులాని వారికోత్యం ఏమీ లేకుండా, పనికిరాని ప్రచారమూ, వాగాడంబరమూ, లేకుండా, జనాంతికంగా, ఇటువంటి సమావేశాలు జరిగితే, అవి చక్కగా ఉంటాయి. ముఖ్యంగా శాంతి పరిరక్షణ విషయంలో సత్ఫలితాలు చేకూరగలవని తేలిక దృఢవిశ్వాసమనీ సిహనౌక్ అన్నారు.

ప్రభుత్వాధిపతుల మధ్య ఇలా ప్రత్యక్ష సంబంధాలు కొనసాగడంవల్ల సిద్ధాంత విభేదాలు కూడా తగ్గగలవన్నారు. ఇటువంటి విభేదాలను అరికట్టేందుకు తమకోడానికి సామ్రాజ్యవాదులు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తారని ఆయన హెచ్చరించారు.

ఆసియా జాతులకు సాంప్రదాయ సిద్ధమయిన సహనాన్ని ఈ సమావేశాలు పునరుద్ధరించగలవనికూడా ఆయన తెలిపారు.

సింహళానికి సహాయం నిలిపినందుకు అమెరికాపై ఖండన

చైనా ప్రధాని చౌ ఎన్ లై ప్రసంగిస్తూ, సింహళానికి సహాయాన్ని నిలిపివేసినందుకు అమెరికాను ఖండించారు.

తమ దేశ స్వాతంత్ర్యాధికారాలనూ, జాతీయ ప్రయోజనాలనూ కాపాడుకోడానికి సింహళ ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలకు చైనా పూర్తిగా బలపరుస్తున్నదన్నారు.

దేశాలమధ్య ఆర్థిక సంబంధాలు సరిసమానత, పరస్పరం లాభకరం అనే ప్రాతిపదికలపై ఆధారపడాలన్నదే మొదటి నుండీ చైనా ప్రభుత్వ దృక్పథమనీ, ఆర్థిక సంబంధాల విషయంలో రాజకీయ మరకలూ, డిమాండులూ ఎంత మాత్రమూ ఉండకూడదనేదే మొదటి నుండీ చైనా ప్రభుత్వ కాదన అని ఆయన తెలిపారు.

సంప్రతింపులకు అనుకూల పరిస్థితి

కొలంబో ప్రతిపాదనలు కల్గించాయని చైనాప్రధాని చౌ-ఎన్-లై వ్యాఖ్య

పెకింగ్, ఫిబ్రవరి 15

భారత - చైనాదేశాలు కలసి కూర్చుని ప్రత్యక్ష సంప్రదింపులు జరుపుకోవడానికి కొలంబో దేశాలు తయారు చేసిన పథకం అనుకూల వాతావరణాన్ని కల్గించిందని చైనా ప్రధాని చౌఎన్‌లై అన్నట్లు పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

"ఆదరణయోగ్యమైన చర్యలను తీసుకోవలసిందిగా" భారత ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ విధానం ఆరు కొలంబో దేశాల పథకానికి సమముఖంగా ఉంటుందని అన్నారు.

"కొలంబో దేశాలతోను, వారి పథకాలతోను మనకున్న నిర్మాణాత్మక సహకారం, భారత-చైనా దేశాలు కలసి కూర్చుని ప్రత్యక్ష సంప్రదింపులు జరుపుకోటానికి అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి."

భారత-చైనాలమధ్య స్నేహాన్ని కొనసాగించాలని, ఆఫ్రో-ఆసియా దేశాల మధ్య సంఘీభావం ఉండాలని, ఆసియాలో శాంతి నెలకొనాలని మేం వాస్తవంగా కోరుకున్నాం."

"భారత - చైనాలమధ్య సరిహద్దు వివాదమీద ప్రత్యక్ష సంప్రదింపులు జరిగే విధంగా స్నేహపూర్వకమైన ఆసియా-ఆఫ్రికా దేశాలు తమ ప్రయత్నాలను కొనసాగించాలి" అని చైనా ప్రధాని చౌఎన్‌లై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కేంద్ర హోంశాఖ సలహా సంఘం దళం జారీగా మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని కాస్త్రీలు అనుసరిస్తాయి.

కొలంబో ప్రతిపాదనలు

చైనా వైఖరిపై సింహళ పత్రిక విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ఆరు కొలంబో సమావేశ దేశాలు అందజేసిన వివరణలనుతిరస్కరించడంద్వారా కొలంబో ప్రతిపాదనల మూలవిధానాన్నే చైనా వ్యతిరేకిస్తున్నదని సింహళ వార్తాపత్రిక అబ్జర్వర్ విమర్శించింది.

వివరణలలో సహా ప్రతిపాదనలను మొత్తంగా భారత ప్రధాని నెహ్రూ అంగీకరించినందువల్ల చైనా ఇరుకులో పడిందని ఆ వార్తాపత్రిక రాజకీయ వ్యాఖ్యాత ఒక వ్యాసంలో వ్రాశాడు.

డిగోల్ పై హత్యా ప్రయత్నం: అనేకమంది అరెస్టు

పారిస్, ఫిబ్రవరి 15

ఫ్రాన్సు అధ్యక్షుడు డిగోల్‌ను హత్య చేయటానికి పన్నిన కుట్రను సైనికులు నేడు భగ్నపరచారు.

ఈ సందర్భంలో అనేకమందిని అరెస్టు చేశారు. వారిలో నలుగురు ఉన్నత అధికారులు కూడ ఉన్నారు.

పారిస్‌లోని సైనిక కళాశాలను నేటి ఉదయం సందర్శించ బోయినపుడు డిగోల్‌ను చంపటానికి కుట్రపన్నారని వార్తలు వచ్చిన తరువాతనే ఈ అరెస్టు వార్తలు వచ్చినవి.

అరెస్టుల వివరాలు వెంటనే తెలియచేయలేదు. అరెస్టుల వార్తలను ప్రభుత్వ వర్గాలవారే తెలియచేశారు.

పట్టుబడిన వారిలో ఒకని చేతులో రివిల్వర్, రైఫిల్ ఉన్నవి. కళాశాల కిటికీ నుండి డిగోల్‌ను తన రైఫిల్‌తో చంపటానికి ప్రయత్నం చేయబడింది.

ఈ కుట్రదారులకు, ప్రస్తుతం విచారణలోవున్న 15 మందిలో సంబంధమున్నట్టు ప్రథమ పరిశీలనలు తెలుపుతున్నవి.

డిగోల్‌పై హత్యా ప్రయత్నాలు జరిగిన వాటిలో ఇది చివరది.

కైరోలో ఆర్. కె. నెహ్రూ

కైరో, ఫిబ్రవరి 15

భారతవిదేశాంగశాఖప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడు విమానంలో లెబనాన్‌నుండి కైరో వచ్చారు. ఆయన ఇక్కడ రెండురోజులుంటారు. భారత-చైనా సరిహద్దు సమస్యను గురించి బిన్ అరబ్బు రిపబ్లిక్ అధికారులతో చర్చలు జరుపుతారు. భారత - చైనా సరిహద్దు సమస్యను గురించి లెబనాన్ నాయకులతోనూ చర్చించనున్నారు.

బిన్ అరబ్బు రిపబ్లిక్ అధ్యక్షులు నాసర్‌కి భారత ప్రధాని నెహ్రూ పంపిన వ్యక్తిగత సందేశాన్ని తాను తీసుకు వచ్చానని ఆయన విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ అన్నారు.

భారత - చైనా సరిహద్దు తగాదా పరిష్కార ప్రయత్నాల విషయమై బిన్ అరబ్బు రిపబ్లిక్ నిర్వహించిన పాత్రనూ, అధ్యక్షులు నాసర్ కన్పరచిన అవగాహననూ, భారతప్రభుత్వం హర్షించిందని ఆయన తెలిపారు.

ఆర్. కె. నెహ్రూ ఆదివారంనాడు ఇక్కడనుండి బెల్‌గ్రేడ్ వెళతారు.

ఏలూరు పట్టణంలో పెద్ద అగ్నిప్రమాదం

కార్మిక నివాస ప్రాంతాల్లో 300 ఇళ్లు దగ్ధం

ఏలూరు, ఫిబ్రవరి 15

ఏలూరులో ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు గాంధీ నగరంలోని 23 వ వార్డులో ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 300 ఇళ్ళు ఆహుతి అయిపోయాయి.

చేనేత, మున్సిపల్, ప్రెస్ తదితర కార్మికుల 800 కుటుంబాలకు నిలువనీడ లేకుండా అయిపోయింది. కార్మికులు పనిపాటలలో ఉన్న సమయంలో ఈ అగ్నిప్రమాదం సంభవించడం వలన తమ సర్వస్వం కోల్పోయారు. వెంటనే ఇంజన్లు వచ్చినప్పటికీ నీటిలేక పోవడం వలన పశ్చాలలో అగ్నిని అదుపులో పెట్టలేకపోయారు.

స్థానిక శాసనసభ్యులు శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావు, కార్మిక నాయకులు శ్రీ పూడి అప్పలస్వామిగార్లు జిల్లా కలెక్టరును కలుసుకొని అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాలను పరిశీలించవలసిందనీ, రక్షణసహాయం అందజేయాలనీ కోరారు.

జిల్లాకలెక్టర్ శ్రీ జి. ఆర్. నాయర్, తహశీల్దారు శ్రీ ఎ. మాధవరావుగార్లు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.

అగ్నిమాపకదళంవారు రాత్రి పది గంటలవరకు మంటలను ఆర్పుతూనే ఉన్నారు. (వి. వి)

రోజు ఒకటికి 1800 టన్నుల క్రూడాయిల్

అంకాలేశ్వర్ గనులలో పొందించినట్లు వెల్లడి

బరోడా, ఫిబ్రవరి 14

అంకాలేశ్వర్ నూనె గనులలో క్రూడాయిలు ఉత్పత్తి ఈరోజు 1800 టన్నుల మేరకు పెరిగింది.

దీనితో, ఈ గనులలో నూనె తీయడం ప్రారంభించిన ఒక సంవత్సరంలోగానే ఉత్పత్తి మూడురెట్లు పెరిగింది.

1958-59 అంకాలేశ్వర్ లో గనుల త్రవ్వకం ఏర్పాట్లు మొదలయ్యాయి.

మొదటిబాచి 1960 ఫిబ్రవరిలో తయారయింది. మే 13 వ తేదీన నూనె బయట పడింది.

లండన్‌లో ఇరాక్ కార్యాలయంపై దాడి

లండన్, ఫిబ్రవరి 13

కొత్తప్రభుత్వం క్రింద తమ స్వదేశంలో జరుగుతున్న హింసాకాండకు వ్యతిరేకంగా లండన్‌లోని 500 మందికి పైగా ఇరాక్ విద్యార్థులు ఇరాక్ దౌత్య కార్యాలయం మీద దాడిచేశారు.

విద్యార్థులు దౌత్య కార్యాలయంవద్ద చేరినపుడు అధికారులు తమ కార్యాలయం లోపలఉండి తలుపులు వేసికొన్నారు.

ముఖ్యాధికారిని, తదితర అధికారులను కలుసుకోవటానికి నిమిత్తం వల్లమాలిన ప్రతినిధివర్గం ఒకటి కార్యాలయం లోపలికి వెళ్ళింది. మిగిలిన విద్యార్థులు జోరు గీతాన్ని ఆలాపించారు.

ప్రదర్శన జాయకుడు అధికారులకు అనుమతి పత్రాన్ని సమర్పించారు.

"ఆరిఫ్, అతని మంత్రులకు చెందిన నియంతృత్వపు ప్రభుత్వం సాగిస్తున్న ఘోర హత్యాకాండకు బ్రిటన్‌లోని ఇరాక్ విద్యార్థులం తీవ్రంగా గర్హిస్తున్నాం" అని అనుమతిపత్రంలో ఉంది.

అమెరికాలో భూకంపం

న్యూయార్క్, ఫిబ్రవరి 13

నేటి ఉదయం పెద్ద భూకంపం సంభవించినట్లు అనేకచోట్ల పరిశోధనా కేంద్రాలలో గమనించ బడింది. అయితే అది ఎక్కడ జరిగిందో తెలుసుకోలేకపోయారు.

ఆంధ్ర ప్రభుత్వమే భరించుతోందనీ, ఇందులో జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే కార్యక్రమం ఉన్నదనీ, అయితే కేంద్ర ప్రభుత్వం వచ్చి ఈ విద్యుచ్ఛక్తి విషయంలో జోక్యం కలిగించుకోబోతున్నదనీ ఒక విలేకరి అనగా, ఇరిగేషన్ స్కీము పూర్తిఅయిన తరువాతనే ఈ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సమస్య ఏర్పడుతుందని మంత్రి అన్నారు. ఏది ఏమైనా విద్యుచ్ఛక్తి సమస్య వేరే మంత్రిత్వాలదనీ, తనకు సంబంధం లేదనీ అన్నారు.

అమెరికాకు భారతీయ మిల్లుబట్టల ఎగుమతులకు పరిమితిని పెట్టాలన్న అమెరికా అభ్యర్థనపై భారత-అమెరికా దేశాలమధ్య ఒడంబడిక తప్పదేమో.

శ్రీ విజయవాడ ప్రిన్సిపల్ సబ్ కోర్టులో
P. O. P. 409/1962
పిటీషనరు: నర్రా వెంకటనారాయణ
రెస్పాండెంటు: నర్రా బేబిపద్మిని
పై నెంబరులో పిటీషనరు విడాకులు యిప్పించమని దాఖలు చేసిన పిటీషనుపై శ్రీ కోట్టువారు రెస్పాండెంటుకు F. N. By Publication నిమిత్తం ది 18-2-63 తేదీకి వాయిదా వేసినారు. వాయిదారోజున 11 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుగోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించెదము.
వి. శ్రీనివాసమూర్తి,
పిటీషనరు తరి అడ్వకేటు,
2-2-1963.

నాల్గవ ప్రణాళికలో ఆంధ్రకు ఉక్కు ఫ్యాక్టరీ

విశాఖపట్నంలో నిర్మించే యోచన ఉన్నదని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 15

సంవత్సరానికి మూడునుండి అయిదు లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని నాల్గవ ప్రణాళికలో విశాఖపట్నంలో నిర్మించే విషయమై భారత ప్రభుత్వం ఆలోచిస్తూందని కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడి చేసారు.

ఉక్కు పరిశ్రమ అభివృద్ధిలో తీర ప్రాంత ఉక్కుకర్మాగారాలకు ప్రముఖ పాత్ర ఉందని ప్రభుత్వం అభిప్రాయపడుతూందని ఆయన తెలియచేసారు. అందుకే ఒకటి విశాఖపట్నంలో, రెండవది గోవాలో నిర్మించాలని భారత ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రాథమిక రిపోర్టు ప్రభుత్వానికి అందిందనీ, ఇంకా పరిశీలనలు జరుగుతున్నాయని కూడా తెలియచేశారు.

'విదేశాలతో కలసి ఈ రెండు కర్మాగారాలను నిర్మిస్తారా' అన్న ప్రశ్నకు బాల్య ప్రణాళికలో విదేశాలతో కలసి కాకుండా స్వంతంగా నిర్మిస్తామని సమాధానం చెప్పారు.

బర్నాపూర్‌లో ఒక ఉక్కు కర్మాగారాన్ని నిర్మించే విషయమై కూడ భారత ప్రభుత్వం ఆలోచిస్తూందని, బర్నాపూర్ - సాంబార్ ప్రాంతాలలోనున్న కుండీ యినుము ఆపరిశ్రమ ఉపయోగించుకొంటుందని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియచేశారు. విశాఖపట్నంలోని ఉక్కు కర్మాగారం విశాఖపట్నం - బలిదేళ్ళ ప్రాంతంలోని ఇనుపరాయిని ఉపయోగించు కుంటుందని కూడ ఆయన తెలియచేశారు.

కొత్తగూడెంలో దుక్కియినుము ఫ్యాక్టరీ

కొత్తగూడెంలో దుక్కియినుము యంత్రాగారాన్ని నిర్మించుటకై ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్‌కు భారత ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మరొక ప్రశ్నకు సమాధానంగా శ్రీ సుబ్రహ్మణ్యం తెలియచేశారు.

భిలాయ్, దుర్గాపూర్, రూర్కెలాలోని మూడు ఉక్కుకర్మాగారాల అభివృద్ధి కార్యక్రమం త్వరితంగా సాగుతూనే ఉన్నదని, మూడవ పంచవర్ష ప్రణాళిక అంతానికి సంవత్సరానికి 69 లక్షల టన్నుల ఉక్కుఉత్పత్తి లక్ష్యానికి చేరుకోవచ్చునని శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియచేశారు.

ప్రస్తుతంభిలాయ్ ఉక్కుకర్మాగారం ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోటమే గాక దానినిమించిందనికూడ ఆయనఅన్నారు.

ఇదిగాక తాతాఉక్కు కర్మాగారం 20 లక్షల టన్నుల ఉక్కును, భద్రావతి ఉక్కుకర్మాగారం 1 లక్ష టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తాయని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఇవి ప్రయివేటు రంగంలోఉన్న ఉక్కుకర్మాగారాలను పెంచటానికి అనుమతి ఇవ్వబడుతుంది. అయితే ఇవి భారీ ఉక్కు, ఇనుము పరిశ్రమలకు మాత్రమే చెందుతుంది.

భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని కుదించడం జరగదని హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 15

భారీవిద్యుత్పరికరాల ఫ్యాక్టరీలోని పార్టిపొండి భాగాన్ని, ఫీడర్-పంపు విభాగాన్ని యితర చోట్లకు తరలించడం జరగదని, ఈ ఫ్యాక్టరీ నిర్మాణంలో ఇక ఆలస్యం జరగడానికి ఎట్టి కారణం తనబడదని కేంద్ర భారీపరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

అయితే ఫ్యాక్టరీలో 12 మెగావాట్లు, 100 మెగావాట్లు ప్రమాణం గల టర్బైన్లు తయారు చేయడం జరుగుతుందని 25 మెగావాట్ల టర్బైన్లు తయారుచేయరని అన్నారు. అయితేఇందువలన ఉద్యోగావకాశాలు తగ్గిపోతాయా? అని అడిగిన ప్రశ్నకు ఈ భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ ఉద్యోగకరకాలు పెంచేదృష్ట్యా తలపెట్టింది కాదనీ, పరిశ్రమలు అభివృద్ధి కావడానికీ, తద్వారా ఉద్యోగావకాశాలు పెంచిందుకు ఉద్దేశించబడిందని అన్నారు. ఫోర్జిపొండి విభాగం, ఫీడర్ పంపు విభాగాల్ని ఈ ఫ్యాక్టరీ నుండి విడగొట్టి వేరే చోటికి తరలించుతామనే భయం అవసరంలేదన్నారు. రామచంద్రపురం భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ అనుకున్న ప్రకారం నిర్మించడంలో ఎట్టి ఆలస్యం ఉండదన్నారు. ఈ ఫ్యాక్టరీకి అవసరమైన విద్యుచ్ఛక్తి సంతృప్తికరంగా సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందనీ, అన్నివిధాలా ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన సహకారాన్ని ఇస్తున్నదనీ అన్నారు.

ఈ ఫ్యాక్టరీకి అనుబంధ పరిశ్రమలు ఏవేని నిర్మించబడతాయని అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానంయిస్తూ చిన్న పోర్టబుల్ పరికరాల తయారీ, వైరింగ్ సామాగ్రి, ఎక్స్‌టెన్షన్, బాక్స్ ఫిక్చర్స్ పాట్లు తయారవుతాయని అన్నారు.

టర్బైన్లు ప్రమాణం పెంచిందుకలన ఫ్యాక్టరీ నిర్మాణ వ్యయంకూడా పెరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఇంతవరకు జర్మన్ కోలాబరేషన్‌తో జట్టు ఒప్పందం జరగలేదనీ, త్వరలో అది ఎరుగుతుందనీ అన్నారు.

మూడు సిమెంటు ఫ్యాక్టరీలకు లైసెన్సులు

ఆంధ్రప్రదేశ్‌లో మరి మూడు సిమెంటు ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి లైసెన్సులు యిచ్చినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

బోనకల్లు, తాండూరు, ఎర్రగుండ్ల (కర్నూలుజిల్లా)లలో ఇవి నెలకొల్పుతారు. బోనకల్లు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్‌కు యిచ్చారు. మిగిలిన రెండు ప్రైవేటు రంగంలో నిర్మిస్తాయి. ప్రస్తుతం సిమెంటు సరఫరా 25 శాతం కోరి త్వరలో పెరగడం అవుతుందన్నారు.

ప్రాంతీయ అసమానత

అభివృద్ధిలో ప్రాంతీయఅసమానతలను తొలగించడమే ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానలక్ష్యమనీ, అయితే ప్రస్తుతం అభివృద్ధి పొందిన ప్రాంతాలలో నే మరికొన్ని పరిశ్రమలను పెట్టడం జరుగుతూందనీ అన్నారు. ఈ పద్ధతిని అరికట్టడానికి ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం తలపెట్టబడిందని అన్నారు. ఇప్పటికే కొంత పరిశ్రమలున్నచోట కొత్త పరిశ్రమలు నెలకొల్పడానికి పారిశ్రామిక యజమానులు ప్రయత్నిస్తుంటే అటువంటి ప్రయత్నాలను నిరుత్సాహ పరుస్తున్నామని అన్నారు. పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలకు వెళ్ళి అక్కడ పరిశ్రమలు నెలకొల్పాలని వారికి చెబుతున్నామని సుబ్రహ్మణ్యం అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టువ్యయాన్ని

చేనేతవస్త్రప్రదర్శనము

17 ఫిబ్రవరినుండి 23 వ తేదీ వరకు విజయవాడ జింఖానాక్లబ్ గ్రౌండ్సులోజరుగును

వస్త్ర ప్రదర్శన శాలలతోను, ఆంధ్రదేశ మంతావున్న మా వస్త్రవిక్రయ శాలలలోను, ప్రాథమిక చేనేత సహకార సంఘములలోను

రూపాయి 1 కి 10 నయాపైసల రిబేటు యివ్వబడును.

వస్త్ర ప్రదర్శన ఆవరణలో 17 వ తేదీ నుండి ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటలకు వినోద కార్యక్రమములు జరుపబడును.

17—2—63 తేది కార్యక్రమం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు:

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు, M.L.C.

వస్

రేడియో

సోమవారం, ఫిబ్రవరి 18
శక 1884, మాఘ 28

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-35 ప్రసార వివరాలు; 6-45 భక్తి రంజని (హైం కి.); 6-55 మా భక్తి మాలావళి; 7-0 తె. వా; 7-15 పేటి విశేషం; 7-30 దేశభక్తి పాటలు; 7-30 వ్యాపారం భావబారాయణరావు. 8-0ఆం.

వా; 8-15 హైం. కథె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-30రాష్ట్ర గానం; 11-40 మా పాఠశాలలకు; 12-10 భారతదేశం-వైజ్ఞానికాభివృద్ధి (రూపకం); 12-30 కార్మికులకు; 1-00 వ్యాపారం భావబారాయణరావు; 1-30 ఫిల్మ్ సంగీతం; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-0 జాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-20 గ్రామస్థులకు; 7-0 తె వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హైం. కథె, 8-30 ఫి. కథె; 8-40 హైం. కథె; 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం. వా; 9-15 ఆంగ్లమున; 9-30 అన్నపూర్ణ (పాటలు); 10-30 జాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-45 భక్తి రంజని; 6-55 మా భక్తిమాలావళి; 7-0 తె. వా; 7-15 ప్రస్తుతాంశం; 7-30 ఇండియన్ మార్కెట్యూస్; 7-30 శాస్త్రీయసంగీత్; 8-0 ఆం వా; 8-15 దేశభక్తి పాటలు; 8-30 భజన్;

9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 వి. కథె; 12-10 మా పాఠశాలలకు (ఉర్దూ); 12-30 వి. కథె; 1-00 వి. భువనేశ్వరి; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హై. వి. కథె; 2-10 ఉ వా; 2-20 హై వి. కథె; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-20 కదంబం (హిందీ); 7-0 తె. వా; 7-15 రూపకం (ఉర్దూ); 7-30 దేశభక్తి పాటలు; 7-30 ఉ వా; 7-45 హై వి. కథె; 8-30 ఫి. కథె; 8-40 హై. వి. కథె; 8-55 ప్రస్తుతాంశం, 9-0 ఆం. వా; 9-15 ఆంగ్లమున; 9-30 వి. కథె; 10-35 జాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - బి

89.42 మీ (3355 కిలోసై.)

ఉదయం: 6-30 హైం. ఎ. కథె; 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ 6120 కిలోసై)

8-00 హైం. ఎ. కథె; 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-40 హైం. ఎ. కథె; 12-10 వాద్యకదంబం; 12-30 హైం. ఎ. 2-00 జాతావరణ సూచన, వి. భువనేశ్వరి; 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.)

సాయంత్రం: 6-0 హైం. ఎ. కథె; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 పేటి శ్రీరాయలక్ష్మి; 8-30 హైం ఎ. కథె; 8-40 పేటి శ్రీరాయలక్ష్మి; 8-55 హైం. ఎ. కథె; 10-35 జాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోసై.)
60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం 6-45 మంగళగానం; 7-00 తె. వా; 7-15 వాద్యసంగీతం; 7-30 కొయిలి కుర్చిళ్లు, 8-00 ఆం. వా; 8-15 ప్రసార సమాప్తి.

49.30 మీ (6085 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 తు. ఎ. కథె; 1-00 కదంబం; 1-30 ఆం. వా; 1-40 గీత మంజరి; 1-50 తె. వా; 2-0 మధుర గీతం; 2-10 తు ఎ. కథె; 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆంగ్లమున వార్తలు, 6-05 ప్రాంతీయ కొయిదిగళ్; 6-20 జాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; వాణిజ్యవార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమవివరణ (తమిళం); 6-35 కథానిక తమిళం); 6-50 కదంబం; 7-00 తె. వా; 7-15 మధ్యాంధ్రభారతి కథలు; 7-50 పదుకు తీపాల్ పెట్టె; 8-00 కోరిన కోరిన పాటలు; 8-30 పద్మా సౌమ్యబారాయణన్; 8-55 ప్రస్తుతాంశం; 9-0 ఆం వా; 9-15 ఆంగ్లమున; 9-30 వి. కథె; 10-35 ప్రసార సమాప్తి.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 16

విజయవాడ రిటైల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ వేసు అందజేసిన ఉత్పత్తిదారుల నుండి కొనుగోలుదారులకు టోకు ధరలు (ఒక క్వింటాల్) 100 కిలోగ్రాములు, లేక 220పౌ, పౌండులు:

ధాన్యం

వంబట్లు విజయవాడ	రు. 44-00	86-00
,, కాకినాడ		84-58
అమ్మకాలు: విజయవాడ	86-00	81-25
,, కాకినాడ	87-12	29-61
,, కాకినాడ	86-84	80-98
,, ఆముదాలవలస		80-66
పప్పుకట్టు కొటుకలు:		
కాకినాడ		82-89
పప్పులు. ఆముదాలవలస		82-00
మొలకొలంకులు: కెల్లాడు		40-00

మిలుకియ్యం

వంబట్లు. విజయవాడ	రు.	74-00
పప్పులు: ఆముదాలవలస	68-18	8-40
అమ్మకాలు: విజయవాడ	57-00	48 00
,, కాకినాడ	43-25	41-65
,, కాకినాడ	54-26	47-56
,, ఆముదాలవలస	63-68	51-10
పప్పుకట్టు కొటుకలు:		
,, కాకినాడ		54-05
వంబట్లు కాకినాడ		58-94
,, చిత్తూరు		61-11
మొలకొలంకులు. కెల్లాడు	58-50	56-00

వేరుశనగ

కాయలు. విజయవాడ	రు.	58-00
,, నంద్యాల		57-50
,, ఆదోని		56-12
,, విజయనగరం		58-49
పప్పు విజయవాడ		85-00
,, నంద్యాల		71-50
,, ఆదోని		74-00
,, విజయనగరం		78-67
నూనె విజయవాడ		160-00
,, నంద్యాల		152-00
,, ఆదోని		150-00
,, విజయనగరం		157-78

ఆవరాలు

కందులు విజయవాడ	రు.	87-50
,, గుంటూరు		40-00
,, ఆముదాలవలస		42-00
పెసలు: విజయవాడ		65-00
,, గుంటూరు		62-00
,, ఆముదాలవలస		52-67
పెసలు విజయవాడ		81-00
,, గుంటూరు పప్పు		45-10
,, ఆముదాలవలస		40-82
శనగలు: విజయవాడ		47-00

బాగ్దాద్ వీధుల్లో కమ్యూనిస్టుల హత్య

బాగ్దాద్, ఫిబ్రవరి 15

ఇరాక్ కొత్త ప్రభుత్వపు సైనికదళాలూ, పోలీసులూ కలిసి నిన్న బాగ్దాద్ వీధుల్లో కమ్యూనిస్టులపై దారుణ హత్యాకాండ సాగించారు.

కమ్యూనిస్టులకు బాగా బలమున్న ప్రాంతమని అనుకున్న జానిని దుస్తుమార్చి ఇల్లిల్లూ సోదాచేశారు. పారిపోకుండా ప్రయత్నించినవారిని వీధుల్లో వేటాడి కాల్చివేశారు.

ఈ పోరాట సందర్భంలో రహస్య ఆయుధాలు దాచారు పట్టుబడ్డారనీ, వీరినిబట్టి చూస్తే కాకిస్ ప్రభుత్వంపై తిరుగుబాటుకు కమ్యూనిస్టులే సన్నద్ధమయినట్టు కనబడుతున్నదనీ, కాని ఆరిఫ్ వర్గం సైనిక తిరుగుబాటు అంతకన్న ముందుగా జరిగిపోయిందనీ, ఇరాక్ పత్రికలకు చెందిన దౌత్యవర్గాలవారు ప్రచారం చేస్తున్నారు.

ఈ పోరాటం శుక్రవారం రాత్రి మొదలయి శుక్రవారం తెల్లవారు జామువరకూ బాగ్దాద్ నగరంలో చెదురు చెదురుగా కాల్పులు జరుపబడుతూనే వచ్చాయి.

కాకిస్ హయాంలో చాలమంది కమ్యూనిస్టులు సైనిక, నౌకాదళాల్లో ఉన్నతి పదవులలో 'కొనసాగుతూ' వారి పైన, ప్రస్తుతం జైలులో ఉన్న ఇతర కాకిస్ అనుకూలురు పైన విచారణం జరుగుతుందనీ, బహుశా తురణక్షిలా జరగవచ్చునని, అనుకుంటున్నారు.

బాగ్దాద్ లో ప్రజల నిత్యజీవితం మామూలుగా సాగిపోతూంది. ప్రజా ప్రభుత్వాలపైనీ, ఇతరత్రా నినాదాలిస్తూండంపైనే ప్రభుత్వ నిషేధం ఇంకా కొనసాగుతూనే ఉంది.

తిరుగుబాటు జరుగుతున్న చిత్రపటాలేవీ ప్రచారంలోలేవు. పస్తుతం ప్రముఖులుగా పరిగణన పొందిన ఆరుగురు అనుకూలురు అసలు జరుగుతున్నదనీ, బయటికి వెల్లడికాని అసలు జరుగుతున్నదనీ విప్లవ సమితిలో ఉన్నారనీ, వీరినిబట్టి పరిశీలకులు భావిస్తున్నారు.

రాజధాని బాగ్దాద్ బజారుల్లో పని పాటలు మామూలుగా సాగిపోతున్నా, ప్రతి వీధి మలుపులోనూ టాంకులూ, సాయుధశకటాలూ కాపలాఉన్నాయి. నగరం అక్షరాలా పీరంగులు పీడల్లో ఉన్నది.

కుర్దువారితో రాయబారాలు

లోగడ కాకిస్ పాలించిన సైనిక దాడులకు వ్యతిరేకంగా ప్రతిఘటనకు పూనుకున్న కుర్దు జాతులతో కొత్త ప్రభుత్వానికి, అధ్యక్షుడే జాతులవారితో ప్రారంభించి చర్చలు జరిపారు. కుర్దు తెగల జాతులలో ముఖ్యుడయిన ముల్లా ముస్తాఫా బర్జానితో విప్లవసమితి ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రారంభించిందని ఈ వర్గాలవారంటున్నారు.

సిరియా - లెబనాన్

సరిహద్దు తిరిగి తెరిచారు

బీరుట్, ఫిబ్రవరి 15

సిరియా - లెబనాన్ సరిహద్దు సిరియా ప్రభుత్వం వేడు తిరిగి తెరిచింది. ఇరాక్‌లో మొన్న ఎనిమిదవ తేదీన సైనికతిరుగుబాటు జరిగినప్పుడు సిరియా ప్రభుత్వం ఈ సరిహద్దును మూసివేసింది. ఈ సరిహద్దు నిన్నటి తెరిచినప్పటికీ, లెబనాన్, ఈజిప్ట్, అల్జీరియా పౌరులు సిరియాలో ప్రవేశించడానికి నిషేధం ఇంకా అమలుజరుగుతూంది.

కొన్నలు

అనంతపురం	కెల్లాడు	88-00
నంద్యాల	పప్పాడు	88 00

బియ్యం

మొదటిరకం, అనకాపల్లి	రు.	56-00
మూడవరకం అనకాపల్లి		48 00
మొదటిరకం, చిత్తూరు		64-80
మూడవరకం ,,		56-49

జీడిపప్పు

పేటపాలెంలో

అమ్మకపుధరలు	రు.	477-27
,, దేవాలి		421-27
,, బద్దలు		872-78
,, ముక్కలు		295-45

మిర్చి

దేవాలి గుంటూరు	రు.	280-00
జి. రెండవ రకం గుంటూరు		210-00
వర్ల జి. రకం ,,		220-00

నెయ్యి

	పల్నాడు	దేవాలి
గుంటూరులో	520-00	580-00

కొబ్బరికాయలు

వెయ్యింటికి ధరలు

	కొత్తవి	పాతవి
విజయవాడ:	రు. 205-00	240-00
పాలకొల్లు	170-00	220-00
రాజమండ్రి:	170-00	220-00

పసుపు

మన్నిరాలలో: కొమ్ములు	రు	146-67
కాస్తూరి	రు	151-12
కడపలో: కొమ్ములు	రు	118-00
దుంపలు		90-00

ఉపపదార

విజయనగరం మొదటిరకం		64-80
రెండవరకం		58-95
మూడవరకం		58-59
ఆముదాలవలసలో మొదటిరకం		—
రెండవరకం		54-82
మూడవరకం		50-66

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

కాని రాజీ సంప్రతింపులు జరుగుతుంటంతో మరొక సారి వినమం. ఈ రాజకీయ వాతావరణాన్ని భారతదేశంలోని ప్రజాస్వామిక వాదులు, శాంతివాదులు లేక ప్రజలు అంతా బలపరుస్తున్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ మూడో లీగు సమస్యను సంప్రదింపుల ద్వారా శాంతి పరిష్కారం దిశలో వాలనిస్తోందని వచ్చింది. మూడో లీగు హాలులో మూడవ పేజీ ప్రదర్శనంలో శాంతియుత సంప్రదింపులకు ప్రత్యేక ప్రాముఖ్యమున్నది.

ఈ తగాదా ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ కమ్యూనిస్టులను అరెస్టు చేశారు. గుంటూరు జిల్లా నుండి శ్రీ కొల్లా వెంకయ్య (ఎం. పి) శ్రీ పోరటాల సత్యనారాయణ (ఎం. ఎల్. సీ.), శ్రీ లావు బాలగంగాధరరావు (జిల్లా సమితి కార్యదర్శి) గార్లను అరెస్టు చేశారు.

అయితే వాటికి పేటికీ పరిస్థితులలో యేలోటూ మార్చుకున్నది. తిరుగుబాట్లు మొంటు, శాసనసభ సమావేశాలు జరుగుతున్నవి కాబట్టి శాసనసభల్లోనూ, ఐక్యఆంధ్రప్రదేశ్ ప్రజల న్యాయమైనహక్కులనూ ప్రాజెక్టులు, పరిశ్రమలు మున్నగు విషయాలలో ప్రధాన పక్షాలకు చెందిన కమ్యూనిస్టు నాయకులూ ప్రజలతోనే వుండి పనిచేయవలసిన అవసరం మొగ్గుతోనే వుంది.

ఈ దృష్టిలో నిర్బంధింపబడిన ఆంధ్రప్రదేశ్‌లోని కమ్యూనిస్టు నాయకులందరినీ, యెట్టి విచక్షణ చూపకుండా వెంటనే విడుదల చేయాలని మీకు మనవిచేస్తున్నాం."

శ్రీ కొల్లా వెంకయ్యగారి సతీమణి విజ్ఞప్తి

పార్లమెంటు సభ్యులు శ్రీ కొల్లా వెంకయ్యగారిని పెరోల్ మీద విడుదల చేయవలసిందిగా కోరుతూ శ్రీ వెంకయ్యగారి భార్య వీరభద్రమ్మగారి తరఫున ముఖ్యమంత్రికి టెలిగ్రామ్ యివ్వబడింది.

శ్రీ వెంకయ్యగారి అత్తగారు మరణించారనీ, ఆయనగారి తల్లి ప్రమాదకర పైన జబ్బుతో బాధపడుతున్నారనీ ఆ టెలిగ్రామ్‌లో వివరించబడింది.

దీనిని హేతుబద్ధతతో ఆలోచిస్తానని ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

పేటపాలెం బ్లాక్ కమ్యూనిస్టుల విజ్ఞప్తి

గుంటూరుజిల్లా పేటపాలెం బ్లాకు కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన పేటపాలెంలో 8 వ లేదీన కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, హితుభూతిపరుల సమావేశం జరిగింది. జిల్లా సమితి కార్యదర్శి శ్రీ పి. శ్రీనివాసులు, జిల్లాకమిటీ సభ్యులు శ్రీ దోనెపాటి, బ్లాకుసమితి కార్యదర్శి శ్రీ వి కనకయ్య గార్లు హాజరయ్యారు. రాష్ట్రపార్టీ కార్యవర్గం చేసిన తీర్మానాన్ని శ్రీరాములుగారు వివరించారు. తోటపాలెం స్కీం, రాజు బంగారపుకాల్వ, ఎమిలేరు ఛానల్. ఇంకా పూర్తి కానందున రైతాంగం పడుతున్న యిబ్బందులను దర్శించారు. కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేయవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

ఆ రాత్రికి కడియాల స్తంభంకట్ట శ్రీ పిండిల జాగేంద్రరావుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. సభలో పి. శ్రీరాములు, దోనెపాటి, కనకయ్యగార్లు ప్రసంగించారు.

మద్రాసులో నిర్బంధంలోనే పొరాడుతూ ఫ్యాక్టరీలో మద్రాసులో ఇప్పటికి వాళ్లు సైనిక సామగ్రి తయారు చేసే ఫ్యాక్టరీలు అయాయి.

కార్మికుడు మనుష్యమాత్ర భాగత-పాకిస్తుంత్రిదర్శ స్థాయిలో కాలపర ధపా సంభాషణలు మార్చి 3 కు ఐదులుగా మార్చి 12 వ కలకత్తాలో జరుగుతాయి.

ప్రధాన మంత్రికి చీరాల పేరాల ప్రముఖుల విజ్ఞప్తి

చీరాల పేరాల, ఫిబ్రవరి 15

డిటెన్యూలుగావున్న కమ్యూనిస్టు, తదితర ప్రజా సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలనికోరుతూ గుంటూరుజిల్లా చీరాల పేరాల నుండి యీ క్రింది వారు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు, హైదరాబాద్ మంత్రికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి ఒక మెమోరాండం యిచ్చారు.

మెమోరాండం పంపిన ప్రముఖులు.

శ్రీ యం కుటుంబరావు (సెక్రటరీ, చీరాల పేరాల ప్రాంతీయ కమ్యూనిస్టు కమిటీ), అంబటి ఆంజనేయులు (సెక్రటరీ చీరాల పేరాల పురపాలక కార్మిక సంఘం), బర్రెల మునయ్య (అధ్యక్షులు సర్వజనపేట కాలూరా వ్యవసాయ కార్మిక సంఘం), షమ్మద్ అలీఖాన్ (ప్రెసిడెంటు చీరాల పేరాల హోటల్ వర్కర్సుయూనియన్), సి హెచ్. రామలింగస్వామి (సంయుక్త కార్యదర్శి, జిల్లా యువజన సంఘం), జి రాధాకృష్ణమూర్తి (సెక్రటరీ చీరాల పేరాల ప్రాంతీయ వర్కర్సు యూనియన్) ఆరెట్ల శ్రీ రాములు (ప్రెసిడెంటు పందెర్లపాడు పంచాయితీ), కిరణం రంగారావు (ప్రెసిడెంటు (పేలూరు పంచాయితీ) పోలూరి వెంకటరావు (ప్రెసిడెంటు యద్దనపూడి కోఆపరేటివ్ సొసైటీ), మేనపోతుల వీరయ్య మొంబదు చీరాల పేరాల పంచాయితీ, గాత్రం కాశయ్య (ప్రెసిడెంటు చీరాల పేరాల కార్మిక సంఘం).

గణపవరం సభ తీర్మానం

పశ్చాత్రావుపేట కాలూరా గణపవరంలో ఫిబ్రవరి 10 వ తేదీన శ్రీ కనకేశ్వరరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ కొత్రగుంట వెంకటేశ్వర్లుగారు ఉపన్యసించారు. కమ్యూనిస్టు డిటెన్యూలను వెంటనే విడుదల చేయవలసిందిగా సభలో తీర్మానం చేశారు. గ్రామ యువజన సంఘం 'జోపిడి' నాటకం ప్రదర్శించబడింది.

కమ్యూనిస్టు శాఖల టెలిగ్రాములు

హుజూర్ నగర్, ఫిబ్రవరి 15

కమ్యూనిస్టు నాయకుల విడుదలకు ఆందోళన చేయవలసిందిగా ప్రకాశం కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కాకి శేషారెడ్డిగారు యిచ్చిన పిలుపు మేరకు, హుజూర్ నగర్ కాలూరా పాలు గోడు గ్రామ పార్టీ శాఖ నిన్న కామరేడుల విడుదలకై ముఖ్యమంత్రికి, ప్రధానికి తంతులు పంపించారు.

పూనేకేసులకు కాక కమ్యూనిస్టు నాయకులు శ్రీ చింతలపూడి కామేశ్వరరావు హాజరైనారు.

గ్రామ రక్షణ కమిటీల నుండి కమ్యూనిస్టుపార్టీని మినహాయించకపోతే, గ్రామ పంచాయితీలే అత్యవసర కమిటీలుగా తుండాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన మారాలని కోరాయి.

మనం పాదిస్తున్న ఆర్థిక పురోగమన వేగం, మన ప్రజల అవసరాల దృష్ట్యా ఎంతమాత్రం చాలదని ప్రణాళిక మంత్రి గుల్జారీలాల్ నందా పార్లమెంటు గణాంక సంస్థ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

క్షయ సంజీవి

క్షయ AND దగ్గు వ్యాధులకు గ్యారంటీ చికిత్స. 15 దినములలోగుణముచూపును వివరములకు క్షయవ్యాధి చికిత్సానివుణులు, డా. మహాదాశ్యం భాష్యకార్లు, R. I. M. T. NO. 9493 బ్రాహ్మణవీధి, పోస్టాఫీసు ఎదుట, మల్లికార్జునపేట, విజయవాడ-1

బారాబతి రాఫిల్

(ఒరిస్సా గవర్నమెంటు వారిచే అనుమతించబడినది)

ఒరిస్సా రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ మరియు బారాబతిస్టేడియం మరియు దేశరక్షణనిధికిమాత్రమే సహాయార్థమై.

10-2-1963 న నాల్గవ డ్రాలో పెద్దమొత్తములు గెలుపొందినవారు

మొదటి బహుమతి రు. 1,10,000/-

గెలుపొందినవారు — QP 1969 విమల్‌రాయ్ చౌదరి, ముర్షార్, బా రోపెట్, 24 పరగణాలు, వ. బెం. — కలెక్టరు పేరు. కమల రాజన్‌దాస్, ముర్షార్, c/o- ముర్షార్‌బార్ అసోసియేషన్ బారాపెట్. బారాపెట్‌పోస్టు 24 పరగణాలు.

రెండవ బహుమతి రు. 27,500/-

MQ 3211 న నాత అత్యయమ్మ, C/o యస్ రామమూర్తి పి.సి. 649, గోపాలపట్టణం, వయా విశాఖపట్టణం-4 ఆంధ్రప్రదేశ్.

మూడవ బహుమతి రు. 13,750/-

Q.F. 1869 అతిక్‌కుమార్‌దాస్, డి. ఐ వి ఆఫీసు, డార్జిలింగ్, వ బెం.

నాల్గవ బహుమతి రు. 5,500/-

L. H. 8030, కడుకా రాజిదాస్, C/o హరక్‌చంద్రదాస్, అన్నపూర్ణ కుటీర్, గుల్జార్ పోస్టు, పూర్నియాజిల్లా, బీహార్.

రెండు బహుమతులు రు. 2,750/- లు

F. K. 7282 హెచ్ భటాచార్య క్లోం మెస్సా స్టా తద్దు ఈశ్వరన్, ఇన్‌కో, పెట్రోలు డిపో, వారణాసి, యు. పి

L. T. 5409 వంకిరి శివాజీ క్లోం. ఎకర్జీ & ట్రేడర్స్, అల్కాలీ గార్డెన్సు, రాజమండ్రి-2 ఆ. ప్ర.

అన్ని పైగెలు విడుదల కావలసినవారు స్వంత చిరునామా వ్రాసిన, తగు స్టాంపులు అంటించిన కవరు పంపవలయును.

జూన్ 1963 వేనవికాలపు బహుమతులు

మా క్రొత్త స్కీములో

రు. 2,60,700 లు గ్యారంటీ పైగెలు వంచబడును.

1	మొదటి బహుమతి	రు. 1,10,000	
2	రెండవ బహుమతులు	రు. 27,500	ఒక్కొక్కటి
2	మూడవ బహుమతులు	రు 13,750	,,
2	నాల్గవ బహుమతులు	రు. 5,500	,,
8	అయిదవ బహుమతులు	రు. 2,750	,,
8	బహుమతులు	రు. 1,100	,,

మరియు 8.8 ఇతర పైగెలు రు 550/-, రు. 275/-, రు. 110/-, రు. 55/-, మరియు రు. 32/- లు

ఇండియన్ యూనియన్‌లోని ఎవిర వ్యక్తులకు రెండు గూపులుగా విభజించి ఇంటిముచ్చ ప్రత్యేకి చెందిన టర్కీస్వీప్ వారి మాదిరిగా రెండు యూనిట్లలో బహుమతులు వంచబడును.

ముగింపుతేదీ 15-5-1963 డ్రా తేదీ 16-6-1963

బారాబతి రాఫిల్ టిక్కెట్లు ప్రజలు ఎందుకుకొంటున్నారు? ఎందుకనగా

1. ఇది ఒరిస్సా (ఒరిస్సా) ప్రభుత్వ ముచే విడుదలయిన కమిటీచే నడపబడుచున్నది. ఈ కమిటీలో ఒరిస్సా విద్యాశాఖామంత్రి చైర్మన్‌గా వున్నారు.

2. డ్రాలో కడుపబడిన ప్రతిటిక్కెట్ ప్రజలకు తెలియజేయబడును.

3. అన్ని స్పెషల్ పారితోషికాలు బారాబతిరాఫిల్ ఆఫీసుకు సకాలములో చేరిన, చేరకపోయినా డ్రాలో చేర్చబడును అంతేకాని సకాలంలో చేరలేదనే మిషతో డ్రాలో చేర్చబడంద వుండబడదు

4. ఏ యితర రాఫిల్‌లోలేని అన్‌క్లెయిమ్ పై జాబితాకూడా మా డ్రా లినులో తెలియపర్చబడును.

అయిదవ రాఫిల్ ఫారములు మరియు టిక్కెట్లు ఇప్పుడు లభ్యమగును.

చందా వివరములు

రు 1/- ఒక టిక్కెట్టు ఖరీదు
రు. 12/- లు 18 టిక్కెట్లుగల ఒకఫారం
రు. 40/- లు ఒకే మొత్తముగా నాలుగుఫారములసెట్

ప్రత్యేక ఆకర్షణలు

కలెక్టర్లకు: ప్రతి వయిజులోను 1/11 వ వంతు భాగము బహుమతిగా పొందుదురు. ఉదా: మొదటిపైగెలు కలెక్టరు రు. 10,000 లు, 3 వ పైగెలు కలెక్టరు రు 2,000 పొందును.

టిక్కెట్లు కావలసినవారు జి. పి. ఓ. లేక యం ఓ ద్వారా ఒకటిక్కెట్టుకు రు 1/- హెచ్‌ఆర్, కలక్షన్ తెప్పించవచ్చును.

క్రొత్తవర్తకులవల్ల కారక దేశములోని డిస్ట్రిబ్యూటర్లకు, రీటేల్ డిస్ట్రిబ్యూటర్లకు ఆకర్షణీయమైన షరతులు. వివరములకు వ్రాయండి

భైరాబ్ చంద్ర మహంతి,
గౌరవ కార్యదర్శి,
బారాబతి రాఫిల్, కటక్ - 5.

గురు 3 మందులు

హేమరత్న క్షయ వ్యాధులకు, దగ్గులకు.

యోగరత్న మచ్చలు, పుడలు, బొల్లి, కుష్ఠు వ్యాధులకు

కల్పరత్న ఆస్త్మా లేక ఉబ్బసం వ్యాధులకు

SAK పోడక్షన్ తయారు

శ్రీసూర్య ఆయుర్వేదనిలయం పిఠాపురం

ఫిబ్రవరి 22 విడుదల!

వెండితెర నవల వెల: 80 నయా పై. పి.పి. పద్ధతి లేదు. ప్రతులకు, స్వతంత్ర పబ్లిషర్స్, విజయవాడ 3.

సంపాదకవర్గం కాగ్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు), ఏటుకూరు బలరామమూర్తి, ఉమ్మల వెంకటరామయ్య, విశాలాంధ్ర విద్యాశాఖ సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, కాగ్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చు ప్రెంటర్సు, విజయవాడ